Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్


సంపుటి : 01 సంచిక : 234 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,శుక్రవారం19-09-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

# గాడి తప్పుతున్న భావితరం

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరానికి చెందిన 15 సంవత్సరాల బాలిక వేరు వేరు పేర్లతో సోషల్ మీడియాలో నలుగురితో స్నేహం చేసింది. వారికి దగ్గరై ఓ బిడ్డకు జన్మను ఇచ్చింది. తండ్రి దూరమైన ఆమె తానేం చేసినా తల్లి గుర్తించలేదనే ధీమాతో ఉంది.పదో తరగతి చదువుతున్న ఓ స్టూడెంట్ క్రికెట్ బ్యాట్ కోసం ఓ బాలికను హత్య చేశాడు. ఆ బాలుడి కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులతో పాటు, ఇతర సమస్యలు ఉన్నట్లు స్పష్టమైంది.
తల్లిదండ్రుల గొడవలు, సోషల్ మీడియా పసిమనసులపై ఎంతో ప్రభావం చూపుతున్నాయి. ఎదిగే వయసులో తప్పటడుగులు వేసేందుకు కారణం అవుతున్నాయి. వీటిని ఆసరా చేసుకొని మగపిల్లలను నేరాలకు వాడుకునేది కొందరు అయితే ఆడపిల్లలపై లైంగిక దాడికి పాల్పడుతున్న ప్రబుద్ధులు మరి కొందరు. ఏది ఏమైనా బాల్యం గాడి తప్పేందుకు తొలి కారణం కుటుంబంలోని వాతావరణమేనని మనస్తత్వ నిపుణులు అంటున్నారు.లైంగిక వేధింపులు, చోరీలు, డ్రగ్స్ కేసుల్లో పట్టుబడుతున్న నిందితుల్లో అధిక మంది కుటుంబ పరిస్థితులతో దారి తప్పినవారే ఉంటున్నారని పోలీసులు అంటున్నారు. అమ్మ, నాన్న ప్రేమ, పర్యవేక్షణ దూరమైన పిల్లలు మరోచోట ఆనందాన్ని వెతుక్కుంటున్నారని తెలుస్తోంది. సోషల్ మీడియా, డ్రగ్స్, వీడియోగేమ్స్ కు అలవాటు పడుతున్నారు. వాటి కోసం ఎంతకైనా తెగించేందుకు సిద్ధపడుతున్నారని మనస్తత్వ విశ్లేషకురాలు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ మమత రఘువీర్ తెలిపారు. ఎంత పని ఒత్తిడిలో ఉన్నా, ఇబ్బందులు చవిచూస్తున్నా బిడ్డల భావోద్వేగాలు, కదలికలు, అలవాట్లను తల్లిదండ్రులు పర్యవేక్షించాలి.



అంత చిన్న వయసులో హత్య చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది? అంత ధైర్యం ఎలా వచ్చింది? ఈ ప్రశ్నలకు అనేక కారణాలు ఉన్నాయి. అందులో మొదటగా యూట్యూబ్‌లో క్రైమ్ సంబంధిత వీడియోలు పిల్లలకు కూడా సులభంగా అందుబాటులో ఉండడం, ఇంటర్నెట్ వాడకం విషయంలో పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం వలన పిల్లలు అతిగా మొబైల్ వినియోగించడంతో వారు ఇలాంటి హింసాత్మక విషయాలపట్ల ఆకర్షితులై అమానుషమైన సంఘటనలకు పాల్పడేందుకు దారితీస్తున్నాయి.బాలుడు క్రికెట్ బ్యాట్ దొంగతనం కోసం పక్కా ప్రణాళికతో అవసరమైతే హత్య చేయడానికైనా వెనకాడకూడదన్న ఉద్దేశంతో ముందుగానే తన ప్రణాళికను స్క్రిప్ట్ రూపంలో రాసుకుని దొంగతనానికి పాల్పడిన సంఘటన ప్రతి ఒక్కరికీ ఆశ్చర్యం కలిగించేలా చేసింది. 14 ఏళ్ళ బాలుడికి స్క్రిప్ట్ రాసుకుని దొంగతనం చేయాలనే ఆలోచన ఎక్కడి నుండి వచ్చింది అంటే ఇది క్రైమ్ సంబంధిత వీడియోల ప్రభావమే అని చెప్పాలి. అంతే తప్ప ఏ తల్లిదండ్రులు ఇలాంటి దారుణాలు చేయమని తమ పిల్లలకు చెప్పరు. మరి క్రైమ్ సంబంధించిన వీడియోలు యూట్యూబ్ లో లభ్యమవుతున్నాయంటే తప్పు ఎవరిది అనే విషయంపై కూడా చర్చించాల్సిన అవసరం ఉంది. పోలీసులు నిర్ధారించిన తర్వాత ఈ విషయంపై అన్ని న్యూస్ చానల్స్ జరిగిన సంఘటన గురించి సవివరంగా చెప్తున్నారు. కానీ నిందితుడి పేరు, ఫోటో, ఎలాంటి ఆధారాలు చూపించడం లేదు.దానికి వారు చెప్పే సమాధానం చట్టం ప్రకారం మైనర్ నిందితుడి వివరాలు, ఫోటో వెల్లడించకూడదని. చట్టం ప్రకారం నిందితుడిని చూపించకూడదన్న విషయం నికార్సయిన నిజం అయినప్పటికీ, మైనర్ నిందితుడు హత్య చేసిన సంఘటన సవివరంగా న్యూస్ చానెల్స్‌లో వెల్లడించడం కూడా ప్రమాదమే. వారు చెప్పిన ప్రతి విషయాన్నీ మరో పిల్లాడు చూసి నేర్చుకునే అవకాశం ఉంది. కాబట్టి ఇలాంటి నేరాలు సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో, న్యూస్ ఛానెల్స్‌లో కట్టడి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హత్య చేసిన బాలుడిని శిక్షించడం సరైనదే. కానీ ఆ బాలుడు హత్య చేయడానికి ప్రధాన కారణం క్రైమ్ వీడియోస్ అన్న విషయాన్ని విస్మరించకూడదు.ఈ సంఘటనకు కారణమైన ఆ క్రైమ్ వీడియోస్ వెబ్‌సైట్ దారుడిని కూడా న్యాయస్థానం శిక్షిస్తుందా అనే ప్రశ్నకు సమాధానం కోసం వేచిచూడాల్సిందే. ఏమీ తెలియని పిల్లాడికి ఆ వెబ్‌సైట్ ద్వారా హత్య చేయాలనే ఆలోచన రావడం, అందువల్ల అతని జీవితంతో పాటు సహస్ర లాంటి వారెందరి జీవితాలు నాశనం అవుతున్నాయి. ఇలాంటి సంఘటనలు రాబోవు కాలంలో పునరావృతం కాకుండా ఉండాలంటే సోషల్ మీడియా, న్యూస్ ఛానెల్స్‌ను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ఒకప్పుడు గంజాయి, మాదక ద్రవ్యాలు సినిమా రంగం వరకే వ్యాపించింది. కానీ నేడు అది పాఠశాలల వరకు విస్తరించింది. వాటికి అలవాటు పడుతున్న పిల్లలు దారుణంగా ప్రవర్తిస్తూ హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు తల్లిదండ్రులు చిన్న వయసులోనే తమ బిడ్డలకు కార్లు, బైకులు అప్పగిస్తున్నారు.గంజాయి మత్తుకు బానిసలై బైక్‌లపై విచ్చలవిడిగా తిరుగుతూ వారు ఎదుటివారి ఉసురు తీస్తున్నారు. కొంతమంది పిల్లలు జులాయిగా తిరుగుతూ మహిళలను వేధిస్తున్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు పాఠశాలలకు వ్యాప్తి చెందకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.గతంలో క్రైమ్‌కి సంబంధించిన సినిమాలు కట్టడి చేయాలని విమర్శలు వెల్లువెత్తాయి. కానీ అందుకు సెన్సార్ బోర్డు చర్యలను సమర్థించుకుంటూ మానవ సమాజంలో నేరాలపై అవగాహన తీసుకురావడానికి మాత్రమే ఇలాంటి చిత్రాలు తయారు చేస్తున్నామని సమాధానమిచ్చారు. అంతేకాకుండా మంచి సినిమాలతోపాటు, క్రైమ్ సంబంధిత సినిమాలు కూడా చేస్తుంటే మరి మంచి సినిమాల ద్వారా ఎందుకు ప్రభావితం కావడం లేదన్న విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు. ఏదిఏమైనా క్రైమ్ సంబంధిత వీడియోలు కట్టడి చేయడం ద్వారానే ఇలాంటి దుశ్చర్యల కట్టడి సాధ్యమనేది ముమ్మాటికీ నిజం. మొబైల్ ఫోన్ ఇప్పటి పిల్లల జీవితంలో భాగం అయిపోయింది.పెద్దలకు మాత్రమే కాకుండా పిల్లలు కూడా మొబైల్ ఫోన్‌కి వ్యసనపరులుగా మారుతున్నారు. ప్రస్తుతం భార్యాభర్తలిద్దరూ పని చేయనిదే ఇల్లు గడవని పరిస్థితి. ఈ హడావుడి బతుకుల్లో పిల్లలు ఏం చేస్తున్నారో పట్టించుకునే తీరిక, ఓపిక తల్లిదండ్రులకు ఉండట్లేదు.మరికొందరి తల్లిదండ్రులు తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్లు మొదలు అడిగిందల్లా కొనిచ్చి అతి గారాబం చేస్తున్నారు. స్కూల్‌లో టీచర్ కొడుతుందన్న భయం లేకపోవడం ముఖ్యకారణం. ఒకప్పుడు పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణతోపాటు టీచర్ల పర్యవేక్షణ ఉండేది. కానీ ఇప్పుడు టీచర్స్ కొట్టాలంటేనే భయపడుతున్నారు. తల్లిదండ్రులు ఏమంటారో అని. అలాంటి చిన్నారులు సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ గేములు, ఒటిటిల్లో హింసాత్మక చిత్రాలకు అలవాటు పడుతూ తీవ్ర మానసిక, శారీరక సమస్యలకు గురవుతున్నారు.
కొందరు దారుణ నేరాలకు పాల్పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. క్రికెట్ బ్యాట్‌ను దొంగిలించడానికెళ్లి బాలికను దారుణంగా హత్య చేసిన వార్త విన్న వారందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. దొంగతనం ఎలా చేయాలనే దానిపై నెట్‌లో వెతికిన ఆ కుర్రాడు ఇంట్లోకి వెళ్లాలి, గ్యాస్ లీక్ చేయాలి%ా% అంటూ కాగితంపై రాసి పెట్టుకున్న పథకం ఒక క్రైమ్ సినిమాను తలపిస్తోంది. గత సంవత్సరం నంద్యాల జిల్లాలో తొమ్మిదేళ్ల బాలికపై ముగ్గురు అబ్బాయిలు అత్యాచారం చేసి, ఆపై ఆమెను హత్య చేశారు. ఇంటర్నెట్‌లో అశ్లీల వీడియోలు చూసే ఉత్సాహంలో తాము ఈ నేరానికి పాల్పడ్డామని వారు చెప్పారు. ఆడుతూ పాడుతూ చదువుకోవాల్సిన పిల్లల్లో దుష్ట ప్రవృత్తి ప్రబలంగా ఉందనేది అక్షర సత్యం. కానీ ఆ పాపం ఎవరిది తల్లిదండ్రులదే కదా? పిల్లలపై పర్యవేక్షణ లేకపోవడమే కదా దీనికంతటికి కారణం.
రేపటి పౌరులుగా ఎదగాల్సిన పిల్లల జీవితాలు ఎందుకు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి? దేశం సరైన మార్గంలో నడవాలంటే, అది చదువుకున్న పిల్లలతోనే సాధ్యమవుతుంది. మరి పిల్లలే తప్పుడు మార్గంలో నడుస్తుంటే దేశ భవిష్యత్తు ఏం కావాలి?. ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం 2016 లో దేశవ్యాప్తంగా ఆయా నేరాల్లో పట్టుబడిన మైనర్లు 32.5% మంది ఉండగా, 2022 నాటికి పట్టుబడిన మైనర్ల సంఖ్య దాదాపు యాభై శాతానికి పెరిగింది. ఒక్క ఢిల్లీలోనే హత్యలతో ప్రమేయమున్న మైనర్ల సంఖ్య 2014-24 మధ్య 8. 7% నుంచి 26. 78 శాతానికి పెరిగిందంటే రాబోవురోజుల్లో దేశభవిష్యత్తు ఎలా ఉంటుందో అని ఆందోళన చెందాల్సిన పరిస్థితి. పైన చెప్పబడిన అంశాలపై విస్తృత చర్చ జరిగితేనే మార్పు కొంతమేరకు సాధ్యం అనే విషయాన్ని పాలకులు, తల్లిదండ్రులు, సభ్యసమాజం గమనించి అందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఉపక్రమించాలి.

హైదరాబాద్ నగరానికి చెందిన 15 సంవత్సరాల బాలిక వేరు వేరు పేర్లతో సోషల్ మీడియాలో నలుగురితో స్నేహం చేసింది. వారికి దగ్గరై ఓ బిడ్డకు జన్మను ఇచ్చింది. తండ్రి దూరమైన ఆమె తానేం చేసినా తల్లి గుర్తించలేదనే ధీమాతో ఉంది.
పదో తరగతి చదువుతున్న ఓ స్టూడెంట్ క్రికెట్ బ్యాట్ కోసం ఓ బాలికను హత్య చేశాడు. ఆ బాలుడి కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులతో పాటు, ఇతర సమస్యలు ఉన్నట్లు స్పష్టమైంది.

తల్లిదండ్రుల గొడవలు, సోషల్ మీడియా పసిమనసులపై ఎంతో ప్రభావం చూపుతున్నాయి. ఎదిగే వయసులో తప్పటడుగులు వేసేందుకు కారణం అవుతున్నాయి. వీటిని ఆసరా చేసుకొని మగపిల్లలను నేరాలకు వాడుకునేది కొందరు అయితే ఆడపిల్లలపై లైంగిక దాడికి పాల్పడుతున్న ప్రబుద్ధులు మరి కొందరు. ఏది ఏమైనా బాల్యం గాడి తప్పేందుకు తొలి కారణం కుటుంబంలోని వాతావరణమేనని మనస్తత్వ నిపుణులు అంటున్నారు. లైంగిక వేధింపులు, చోరీలు, డ్రగ్స్ కేసుల్లో పట్టుబడుతున్న నిందితుల్లో అధిక మంది కుటుంబ పరిస్థితులతో దారి తప్పినవారే ఉంటున్నారని పోలీసులు అంటున్నారు. అమ్మ, నాన్న ప్రేమ, పర్యవేక్షణ దూరమైన పిల్లలు మరోచోట ఆనందాన్ని వెతుక్కుంటున్నారని తెలుస్తోంది. సోషల్ మీడియా, డ్రగ్స్, వీడియోగేమ్స్ కు అలవాటు పడుతున్నారు. వాటి కోసం ఎంతకైనా తెగించేందుకు సిద్ధపడుతున్నారని మనస్తత్వ విశ్లేషకురాలు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ మమత రఘువీర్ తెలిపారు. ఎంత పని ఒత్తిడిలో ఉన్నా, ఇబ్బందులు చవిచూస్తున్నా బిడ్డల భావోద్వేగాలు, కదలికలు, అలవాట్లను తల్లిదండ్రులు పర్యవేక్షించాలని హైదరాబాద్ నగర మహిళా భద్రత విభాగం అన్నారు.

**కుటుంబంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలి? : -**
ప్రస్తుతం ఉన్న కాలంలో ఉమ్మడి కుటుంబాలు మాయం అయ్యాయి.
చిన్న కుటుంబాల్లో భార్యా భర్త ఒకరిద్దరు పిల్లలు మాత్రమే ఉంటున్నారు ఆలుమగలు ఇద్దరూ ఉద్యోగస్తులు అయినప్పుడు పిల్లల పెంపకంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టలేకపోతున్నారు.
పని ఒత్తిడిలో అలసిపోయి బిడ్డల ప్రవర్తన, భావోద్వేగాలను గ్రహించలేకపోతున్నారు.
అక్రమ సంబంధాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు పిల్లలపై ప్రభావం చూపుతాయని అర్థం చేసుకోవాలి.
బిడ్డలు అడగ్గానే కోరింది తీసుకువచ్చి ఉత్సుకత, వారి ఓపికను దూరం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.
తాము గొడవపడిన ప్రతిసారీ ఆ ప్రభావంతో పిల్లలు మానసిక ఆందోళన, ఒత్తిడికి గురవుతారని వారు గుర్తించాలి.
ఇవన్నీ చూస్తూ పెరిగిన పిల్లలు పెళ్లి అయ్యాక జీవితభాగస్వామితో ఇదే విధంగా ప్రవర్తిస్తారు.
పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారు. రోజంతా ఎలా గడుపుతున్నారనేది తెలుసుకోవాలి.

**అమ్మానాన్నా 100 శాతం భాగస్వామ్యం : -**
ప్రతి కుటుంబంలో పిల్లల పెంపకం బాధ్యత వంద శాతం తల్లిదండ్రులదే.
భార్యాభర్తలు అన్యోన్యంగా ఉంటేనే పిల్లలపై పూర్తి శ్రద్ధ చూపగలరు.
రాత్రి సమయంలో ఎలాంటి కలత లేకుండా నిద్రకు ఉపక్రమిస్తున్నారా! అనేది చాలా కీలకం.
అమ్మానాన్నల్లో ఒకరిపై భయం ఉన్నా మరొకరి వద్ద స్వేచ్ఛగా మాట్లాడే వాతావరణం కలిగించాలి.
పిల్లల లక్ష్యాన్ని తెలుసుకొని ప్రోత్సహించినప్పుడు ఎలా నడవాలనేది నేర్చుకుంటారు.
బిడ్డల ఆసక్తిని గమనించి భుజం తడితే కన్నవారి మాటను గౌరవిస్తారు. వారికి నమ్మకం కలుగుతుంది.
నా ఇష్టానికి ప్రాధాన్యం ఇచ్చారని భావించినప్పుడు పిల్లలు బుద్ధిగా నడుచుకుంటారు.
ఇంటాబయట జరిగిన విషయాలు పంచుకుంటే భరోసా దొరుకుతుందనే నమ్మకం పిల్లల్లో కలిగించాలి.
ప్రతిరోజూ పిల్లలకు నాణ్యమైన టైం కేటాయించాలి.

## హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది: కిషన్‌రెడ్డి




**హైదరాబాద్:** హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ మాత్రమే కాదు, నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని మరింత పెంచేలా నగరాభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. కేంద్రం నుంచి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల ప్రతినిధులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.జీహెచ్ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ

మిగతా 2లో



## సెంట్రల్ సాఫ్ట్ వేర్ వాడి ఓటర్లపేర్లు తొలగించారు: రాహుల్ గాంధీ

2లో

- బీజేపీ, ఎన్నికల సంఘంపై రాహుల్ 'ఓట్ల దొంగతనం' ఆరోపణలు
- ఢిల్లీలో ఆధారాలతో మీడియా ముందుకు వచ్చిన ప్రతిపక్ష నేత కర్ణాటకలోని అలంద్‌లో 6 వేలకు పైగా ఓట్ల తొలగింపు యత్నం

## ఉత్తరాఖండ్ లో వరద బీభత్సం..పలు గ్రామాలు జలమయం



ఉత్తరాఖండ్‌ను గురువారం మరోసారి వరద బీభత్సం దెబ్బతీసింది. ఉత్తరాఖండ్‌లోని ఛమోలీ జిల్లాలోని గోపేశ్వర్ ప్రాంతంలో భారీ కుండపోత వర్షాలు తరువాత కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలతో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. 11 మంది గల్లంతు అయ్యారని అధికార వర్గాలు తెలిపాయి.జిల్లాలోని నాలుగు గ్రామాల వర్షాల ధాటికి భీతిల్లాయి. ఎక్కడ చూసినా చెట్లు విరిగిపడటం, ఇళ్లు కూలిపోవడం, ఇళ్లపై కొండచరియలు కూలడంతో జనజీవితం అస్తవ్యవస్థం అయింది. కుంటారీ గ్రామంలో ఓ వ్యక్తి శవాన్ని అక్కడి చెత్తాచెదారంలో కనుగొన్నారు.ఇద్దరు మహిళలు, ఓ బాలుడిని అతి కష్టం మీద రక్షించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు రాష్ట్ర అత్యయిక పరిస్థితులు నిర్వహణ కేంద్రం అధికారులు డెహ్రాడూన్‌లో తెలిపారు. మృతుడిని 42 సంవత్సరాల నరేంద్ర సింగ్‌గా గుర్తించారు. కొండ చరియలు విరిగిపడిన ఘటనలో 14 మంది గల్లంతు అయినట్లు ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి డెహ్రాడూన్‌లో తెలిపారు. వారి జాడ తెలుసుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని వివరించారు

## రాహుల్ ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం: ఎన్నికల సంఘం



# హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది: కిషన్‌రెడ్డి


పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై సమీక్షలో చర్చించారు. గత దిశా సమావేశం తర్వాత తీసుకున్న చర్యలపై నివేదికలను పరిశీలించి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర పథకాలను సమయానుకూలంగా, సమర్థవంతంగా అమలు చేయడానికి శాఖల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలని సూచించారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అన్ని శాఖలు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. హైదరాబాద్ నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ, లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి చేయాలన్నారు.బస్తీలు, మురికివాడల్లో ఇంకా పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోసం అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని కిషన్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లో చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇటీవల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సనత్‌నగర్‌లో ఒక యువకుడు నాలాలో కొట్టుకుపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి నగర ప్రాధాన్యతను గుర్తుంచుకొని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఏ బస్తీకి వెళ్లినా వర్షపు నీరు, వరదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అనేక ప్రాంతాల్లో డ్రైయినేజీ సిస్టం దెబ్బతిందని అన్నారు. అది తాగునీటితో కలిసిపోతోందని దీనివల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్స్, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ వంటివాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు.హైడ్రాతో సమన్వయం చేసుకొని ముంపునకు శాశ్వత పరిష్కారం చూపాలిహైడ్రాతో సమన్వయం చేసుకొని ముంపు లేకుండా శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ కోరారు. ఎంసిఆర్ హెచ్ఆర్డిలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కేబుల్ వైర్ తగిలి కరెంటు షాక్ కొట్టి చనిపోయారని సిటీలో ఉన్న ఇంటర్నెట్ కేబుల్స్ అన్నీ కట్ చేస్తున్నారన్న ఆయన సరి చేయాల్సిందే కానీ ఇంటర్నెట్ రాకపోతే ఎలా, విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, దీనికి వెంటనే పరిష్కార మార్గం చూడాలని విజ్ఞప్తి చేశారు. వర్షాలు భారీగా కురవడం సంతోషమే కానీ, ఎన్నడు నీళ్ల రాని కాలనీలు కూడా మునుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కంటోన్మెంట్‌లో విమాననగర్‌లో 10 అడుగుల నీళ్లు నిలుస్తున్నాయని తెలిపారు. ప్రత్యేక కేసుగా పరిగణించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. చాలా అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు లేవని, ఒకే గదిలో పిల్లలు ఉంటున్నారని, అదే రూంలో వంట చేస్తున్నారని తెలిపారు. స్కూల్‌కి సెంట్రల్ కిచెన్ ఎలా ఉందో, అంగన్వాడీ కేంద్రాలకు కూడా సెంట్రల్ కిచెన్ నుండి భోజనం పంపించే ఏర్పాటు చేయాలని రాజేందర్ సూచించారు.వర్షాల వల్ల రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చేయాలని కోరారు.

# సెంట్రల్ సాఫ్ట్ వేర్ వాడి ఓటర్లపేర్లు తొలగించారు: రాహుల్ గాంధీ

కేంద్ర ఎన్నికల సంఘంపై లోక్ సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేందుకు పుష్కలంగా అవకాశం ఉన్న బలమైన నియోజకవర్గాలలో ఓటర్లను మూకుమ్మడిగా తొలగించారని ఆరోపించారు. ఇందుకు సాఫ్ట్ వేర్ ఉపయోగించి కేంద్రీకృత పద్ధతులలో దారుణాలకు పాల్పడ్డారని ఆయన అన్నారు. ఈ ఓటరు ఐడీలను వేరే రాష్ట్రాలలో నుంచి, నకిలీ లాగిన్ లు, ఫోన్ నెంబర్ లను ఉపయోగించి కుట్రపూరితంగా తొలగించారని రాహుల్ వెల్లడించారు. ఇందుకు తిరుగులేని రుజువులు ఉన్నాయన్నారు.ఓట్ చోరీపై ఢిల్లీలో మీడియా సమావేశంలో చాలా విషయాల పై తన అవేదనను పంచుకున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఉద్దేశపూర్వకంగా నేరస్థులను కాపాడుతున్నారని కూడా ఆయన విమర్శించారు.కర్ణాటక లోని అలంద్ నుంచీ కేస్ స్టడీలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, మైనారిటీలను ప్రత్యేకంగా లక్ష్యం చేసుకున్నారని రాహుల్ గాంధీ వివరించారు. ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి ఈసిఐ అధికారికంగా ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. 2018 లో బీజేపీకి చెందిన సుభాద్ గుత్తేదార్ , 2023లో కాంగ్రెస్ కు చెందిన బిఆర్ పాటిల్ అలంద్ అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు.ఎన్నికల తర్వాత ఎన్నికలు జరుగుతుండగా, భారతదేశం అన్నిప్రాంతాలలోనూ, లక్షలాది మంది ఓటర్లను, వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షాలకు ఓటు వేస్తున్న వర్గాలను తొలగించేందుకు ఓ క్ర మపద్ధతిలో టార్గెట్ చేస్తున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు.ఇందుకు సంబంధించి 100 శాతం రుజువులను కనుగొన్నట్లు తెలిపారు.తాను భారత దేశాన్ని, భారత రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నానని, ప్రజాస్వామ్య ప్రక్రియను ఇష్టపడుతున్నానని చెబుతూ, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవల్సిన బాధ్యత మనందరిమీద ఉందని పేర్కొన్నారు. ఇక ఎలా స్పందించాలన్నది మీరే నిర్ణయించుకోవాలని మీడియాను ఉద్దేశించిఅన్నారు. అలంద్ నియోజకవర్గంలో ఓ బూత్ స్థాయి అధికారి తన మామ ఓటును తొలగించిన విషయం కనుగొని, దానిపై దర్యాప్తు చేస్తున్నప్పుడు పొరుగువారి వల్ల ఓటు తొలగినట్లు తేలిందని, వారిని ప్రశ్నిస్తే, వారికీ తెలియదని చెప్పారని,రాహుల్ వివరించారు. వేరే ఏదో శక్తి ఈ ప్రక్రియను హైజాక్చేసి ఓటును తొలగించిందని రాహుల్ గాంధీ అన్నారు.రాహులు గాంధీ చేసిన ఆరోపణలు తప్పు అనీ, నిరాధారమైనవని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఆయన తప్పుడు భావనలో ఉన్నారని, ఎవరూ ఆన్ లైన్ లో ఏ ఓటును తొలగించకూడదని, అలాగే బాధిత వ్యక్తి తన వాదన వినిపించే అవకాశం ఇవ్వకుండా ఎటువంటి తొలగింపు జరగబోదని కమిషన్ పేర్కొంది.దేశంలో వ్యవస్థీకృతంగా 'ఓట్ల దొంగతనం' జరుగుతోందని, ఈ కుట్రకు పాల్పడుతున్న వారిని సాక్షాత్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కాపాడుతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో కాసేపటి క్రితం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఎలా తొలగిస్తున్నారో ఆధారాలతో వివరించారు.కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో జరిగిన ఘటనను ఆయన ఉదాహరణగా చూపించారు. అక్కడ ఏకంగా 6,018 ఓట్లను అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నం జరిగిందని రాహుల్ ఆరోపించారు. "ఇది అనుకోకుండా బయటపడిన ఒక ఉదంతం మాత్రమే. అలంద్‌లో మొత్తం ఎన్ని ఓట్లు తొలగించారో మాకు తెలియదు. కానీ 6,018 ఓట్ల తొలగింపు వ్యవహారం మాత్రం పట్టుబడింది" అని ఆయన తెలిపారు. ఈ కుట్ర ఎలా బయటపడిందో వివరిస్తూ "ఒక బూత్ లెవెల్ అధికారి తన బంధువు పేరు ఓటర్ల జాబితాలో కనిపించకపోవడంతో ఆరా తీశారు. ఆమె బంధువు ఓటును ఒక పొరుగు వ్యక్తి దరఖాస్తు ద్వారా తొలగించినట్లు రికార్డుల్లో ఉంది. ఆ పొరుగు వ్యక్తిని అడగ్గా, తనకేమీ తెలియదని, తాను ఏ దరఖాస్తు చేయలేదని చెప్పారు. అంటే, ఓటు తొలగించిన వ్యక్తికి తెలియదు, ఓటు పోగొట్టుకున్న వ్యక్తికీ తెలియదు. మధ్యలో మరేదో శక్తి ఈ ప్రక్రియను హైజాక్ చేసి ఓట్లను తొలగించింది" అని రాహుల్ వివరించారు.ఈ సందర్భంగా బీజేపీ, ఎన్నికల సంఘంపై రాహుల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "నేను ఈ మాటను తేలిగ్గా అనడం లేదు. లోక్‌సభ ప్రతిపక్ష నేతగా చెబుతున్నాను. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ ఓట్ల దొంగలకు రక్షణ కల్పిస్తున్నారు. ఇది పచ్చి నిజం, ఇందులో ఎలాంటి గందరగోళం లేదు" అని ఆయన తీవ్రంగా ఆరోపించారు.గతంలో తాను చెప్పినట్లుగా త్వరలోనే 'హైడ్రోజన్ బాంబ్' లాంటి బలమైన సాక్ష్యాలను బయటపెడతానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈరోజు చూపించింది కేవలం దాని ట్రైలర్ మాత్రమేనని, అసలు విషయం ముందుందని ఆయన పేర్కొన్నారు.మైనార్టీలు, దళితులు, ఆదివాసీల ఓట్లు తొలగిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘం ఉద్దేశపూర్వకంగానే లక్షలాది ఓట్లు తొలగిస్తున్నారని దుయ్యబట్టారు. గురువారం ఓటు చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడారు. కర్నాటకలోనూ ఓట్లను తొలగించారని, కర్నాటక ఎన్నికల్లో 6800 ఓట్లు తొలగించారని, లింక్డ్ మొబైల్ నెంబర్లన్నీ తప్పుడు నెంబర్లేనని తెలియజేశారు. కర్ణాటకలో ఓట్లు తొలగించేందుకు ఇతర రాష్ట్రాల ఫోన్ నెంటర్లు ఉపయోగించారని, ఓట్ల తొలగింపుపై తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవారిని ఎన్నికల సంఘం కాపాడుతోందని రాహుల్ ధ్వజమెత్తారు.ప్పటికే వ్యవస్థను హైజాక్ చేశారని, సిఇసి జ్ఞానేష్ కుమార్‌పై రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ అప్లికేషన్లు ఫైల్ చేసి, ఫేక్ లాగిన్ ఐడిలతో ఓటర్ల పేర్లను డిలీట్ చేశారన్నారు. కాంగ్రెస్‌కు బలమైన ప్రాంతాల్లోనే ఓటర్ల పేర్లు తొలగించారని, సెంట్రలైజ్డ్ సిస్టమ్ ఏర్పాటు చేసి, ప్లాన్ ప్రకారం ఓట్లు తొలగిస్తున్నారని, మహారాష్ట్రలోని రాజురా అసెంబ్లీ నియోజకవర్గంలో 6,851 ఫేక్ ఓట్లు కలిపారని, కేవలం కాంగ్రెస్ ఓటర్లే లక్ష్యంగా ఓట్లు తొలగించారని, కాసేపట్లో హైడ్రోజన్ బాంబ్ పేల్చుతానని రాహుల్ చెప్పారు. ఇసిపై రాహుల్ డైరెక్ట్ ఎటాక్ చేశారు. తన ఆరోపణలు నిజం కాదని నిరూపించాలంటూ ఇసికి రాహుల్ సవాల్ విసిరారు. తాను చేసే ఆరోపణలపై 100 శాతం ఆధారాలున్నాయన్నారు.

# మేడారం జాతర మాస్టర్ ప్లాన్ సిద్ధం



తెలంగాణ కుంభమేళాగా పిలుచుకొనే మేడారం జాతరకు సంబంధించి ఆదివాసీ గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా సమ్మక్క సారలమ్మ గద్దెల ఆధునీకరణ, భక్తులకు సౌకర్యాలు వంటి ప్రాధాన్యతా అంశాలతో కూడిన మాస్టర్ ప్లాన్‌కు తుదిరూపు ఇవ్వడం జరిగిందని వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మాస్టర్ ప్లాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం లభించిన వెంటనే ఆధునీకరణ పనులు ప్రారంభించి వందరోజుల్లోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. దేశం నలుమూలల నుంచి మేడారం మహాజాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు మెరుగైన దర్శనం, ఇతర సౌకర్యాలు లభించే విధంగా అంగుళం తేడా లేకుండా శాస్త్రోపకరంగా సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనలు, సలహాలను ప్రతి అంశంలోనూ పరిగణనలోకి తీసుకొని మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించామని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి మేడారం సమ్మక్క సారలమ్మ మాస్టర్ ప్లాన్‌పై గురువారం నాడు సమీక్షించారు. గద్దెలను అభివృద్ధి డిజైన్, సమ్మక్క సారలమ్మ ప్రధాన ద్వారం డిజైన్, ప్రహారీగోడ నిర్మాణానికి అవసరమైన రాతి డిజైన్ గద్దెల అభివృద్ధి తర్వాత అదనంగా ఎంత విస్తీర్ణం పెరుగుతుంది వంటి అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రెండు రోజుల్లో సమర్పించాలని మాస్టర్ ప్లాన్ తయారుచేసిన కన్సల్టెన్సీని ఆదేశించారు.ుమంత్రి పొంగులేటి మాట్లాడుతూ అధికారులు, కన్సల్టెన్సీ ప్రతినిధులు స్వయంగా మేడారం వెళ్లి అక్కడి పూజారులు, స్థానిక ప్రజల అందరి అభిప్రాయాలను తీసుకొని గద్దెల డిజైన్ తయారు చేశారని అన్నారు. గతంలో భక్తులకు క్యూలైన్ల వలన పగిడిద్దరాజు, గోవిందరాజుల దర్శనం సరిగా లభించేదికాదని అన్నారు. మహాజాతర సమయంలో ఇది భక్తులకు ఇబ్బందికరంగా ఉండేదని, ఈ సమస్యను పరిష్కరించేందుకు భక్తుల సౌకర్యార్థం గద్దెల ప్రాంగణాన్ని విస్తరిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి గాంచిందని, ఇది గిరిజన సంప్రదాయ రీతికి దర్పణం పడుతుందని అన్నారు. తమ కష్టాలను కడతేర్చే కలియుగ దైవాలుగా, వనదేవతలుగా సమ్మక్క సారలమ్మలను భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారని తెలిపారు. సమ్మక్క సారలమ్మల త్యాగం, ఔన్నత్యం మరింత చాటి చెప్పేలా ఆలయ ప్రాంగణం రూపకల్పన జరుగుతోందని తెలిపారు.

మేడారం ఆలయంతో పాటు ఆ పరిసర ప్రాంతాల్లోని అన్ని దేవాలయాలను శోభాయమానంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం మేడారం ఆలయ ప్రాంగణంలో ఒకేసారి సుమారు ఏడు వేల మంది భక్తులు తల్లులను దర్శించుకునే సౌకర్యం ఉందని అయితే విస్తరణ పనులు పూర్తయ్యాక, ఆ సామర్థ్యం పది వేల మందికి పైగా పెరగనుందని అన్నారు. ప్రాంగణం వెడల్పు, పొడవు పెరిగి మరింత విశాలంగా మారుతుందని, దీనివల్ల పెద్ద ఎత్తున వచ్చే భక్తులు సులభంగా, వేగంగా, క్రమపద్ధతిలో దర్శనం చేసుకునే అవకాశం లభిస్తుందని సీతక్క స్పష్టం చేశారు. భక్తులు ఒకే దారిలో, సాఫీగా తల్లులను దర్శించుకునే వీలు ఉంటుందని అన్నారు. మేడారం ఆలయ పరిసరాల్లోకి ప్రవేశించగానే ఆదివాసి ఆధ్యాత్మిక భావన కలిగేలా సంప్రదాయ ఆర్చ్‌లు నిర్మిస్తారు. ఆలయ ప్రాంగణం చుట్టూ రాతి పిల్లర్లు, వాటిపై ఆదివాసీ కళాత్మక ఆకృతులతో, ఆదివాసీ సంస్కృతికి అద్దం పట్టేలా తీర్చిదిద్దనున్నారని తెలిపారు. తరతరాలు గుర్తుంచుకునేలా ఈ రాతి కట్టడాలు శాశ్వత చిహ్నాలుగా నిలిచిపోతాయని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. ప్రతిపాది త అభివృద్ధి పనుల పట్ల సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఇతర పూజారులు సంతృప్తి వ్యక్తం చేశారు. డిసెంబర్ లోపు పనులను పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 13,000 అడుగుల ఎత్తు నుంచి దూకేసిన బామ్మ

సాధ్యమైతే అంతరిక్షంలోకి వెళ్లాలన్నదే తన తర్వాతి కోరిక వయసు పైబడిన మహిళలు సాహసాల వైపు అడుగులు వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని కేరళకు చెందిన 71 ఏళ్ల లీలా జోస్ నిరూపించారు. చిన్నప్పటి నుంచి ఆకాశంలో పక్షిలా ఎగరాలని కలలుగన్న ఆమె, ఇటీవల తన చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకున్నారు. ఏకంగా 13,000 అడుగుల ఎత్తు నుంచి స్కైడైవింగ్ చేసి, ఈ ఘనత సాధించిన రాష్ట్రంలోని అత్యంత పెద్ద వయస్కురాలిగా రికార్డు సృష్టించారు.

కేరళలోని ఇడుక్కి జిల్లా, కొన్నతడికి చెందిన లీలా జోస్‌కు చిన్నప్పుడు తన ఇంటిపై నుంచి వెళ్లే విమానాలను చూసినప్పుడే స్కైడైవింగ్ చేయాలనే కోరిక పుట్టింది. ఈ విషయాన్ని తన స్నేహితులతో పంచుకున్నప్పుడు వారంతా నవ్వి ఎగతాళి చేశారు. అయినా ఆమె తన కలను వదులుకోలేదు. ఇటీవల దుబాయ్‌లో సివిల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న తన కుమారుడు పి. అనీష్‌ను కలిసేందుకు వెళ్లినప్పుడు తన కోరికను బయటపెట్టారు. మొదట తల్లి మాటలను అనీష్ తేలిగ్గా తీసుకున్నా, ఆమె పట్టుదలను చూసి స్కైడైవింగ్‌కు ఏర్పాట్లు చేశాడు.ఇందుకోసం గైడ్, విమానం, వీడియో రికార్డింగ్‌తో సహా సుమారు రూ. 2 లక్షలు ఖర్చయింది. అత్యంత అనుభవజ్ఞుడైన శిక్షకుడితో కలిసి ఆమె టాండమ్ జంప్ పూర్తి చేశారు. "గాల్లో తేలిపోతున్నప్పుడు భయం, ఆనందం రెండూ కలిగాయి. ఒక దశలో నా శరీరం బరువును పూర్తిగా మరిచిపోయాను" అని లీలా తన అనుభవాన్ని వివరించారు.

## రాహుల్ ఆరోపణలు నిరాధారం..

## అవాస్తవం: ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ: ఆన్‌లైన్‌లో సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగించారంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ (%ఋఝష్ట్రబశ్రీ +ఋఅఎష్ట్రఱ%) చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం తిప్పికొట్టింది. రాహుల్ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవమని పేర్కొంది. అన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం అసాధ్యమని వెల్లడించింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓట్లు తొలగించలేదని.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని స్పష్టం చేసింది."2023లో అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసమే ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బిఆర్ పటేల్ గెలిచారు" అని ఇసి వెల్లడించింది.

ఇక రాహుల్ గాంధీ ఆరోపణలపై బిజెపి స్పందించింది. ఆయన బాంబులు పేలలేదు అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. రాహుల్ గాంధీ బంగ్లాదేశ్, నేపాల్ వంటి పరిస్థితులు భారత్‌లో కూడా తీసుకురావాలి అని అనుకుంటున్నారని బిజెపి నేత అనురాగ్ ఠాకూర్ అన్నారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తూ.. ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. "రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ దాదాపు 90 ఎన్నికల్లో ఓడిపోయింది. ఆ వైరాగ్యంతోనే ఆయన అసత్య ఆరోపణలు చేస్తున్నారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తానన్న రాహుల్ చివరకు పటాకులతోనే సరిపెట్టారు. ఆరోపణలే ఆయన రాజకీయ ఆభరణంగా మారాయి. కోర్టులకు క్షమాపణలు చెప్పడం.. కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయి" అని ఠాకూర్ అన్నారు.

## శబరిమలలో బంగారం మాయం



ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమల ఆలయంలో అయ్యప్ప స్వామి బంగారాన్ని కొందరు దుండగులు మాయం చేశారు. ఏకంగా కేజీల్లోనే బంగారాన్ని నొక్కేశారు. ఆలయంలో ప్రస్తుతం 4.5 కిలోల బంగారం మాయం కావడం సంచలనంగా మారింది. రూ.5 కోట్లు విలువ చేసే బంగారం మాయం కావడంపై కేరళ హైకోర్టు తీవ్రంగా స్పందించి విచారణకు ఆదేశించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో ట్రావెన్‌కోర్ దేవస్థానమ్ బోర్డు (టిడిబి) అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2019లో ద్వారపాలకుల విగ్రహాలకు కొత్తగా బంగారు తాపడం చేయించేందుకు పాత రాగి రేకులను తొలగించారు.ఆ సమయంలో వాటి బరువు 42.8 కిలోలుగా నమోదైంది. అయితే, పనులు చేపట్టడానికి చెన్నైలోని ఓ సంస్థకు ఆ బాధ్యతలను అప్పగించారు. ఆ సమయంలో బరువు 38.258 కిలోలకు పడిపోయింది. ఈ రెండు సంఘటనల మధ్య దాదాపు 4.54 కిలోల తేడా ఉండటంపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. దాదాపు రూ.5 కోట్ల విలువైన బంగారం మాయం కావడంపై సమగ్ర విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సంఘనటపై కచ్చితంగా లోతైన విచారణ జరగాలని జస్టిస్ రాజా విజయరాఘవన్, జస్టిస్‌కెవి జయకుమార్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## ఆపరేషన్ సిందూర్: పాక్‌పై అర్ధరాత్రి దాడికి అసలు కారణం చెప్పిన సీడీఎస్ అనిల్ చౌహాన్

**ఆపరేషన్ సిందూర్ గురించి కీలక విషయాలు వెల్లడించిన సీడీఎస్**

**పాక్‌పై మే 7న అర్ధరాత్రి 1 గంటకు తొలి దాడి జరిపాం**

**సామాన్య ప్రజల ప్రాణనష్టం నివారించడానికే ఈ నిర్ణయం**

**ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని స్పష్టీకరణ**

**సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని విద్యార్థులకు పిలుపు**

పాకిస్థాన్‌పై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో తొలి దాడిని అర్ధరాత్రి సమయంలో నిర్వహించడానికి గల కారణాన్ని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. సామాన్య పౌరులకు ఎలాంటి హాని జరగకూడదన్న ఏకైక ఉద్దేశంతోనే ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు.గురువారం జారండ్‌లోని రాంచీలో పాఠశాల విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సామాన్య పౌరుల ప్రాణనష్టాన్ని నివారించేందుకే మే 7వ తేదీన అర్ధరాత్రి 1 గంటకు తొలి దాడి జరిపాం" అని తెలిపారు. రాత్రివేళ సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించడానికి ప్రత్యేక నైపుణ్యాలు, ప్రయత్నాలు అవసరమవుతాయని ఆయన వివరించారు.ఈ ఏడాది పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగానే భారత్ 'ఆపరేషన్ సిందూర్' ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిస్పందనగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలు, సైనిక మౌలిక సదుపాయాలపై భారత్ ఈ ఆపరేషన్ చేపట్టింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఇంకా మాట్లాడుతూ, సైన్యంలో బంధుప్రీతికి ఎంతమాత్రం తావులేదని అన్నారు. "దేశానికి సేవ చేయాలన్నా, దేశవిదేశాలు చుట్టి రావాలన్నా మీరు సైన్యంలో చేరాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని ఆయన తెలియజేశారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం... బోయింగ్, స్విచ్ ల తయారీ కంపెనీ హనీవెల్ పై అమెరికాలో దావా

**అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంలో కీలక పరిణామం**

**విమాన తయారీ సంస్థ బోయింగ్, హనీవెల్‌పై మృతుల కుటుంబాల దావా**

**కాక్‌పిట్‌లోని ఇంధన స్విచ్‌ల డిజైన్‌లో లోపమే కారణమని ఆరోపణ**

**పొరపాటున స్విచ్‌లు ఆగిపోవడం వల్లే ఇంజిన్లు ఫెయిల్ అయ్యాయని వాదన**

జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర ఎయిరిండియా విమాన ప్రమాద ఘటన కీలక మలుపు తిరిగింది. 260 మందిని బలిగొన్న ఈ దుర్ఘటనకు విమానంలోని సాంకేతిక లోపమే కారణమంటూ మృతులలో నలుగురి కుటుంబ సభ్యులు అమెరికాకు చెందిన విమాన తయారీ దిగ్గజం బోయింగ్, ఏరోస్పేస్ పరికరాల సంస్థ హనీవెల్‌పై కేసు వేశారు. కాక్‌పిట్‌లోని ఇంధన కటాఫ్ స్విచ్‌ల డిజైన్‌లో తీవ్ర లోపం ఉందని, దాని వల్లే ఈ దారుణం జరిగిందని ఆరోపిస్తూ అమెరికాలోని డెలావేర్ సుపీరియర్ కోర్టులో దావా వేశారు.గత మంగళవారం దాఖలు చేసిన ఈ పిటిషన్ ప్రకారం, బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానంలో థ్రస్ట్ లివర్ల కింద ఉన్న ఇంధన స్విచ్‌ల అమరిక ప్రమాదకరంగా ఉంది. సాధారణ కార్యకలాపాల సమయంలో పైలట్లు పొరపాటున వాటిని తాకే అవకాశం ఉందని, దీనివల్ల ఇంజిన్‌లకు ఇంధన సరఫరా నిలిచిపోయిందని కుటుంబాలు ఆరోపించాయి. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే రెండు ఇంజిన్లు ఆగిపోయి సమీపంలోని భవనంపై కుప్పకూలిన విషయం తెలిసిందే.భారత విమాన ప్రమాద దర్యాప్తు బృందం (%ూూ×దీ%) ప్రాథమిక నివేదిక కూడా ఈ వాదనలకు బలం చేకూర్చేలా ఉంది. కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో ఒక పైలట్ "ఇంధనాన్ని ఎందుకు ఆపావు?" అని అడగ్గా, మరో పైలట్ "నేను ఆపలేదు" అని సమాధానమిచ్చినట్లు రికార్డయింది. దర్యాప్తులో ఇంధన స్విచ్‌లు 'కటాఫ్' పొజిషన్‌లో ఉన్నట్లు తేలింది. సిబ్బంది 14 సెకన్లలోనే వాటిని తిరిగి 'రన్' పొజిషన్‌కు మార్చినప్పటికీ, అప్పటికే విమానం నియంత్రణ కోల్పోయి 32 సెకన్లలోనే నేలకూలింది.అయితే, ఈ స్విచ్‌ల డిజైన్‌కు అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదం ఉంది. వీటిని పొరపాటున యాక్టివేట్ చేయడం దాదాపు అసాధ్యమని కొందరు విమానయాన నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య"..





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..నవాబ్ పేట్ మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్స్ లో నవాబ్ పేట్ మండలానికి సంబందించిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన స్థానిక శాసనసభ్యులు " కాలే యాదయ్య"ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులందరిదన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను విద్యా, నైతిక విలువలు చెప్పి మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రతి గురువు బాధ్యతతో పని చేయాలని సూచించారు.

అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

### మనుషుల ప్రాణాలు పోయాక రోడ్డు మరమ్మతు చేస్తారా.?...ఆర్ ఆర్ బి అధికారులు గుంతలు పడ్డ రోడ్డు లను బాగు చేయాలి...





సత్య మే వ వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొత్తగాడి వద్ద బుధవారం జరిగిన రోజు ప్రమాదంలో పులుమద్ది గ్రామానికి చెందిన శ్రీనివాస్ మరణించాక రోడ్డు పనులు ప్రారంభిస్తారా అని వికారాబాద్ పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. వికారాబాద్ జిల్లాలో మరియు మున్సిపల్ మండల పరిధిలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు వికారాబాద్ ఆర్ ఆర్ బి అధికారులు మాత్రం ఎక్కడ ఉన్నారో తెలవదు. కొత్తగాడి కలిలా మిషన్ ముందు గుంత ఘోరంగా ఉంది వికారాబాద్ ఆర్ ఆర్ బి అధికారులు ఎక్కడున్నా ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో రోడ్డు పనులు గుంతలు మొత్తం పూడ్చివేయాలని అంటున్నారు. వికారాబాద్ లో అక్కడ అక్కడ గుంతలు ఉన్నాయి. వెంటనే రోడ్డు లు మరమ్మతులు చేయాలి...

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 3కేజీల బంగారం పట్టివేత.. ఎలా దాచారో తెలిస్తే.. ఫ్యూజులు ఎగరాల్సిందే!

హైదరాబాద్‌లో మరోసారి భారీ బంగారం పట్టుబడింది. శంషాబాద్ విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న 3.38 కిలోల బంగారాన్ని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) పట్టుకున్నారు. బంగారం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్న డీఆర్ఐ అధికారులకు పట్టుబడ్డారు ముగ్గురు ప్రయాణికులు, వారి నుంచి 3.38 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అధికారులకు తెలిసిన వివరాల ప్రకారం.. దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన ముగ్గురు ప్రయాణికులపై అనుమానం రావడంతో ఎయిర్‌పోర్టు అధికారులు వారిని అడ్డగించారు. వారి దగ్గర ఉన్న ఐరన్ బాక్స్‌ను తీసి తనిఖీ చేయగా.. అందులో 3.38 కిలోల బంగారాన్ని గుర్తించారు. దీంతో ముగ్గురు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్నారు. తర్వాత ఆ బాక్స్‌లోని బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ సుమారు రూ. 3.36 కోట్లు ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రయాణికుల వద్ద దొరికిన బంగారానికి సంబంధించి సరైన ధ్రువపత్రాలు లేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# పేద విద్యార్థులకు న్యాయం చేయాలి.





### 8300వేల కోట్ల స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి.

### ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ హరీష్ రావు...

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...ఏబీవీపీ వికారాబాద్ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8300 కోట్ల ఫీజు రియంబవ్మెంట్ మరియు స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలనీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ హరీష్ రావు నగర కార్యదర్శి తేజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు దాదాపు 8300కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. దీని కారణంగా వివిధ కళాశాలలో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్య కు దూరం కావాల్సిన పరిస్థితి మరోవైపు తెలంగాణ లో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం విద్యా శాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యారంగం మీద ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుంది. ఈ ప్రభుత్వంతో విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరగడం లేదు. స్కాలర్షిప్ లు రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళాలి అంటే సర్టిఫికేట్ అవసరం, కానీ కలశాల యాజమాన్యం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రవేటు యాజమాన్యం రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించిన కూడా ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికీ సోయి లేకుండా పోయింది.కాబట్టి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేయడం జరుగుతుంది.లేని పక్షంలో విద్యార్థుల పక్షాన తప్పకుండా పెద్ద ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని అలాగే పెండింగ్ లో ఉన్న 8300వేల కోట్లు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తామని ఏబీవీపీ వికారాబాద్ శాఖ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ హరీష్ రావు సెక్రటరీ తేజ వైస్ ప్రెసిడెంట్ నరేష్ సచిన్ జాయింట్ సెక్రటరీ సాయి శరత్ శివ సాయి చరణ్ మధు శ్రీకాంత్ మంజునాథ్ నందు రెడ్డి జశ్వంత్ రమేష్ బని రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట పరిగి ఎమ్మెల్యే

### పరిగి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి....





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి ప్రభుత్వ హాస్పిటల్‌లో తెలంగాణ ప్రభుత్వం మరియు %==% మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం (స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ మెగా ఆరోగ్య శిబిరం) ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే %ద% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి హాస్పిటల్‌లోని వార్డులన్నీ సందర్శించిన ఎమ్మెల్యే పేషెంట్లను పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల నుండి చికిత్సా విధానాలపై వివరాలు తీసుకున్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% " విద్య, వైద్య రంగాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీటవేస్తోందని,పరిగి నియోజకవర్గని విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి చెందడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాము.విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నది.ప్రజల ఆరోగ్యం,విద్య కోసం మరిన్ని కార్యక్రమాలను తీసుకువస్తాము" అని తెలిపారు.2014లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో రూ.5 కోట్లతో ప్రస్తుత ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించినాం.పరిగి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలన్న దృఢ సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సహకారంతో, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారిని పరిగికి ఆహ్వానించి, రూ.27 కోట్ల వ్యయంతో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల స్థాయికి విస్తరించే పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆసుపత్రిని వికారాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ కు అనుసంధానం చేసి, అక్కడి ప్రొఫెసర్లు, వైద్యులు రెగ్యులర్‌గా పరిగికి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. ఇందువల్ల పరిగి ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందే అవకాశం ఏర్పడుతుంది" అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో రైల్వే లైన్, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్డు, సాగునీటి ప్రాజెక్టులు, నేవీ రాడార్, విద్య, వైద్యం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలతో లక్ష కోట్ల రూపాయలతో వికారాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా అభివృద్ధి చేస్తాం" అని తెలిపారు.వైద్యులకు మరియు మెడికల్ కళాశాల వైద్య బృందానికి ఎమ్మెల్యే గారు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారిని సన్మానించారు.తన సొంత కళాశాల %==% మెడికల్ కళాశాల వైద్యుల బృందం ద్వారా ప్రజలకు సేవలు అందించడం చాలా సంతోషం కలిగిస్తుందని అన్నారు.పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా పరిగి పట్టణంలోని విద్యారణ్యపురిలో రూ.200 కోట్లతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు.అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దశలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు.ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల,అర్హులైన అందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని,మలిదశలోనూ అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు ఇప్పిస్తామన్నారు.రెండు లక్షల రూపాయల రుణమాఫీ,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు,కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాం రెడ్డి,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్,కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్,మున్సిపల్ కమిషనర్,అధికారులు,వైద్యుల బృందం,డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, దోమ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,పూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్,మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్,అనెం ఆంజనేయులు,మల్లేష్,రాజ పుల్లారెడ్డి, తొరియా నాయక్, అయూబ్,సాయిరాం,యువజన కాంగ్రెస్ నాయకులు,జగన్,నాగవర్ధన్ రామకృష్ణారెడ్డి,గణేష్,అన్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్ మీద బచ్చాను నిలబెట్టి గెలిపిస్తా



నీకు విజన్ ఉందా? నీ నాన్నకు ఉందా? తెలుసు కో కేటీఆర్ %ొ% ముందు నీ ఇంటిని, నీ పా ర్టీ ని చక్కబెట్టుకో%ొ% మూడున్నరేళ్ల తర్వాత వ చ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉం టా వా..ఇండియాలో ఉంటావా? అన్నది కూ డా రాష్ట్ర ప్రజలకు సందేహమే. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించండి అంటూ మంత్రి పొం గులేటి శ్రీనివాస రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరారు. గురువారం ఖమ్మం జిల్లా పాలేరు సెగ్మెంట్ పరిధిలో ఏదులాపురం మున్సిపాల్టీలో వరంగల్ క్రాస్ రోడ్‌లో ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 80 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరగా వారికి మంత్రి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పాలేరులో పొంగులేటి ఎలా గెలుస్తాడో చూస్తానంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి ఘాటుగా స్పందించారు. మీ నాయనే (కేసీఆర్) మూడుసార్లు పాలేరుకు వచ్చి ముక్కు నేలకేసి రాసినా ఏం చేయలేకపోయాడని, నువ్వెంత బచ్చాగాడివి.. అని మంత్రి పొంగులేటి మండిపడ్డారు 'నా మీద నువ్వు నిలబడతావా? నీ మీద బచ్చాన్ని నిలబెట్టి ఎలా గెలిపిస్తానో చూడాలని మంత్రి పొంగులేటి కేటీఆర్ కు సవాల్ విసిరారు. ఇటువంటి అహంకారపు మాటల వల్లే ప్రజలు బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్పారన్నారు. మూడున్నరేళ్ల తర్వాత జరిగే ఎన్నికలనాటికి నువ్వు నిజంగానే ఇండియాలో ఉంటావో, బ్యాగూ, సంచీ సర్దుని విదేశాలకు చెక్కేస్తావో నిర్ణయించుకోవాలని తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ ను ఉద్దేశించి మంత్రి పొంగులేటి అన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రం చేసిందని మండిపడ్డారు. వారి హయాంలో ఒకే ఒక లక్ష ఇదు ప్రతి సంవత్సరం కట్టివుంటే, పది లక్షల పేద కుటుంబాలకు గృహాలు అందేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది. పాము కోరల్లో విషం పెట్టుకున్నట్లే, వీరంతా ఒళ్ళంతా విషం నింపుకుని తిరుగుతున్నారని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు గట్టి బుద్ధి చెప్తారని, అసెంబ్లీ , లోక్ సభ ఎన్నికల్లోనే ప్రజలు వారిని పక్కన పెట్టేశారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వల్లనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, టీపీసీసీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, ప్రతాపనేని రఘు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, భజంగ రెడ్డి, వీరా రెడ్డి, భాస్కర్ నాయక్, ప్రద్యుమ్న చారి, సంగయ్య, వెంకటనారాయణ, తోట వీరభద్రం, కర్లపూడి భద్రకాళి, బానోత్ దివ్య, బానోత్ హరి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం మంత్రి తిరుమలాయపాలెం ,ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు.

సత్యమేవ జయతే

శుక్రవారం19 సెప్టెంబర్ 2025

# తెలంగాణ రైతంగా సాయుధ పోరాట అసలైన వారసులు కమ్యూనిస్టులే.

## బీరెల్లి మరియు కోటిపల్లి గ్రామాలకి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని మైలారందేవరంపల్లి లో బస్సును అడ్డగించిన.. ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్...







సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..గురువారం బీరెల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలనీ మైలారదేవరంపల్లి గ్రామంలో విద్యార్థులతో కలిసి కోటిపల్లి బస్సును అడ్డగించి నిరసన తెలియజేశారు తదనంతరం ఎస్ ఏ ఫ్ ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ బీరెల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలనీ ఎన్ని సార్లు విన్నవించుకున్నప్పటికీ వికారాబాద్ డిపో మేనేజర్ గారు స్పందించకపోవడం సిగ్గుచేటు దీంతో కళాశాలకు వికారాబాద్ వస్తున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరాని డిపో మేనేజర్ గారికి సమస్య చెబితే రోడ్లు బాగా లేవు రోడ్డు వేస్తేనే బస్సు పంపిస్తాం అనే కోణం లో వారు మాట్లాడడం వింతగా ఉంది విద్యార్థులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఉన్న సర్వీస్ రద్దు చేసి అడిగితే రోడ్డు సాకుగా చెబుతున్నారు విద్యార్థుల సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే బీరెల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలనీ డిమాండ్ చేశారు ,అదేవిధంగా కోటిపల్లి బస్సులో స్థలం లేక విద్యార్థులు ఫుట్ బోర్డుపై నిలబడి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది ప్రమాద వాస్తు జారి పడితే విద్యార్థుల జీవితాలు ఆగమయ్యే పరిస్థితి ఉంది, విద్యార్థుల కళాశాలలు 4:30 అయిపోతే బస్సు మాత్రం సాయంత్రం 6 గంటల కు వస్తుంది దీంతో విద్యార్థులు ముఖ్యముగా అమ్మాయిలు ఇంటికి వెళ్ళే సరికి 7:30 అవుతుంది కాబట్టి బస్సు ను విద్యార్థుల సమయానికి అనుకూలంగా నడిపించాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఇప్పటికైనా డిపో మేనేజర్ గారు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేదంటే %ూఖీ×% ఆద్వర్యం లో పెద్ద ఎత్తున విద్యార్థులతో బస్సు డిపో ను ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, మల్లికార్జున్, శ్రీకాంత్, కృష్ణ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి-పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి...




. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి, ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.

ఆహారపు అలవాట్లు, పౌష్టిక విలువల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..కోర్టుకు హాజరైన రైతులు




సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యాడిలో రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలంటూ నిరసన తెలిపిన 13 మంది రైతులపై పోలీసులు కేసు నమోదు చేయడంతో వారు ఈరోజు ఆదిలాబాద్ కోర్టుకు హాజరయ్యారు. గతేడాది డిసెంబర్ 18న రుయ్యాడీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి నిరసన తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి తలమడుగు పోలీసులు 13 మంది రైతులపై కేసు నమోదు చేశారు.

ఏడాది తర్వాత రైతులకు కోర్టుకు హాజరు కావాలని సమాన్లు అందజేయడంతో వారు ఈరోజు కోర్టుకు వచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ విషయంలో నిరసన తెలిపినందుకు ప్రభుత్వ అక్రమ కేసులు బనాయిస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా రూ.2లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## నాడు నిజం..పెత్తందారులకు, నేడు మోదీ కార్పొరేట్ల కు వత్తాసు సాయుధ పోరాట స్పూర్తి తోనే భూ సంస్కరణలు అమలు.సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా... తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సిపిఎం ధరూర్ మండల కార్యదర్శి మద్దులపల్లి సుదర్శన్ అధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ, నాడు నిజం తరహాలోనే నేడు ప్రధాని మోదీ వ్యవహరిస్తున్నారు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పై మాట్లాడే నైతిక హక్కు ఆర్ ఎస్ ఎస్ బీజేపీ కీ లేదన్నారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నం మానుకోవాలి అన్నారు. బీజేపీ ఆర్ ఎస్ ఎస్ కుట్రలు ట్రంపుకు, అంబానీ అదానికి అనుకూలం అన్నారు. ట్రంపు పన్నులు విధిస్తున్న, మోడీ పెదవిప్పడం లేదు. నిజాం నిరంకుశ పాలనలో వారికి గులాములుగా జమీందార్లు,జాగీర్దార్లు,దేశ్‌ముఖ్‌లలో హిందువులైన జెన్నరెడ్డి ప్రతాపరెడ్డి,విసునూర్ రామచంద్రారెడ్డి, లాంటి దుర్మార్గులు ఉన్నారని ఇలాంటి ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి,వెట్టిచాకిరి విముక్తి కోసం పుచ్చలపల్లి సుందరయ్య గారి నాయకత్వంలో రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలా దేవి, భీమి రెడ్డి నర్సింహ్మా రెడ్డి,తోలి అమరుడు దొడ్డి కొమరయ్య, వీరనారి చాకలి ఐలమ్మ,కాచం క్రిష్ణ మూర్తి, (రాగన్న), ముస్లింలైనా షేక్ బందాగి ముఖ్దుం మొహియుద్దీన్,షోయబుల్లా ఖాన్, అల్లం కుందిమీరి లాంటి మహనీయులు మరెందరో చేసిన పోరాటం ద్వారా చైతన్యం పొందిన మట్టి మనుషులు తిరుగుబాటుతో ధిక్కార స్వరాలై “బాంచన్ దొర కాల్మొక్త” అన్న వెట్టి మనుషులు చేత “దొర ఏందిరో నీ దొర పికుడేందిరో” అంటూ బందూకులు పట్టించిన. కమ్యూనిస్టులు నడిపిన పోరాట మదిని కొనియాడారు. 4వేల మంది వీరమరణం పొందారన్నారు. అ పోరాటమే ఫలితమే 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని 3 వేలకు పైగా గ్రామ స్వరాజ్యాలు ఎర్పాటు చేసిన చరిత్రాత్మకమైన పోరాటమన్నారు. కానీ కులం పేర మతం పేర,ప్రాంతం పేరుతో జరిగిన పోరాటం కాదని కానీ ఆ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని కాషాయ మూకలు హిందూ, ముస్లిం పేరుతో మతం రంగు పులిమి బిజెపి రాజకీయ పబ్బం గడుపుకోవాడాని హిందూ ముస్లింలపై మధ్యన చిచ్చు పెట్టుతుందన్నారు. నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రికరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అబద్ధాలతో కమ్యూనిస్టుల పోరాట చరిత్రను తూడిపేయాలని “రజాఖార్ ఫైల్స్” లాంటి సినిమాలు తీసి సమాజంలోని నేటి యువతి యువకులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు పోరాట చైతన్యం కలిగిన వారని బిజెపి మత రాజకీయాలు ఈ గడ్డపై సాగ నివ్వరని హెచ్చరించారు. భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన అ పోరాట వారసత్వాన్ని స్పూర్తితో ప్రజ సమస్యలపై సిపిఎం పనిచేస్తుందని భవిష్యత్తులో ధరూర్ మండలంలో చాలా సమస్యలు ఉన్నాయని స్థానిక సమస్యలపై ఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాములో సిపిఎం నాయకులు సుదర్శన్ లక్ష్మయ్య వెంకటయ్య మల్లయ్య వెంకటేష్ చంద్రయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. ఆరు గ్యారంటీలు అమలు కాకపాయె ఉయ్యాలో..



సత్యమేవ జయతే – హైదరాబాద్
హైదరాబాద్ : బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. ఆరు గ్యారంటీలు అమలు కాకపాయె ఉయ్యాలో.. అంటూ ముఖరా కే మహిళలు బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీల ప్లకార్డులతో మహిళలు నిరసన తెలిపారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
మహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు 2500 రూపాయలు ఉయ్యాలో,
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
ఆడపిల్లలకు స్కూటీలు ఉయ్యాలో,
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
4000 పింఛన్ ఉయ్యాలో,
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
ఆడబిడ్డ పెండ్లికి తులం బంగారం ఉయ్యాలో,
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
ఆరు గ్యారంటీలు ఉయ్యాలో అంటూ ప్లకార్డులు పెట్టి బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్న ఇంకా మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తలేరని మండిపడ్డారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పటికి ఇంకా అమలు చేస్తలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మహిళలను మోసం చేసిందని, ప్రతీ వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని నిప్పులు చెరిగారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలో వచ్చి అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటిశ్వరులు చేసుడు దేవుడెరుగు కానీ ప్రతి మహిళకు నెలకు 2500,పెండ్లి అయిన ఆడ బిడ్డకు తులం బంగారం, పింఛన్ రూ. 4,000, డిగ్రీ చేసిన ఆడపిల్లకు స్కూటీలు వెంటనే ఇవ్వాలని సర్పంచ్ గాడ్గే మీనాక్షి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్,

## సైగల భాష అందరూ నేర్చుకోవాలి.. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

### - ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలి



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : సైగల భాష అందరూ నేర్చుకోవాలని, ప్రపంచమంతా యూనివర్సల్ గా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి వారోత్సవాలు ఈనెల 22 నుండి 28 వరకు నిర్వహించనున్నారు. విద్యానగర్లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భాషలు లేని కాలంలో సైగల ద్వారానే కమ్యూనికేషన్ ఉండేదని తెలిపారు.

అందువల్ల సైన్ లాంగ్వేజిని చిన్నచూపు చూడొద్దని అన్నారు. ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజి ఉండడం ద్వారా అంతర్జాతీయంగా దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. దివ్యాంగుల భావాలను అర్థం చేసుకొని వారితో మెరుగైన కమ్యూనికేషన్ ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ద్వారా అధికారులకు, ఉత్సాహం ఉన్నవారికి సైన్ లాంగ్వేజీ నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఈ భాష నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ సర్వీసులో ఒకసారైనా అంధుల, బధిరుల పాఠశాలల్లో విధులు నిర్వహించాలని సూచించారు.

ప్రభుత్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు ఇదివరకే టైలరింగ్, రైటింగ్ వంటి స్కిల్స్ లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, డ్రాయింగ్, మొబైల్ రిపేరింగ్ వంటి రంగాల్లో కూడా వీరికి శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. చట్టం ప్రకారం దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటివి అందజేయాలని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కచ్చితంగా అమలుపరచాలని అన్నారు. దివ్యాంగుల చట్టాలను వారికి వివరించేందుకు ఉపాధ్యాయులు, అధికారులు ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కరీంనగర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇండియన్ సైన్ లాంగ్వేజ్ నేర్చుకోవడంతోపాటు అధికారులకు నేర్పించడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి బాధ్యులు డాక్టర్ హిమాన్షు, ప్రియాంక, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జి సి డి ఓ కృపారాణి, తహసిల్దార్ నరేందర్, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు.. చికిత్సతో నయం చేయవచ్చు.. హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జైశెత్వార్




సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : రక్త క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి కాదని అత్యాధునిక వైద్య విధానం ద్వారా నయం చేయవచ్చని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జైశెత్వార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మాసం రక్త క్యాన్సర్ దినోత్సవం గా జరుపబడుతుందని, రక్త క్యాన్సర్ అనేది ప్రాణాంతకమైన వ్యాధి కాదని ఇట్టి వ్యాధిని అత్యాధునిక చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపారు.

ఇట్టి క్యాన్సర్ అత్యంత ఖరీదైన వైద్యం అభివృద్ధి చెందిన దేశాలలో రూ.10 కోట్ల ఖర్చు అవుతుందని, ఇక్కడ మాత్రం రూ.20 లక్షల లో ఇట్టి వైద్యం పూర్తవుతుందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రతాప్ అనే బాలుడు బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద ఆసుపత్రిని సంప్రదించగా 2014 నుండి 2017 వరకు చికిత్స అందజేయడంతో బాలుడు అత్యంత మెరుగై క్రీడలలో చదువులో రాణిస్తున్నాడని, 13 సంవత్సరాల సోమేశ్వర్ ఇదే వ్యాధితో బాధపడుతుంటే అతనికి కూడా చికిత్స అందజేసినట్లు చెప్పారు. దీంతో బాలుడు చలాకీగా ఉన్నాడని, వర్ని మండలానికి చెందిన రామారావు 8 సంవత్సరాల నుండి రక్త క్యాన్సర్ వ్యాధికి చికిత్స తీసుకొని సమాజంలో చలాకీగా పని చేసుకుంటున్నారని వివరించారు.

రక్త క్యాన్సర్లు ఒకప్పుడు భయం అనిశ్చితి ని కలిగించాయని కానీ 2025లో ఖచ్చితమైన వైద్యం రోగనిరోధక చికిత్సలు లక్ష్యంగా చేసుకున్న మందులు అధునాత ఎముక మజ్జ బోన్ మారో మార్పిడీ కారణంగా అనేక రకాల రక్త క్యాన్సర్లు రక్త రుగ్మతలలో 90% మించిపోయాయని నేడు రోగులు బతికేవారు కాదని వారు పూర్తిగా సాధారణ ఆరోగ్యకరమైన జీవితాలను ఇట్టి చికిత్స ద్వారా గడుపుతున్నారని అన్నారు.

భారతదేశంలో ప్రతీ 20 సెకండ్లకు ఎవరైనా ఒకరు రక్త క్యాన్సర్ కారణంగా తమ ప్రాణాలను కోల్పోతున్నారని, అయినప్పటికీ మన దేశంలో అందుబాటులో ఉన్న ఆధునిక సంరక్షణతో నేడు చాలామంది రోగులలో రక్త క్యాన్సర్ నయమవుతుందని అన్నారు. ఆరోగ్యం డబ్బు లాంటిదని మనం దానిని కోల్పోయే వరకు దాని విలువ గురించి మనకు నిజమైన ఆలోచన ఉండదని ఆయన ప్రత్యేకంగా గుర్తు చేశారు. క్యాన్సర్ అంటేనే భయపడే రోజులు పోయాయని ప్రతి క్యాన్సర్ కి చికిత్సలు తప్పకుండా చేయబడతాయని చికిత్సలతో నయమవుతాయని తెలిపారు

సత్యమేవ జయతే



## గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి



సత్యమేవ జయతే న్యాల్కల్ సెప్టెంబర్ 18జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని మీర్జాపూర్ (బి) గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ గురువారం గుండెపోటుతో మృతి చెందారు. స్వగ్రామం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాంతానికి చెందిన ఆయన, 317 జీవో ద్వారా ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈనెల 16వ తేదీన ఆరోగ్య సమస్యలు ఉన్నందున సెలవు ఇవ్వాలని ఎం.పీ.డీ.వోను కోరగా, ఆ సెలవు తిరస్కరించారని మృతుని భార్య ఆరోపించారు. అంతేకాక, గత ఎం.పీ.వో.తో పాటు ప్రస్తుత ఎం.పీ.వో కూడా తన భర్తను మానసికంగా వేధించారని ఆమె తెలిపారు. వీరిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాంప్రసాద్‌కు ఒక చిన్న పాప ఉంది.

## టీచర్ కావాలంటూ రోడ్డు ఎక్కిన విద్యార్థినిలు



సత్యమేవ జయతే - మహబూబాబాద్మహబూబాబాద్ : టీచర్ కావాలంటూ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు గురువారం రోడ్డెక్కి రహదారిపై ధర్నా చేశారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో సోషల్ టీచర్ లేక పాఠాలు చెప్పడం లేదని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులమైన తాము సోషల్ పాఠాలు చెప్పకుంటే వంద శాతం ఉత్తీర్ణత ఎలా సాధించాలని ప్రశ్నించారు. అనేకసార్లు అధికారులకు విన్నవించిన సోషల్ టీచర్ ను నియమించడం లేదని తెలిపారు.
టీచర్ లేకపోవడం వల్ల తాము పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ డీఈవో స్పందించి సోషల్ టీచర్ ని నియమించాలని తెలిపారు. అయితే విద్యార్థులు ఆందోళన చేపడుతున్న సమయంలో అటుగా వెళుతున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ ఆంగోత్ బిందు .. విద్యార్థుల వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి డీఈఓతో ఫోన్లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని తెలిపారు. టీచర్ నియామకాల కోసం కృషి చేస్తానని అవసరమైతే కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని విద్యార్థులకు భరోసా కల్పించారు.

## రూ. 40 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఆర్ఐ, సర్వేయర్



సత్యమేవ జయతే - మహబూబ్‌నగర్మహబూబ్‌నగర్ : వనపర్తి జిల్లా కొత్తకోట తహసీల్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఇద్దరు రెవెన్యూ అధికారులు అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. గురువారం కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సీ వాసు, మండల సర్వేయర్ నవీన్ రెడ్డి బాధితుడి నుంచి రూ.40 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.
బంధువుల భూమికి సంబంధించి విచారణ నిర్వహించి ఆక్యుపెన్సీ రైట్ సర్టిఫికెట్ జారీ చేయాలని తహసీల్ కార్యాలయంలో సంప్రదించగా అందుకు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో గురువారం మధ్యాహ్నం మాటు వేసి ఆర్ఐ, సర్వేయర్‌ను పట్టుకుని అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతుందని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని, లేదా వాట్సప్‌లో సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం..



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఓ గంట పాటు కుండపోత వర్షం కురిసింది. దీంతో భాగ్యనగరం తడిసి ముద్దైంది. భారీ వర్షానికి నగరంలోని రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చాలా ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పలు ప్రాంతాల్లో వాహనాలు నీట మునిగాయి. సోమాజిగూడలో మోకాళ్ల లోతు నీరు రోడ్డుపై చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ముషీరాబాద్, చిక్కడపల్లి, రాంనగర్, ఓయూ, తార్నాక, దోమలగూడ, విద్యానగర్, బాగ్‌లింగంపల్లి, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, మణికొండ, ఫిల్మ్‌నగర్, ఎర్రగడ్డ, శ్రీనగర్ కాలనీ, కృష్ణానగర్, యూసుఫ్‌గూడ, ఎస్సార్ నగర్, అమీర్‌పేట్, బోరబండ, అల్లాపూర్, చార్మినార్, బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, ఫలక్‌నూమా, బార్కస్, లంగర్‌హౌస్, కార్వాన్, మల్కాపూర్, అసిఫ్‌నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది.

## ఉపాధ్యాయ సర్వీసు రూల్స్ సాధిస్తాం..
## ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ సదానందం గౌడ్




సత్యమేవ జయతే - జగిత్యాల జగిత్యాల : సుదీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న ఉపాధ్యాయ సర్వీసు రూల్స్ ను సాధిస్తామని ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ సదానందం గౌడ్ అన్నారు. జగిత్యాలలో జిల్లా కౌన్సిల్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అర్హులైన ఉపాధ్యాయులకు ఎంఈఓ, డిప్యూటీ ఈవో, డైట్, జూనియర్ లెక్చరర్ పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతన పీఆర్సీ అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.
పీఆర్సీ గడువు ముగిసి రెండేళ్లైనా, నివేదిక బహిర్గతం చేయక పోవడం సరి కాదన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఒక సారి బదిలీలు, రెండు సార్లు పదోన్నతులు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరహాలో బదిలీలకు సంబంధించి యాక్ట్ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు ఎస్టీయూ నాయకులు రాజీలేని పోరాటాలు చేస్తుందని అన్నారు. సిపియస్ రద్దు, పెండింగులో ఉన్న డీఏలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జీపీఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్, సరెండర్ లీవ్ తదితర బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. కెజిబివి పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీ ఉపాధ్యాయులకు అన్ని రకాల సెలవులతో పాటు, మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలని కోరారు. ఇటీవల పదోన్నతి పొందిన సంఘ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, భైరం హరికిరణ్ లతో పాటు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్, రంగా రావు, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సాభేర్ అలీ, రాష్ట్ర నాయకులు శనిగారపు రవి, రవీందర్, శివ రామ కృష్ణ, తిరుపతి రెడ్డి జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కోసం.. మహబూబ్‌నగర్‌లో రోడ్డుపై బైఠాయించిన రైతులు






సత్యమేవ జయతే - మహబూబ్‌నగర్
మహబూబ్‌నగర్ : రాష్ట్రంలో యూరియా కోసం అన్నదాతల వెతలు కొనసాగుతూనే ఉన్నాయి. బస్తా యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారు. పొలం పనులు వదిలేసి రేయింబవళ్లు వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా
హన్వాడ మండల కేంద్రంలో పీఏసీఎస్ వద్దకు బుధవారం రాత్రే చేరుకున్న రైతులు అక్కడే నిద్రించారు. గురువారం ఉదయం యూరియా ఇస్తారన్న విషయం తెలుసుకున్న రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో హన్వాడకు చేరుకుని అక్కడే పడుకున్నారు. ఈ ఉదయం భారీగా లైన్లలో వేచిఉన్నారు.

మహబూబ్‌నగర్ మండలంలోని కోటకద్ర ధర్మాపూర్‌లో రైతులు ఆందోళనకు దిగారు. యూరియా కోసం రోడ్డుపై బైఠాయించడంలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసకున్నది. రాత్రి నుంచి ఇక్కడే ఉన్నామని, అధికారులు యూరియా పంపిణీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారీ వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు నిలిచిపోయింది. వరద నీటి కారణంగా వాహనాలు ముందుకు కదలడం లేదు. వర్షం తగ్గినప్పటికీ పలు చోట్ల వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి.
ఐటీ కారిడార్‌లో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, గచ్చిబౌలి మార్గాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ కింద భారీగా వరద నీరు నిలిచిపోయింది. మోకాలి లోతు నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఖైరతాబాద్, సోమాజిగూడ, పంజాగుట్టలో నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. కొండాపూర్, బేగంపేట, సికింద్రాబాద్ మార్గాల్లో కూడా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మూసీ ఉధృతి కారణంగా అంబర్‌పేట్ %-% ముసారాంబాగ్ బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు నిలిపివేశారు.



## అత్యాచారం ఆరోపణలు.. లలిత్ మోదీ సోదరుడు అరెస్టు!

ఐపిఎల్ మొదటి ఛైర్మన్ లలిత్ మోదీ సోదరుడు సమీర్ మోదీని ఢిల్లీ పోలీసులు అత్యాచార ఆరోపణలపై అరెస్టు చేశారు. మోడీకేర్ వ్యవస్థాపకుడైన సమీర్‌పై మాజీ ఉద్యోగి ఫిర్యాదు చేసింది. సమీర్ మోదీ న్యాయవాదులు ఈ ఫిర్యాదు డబ్బు వసూలు ప్రయత్నమని వాదించారు. విమానాశ్రయంలో అరెస్టు చేసిన తర్వాత, కోర్టు ఆయనను ఒకరోజు పోలీసు కస్టడీకి అప్పగించింది.
%ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) మొదటి ఛైర్‌పర్సన్ లలిత్ మోదీ సోదరుడిని గురువారం ఢిల్లీ పోలీసులు అత్యాచారం ఆరోపణలపై అరెస్టు చేశారు. విదేశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డైరెక్ట్-సెల్లింగ్ కంపెనీ మోడీకేర్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ సమీర్ మోదీపై సెప్టెంబర్ 10న గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా మాజీ ఉద్యోగి ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో సమీర్ మోదీ 2019 నుండి పదే పదే తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఫిర్యాదుదారు ఆరోపించారు.
డబ్బు వసూలు చేసే ప్రయత్నం



అయితే ఈ ఎఫ్ఐఆర్ గాడ్ఫ్రే ఫిలిప్స్ ఇండియా ఛైర్‌పర్సన్ బినా మోదీ కుమారుడు సమీర్ మోదీ నుండి డబ్బు వసూలు చేయడానికి చేసిన ప్రయత్నం అని సమీర్ తరపు న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ రోజు %లూ% న్యూ ఫ్రెండ్స్ కాలనీ చేసిన %బూజ% అభ్యర్థన మేరకు సమీర్ మోదీని విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. తరువాత అత్యాచారం చేశాడనే తప్పుడు ఆరోపణలపై అతన్ని అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచగా అతన్ని ఒక రోజు పోలీసు కస్టడీకి తరలించారు అని సమీర్ మోదీ న్యాయవాది సిమ్రాన్ సింగ్ అన్నారు.

ఒక మహిళ ఫిర్యాదు ఆధారంగా సెప్టెంబర్ 10, 2025న ఎఫ్ఐఆర్ నమోదు అయింది. ఆమె 2019 నుండి సమీర్ మోదీతో సంబంధం కలిగి ఉందని పేర్కొంది. ఈ ఫిర్యాదు తప్పుడు, కల్పిత వాస్తవాల ఆధారంగా రూపొందించారు. సమీర్ మోదీ నుండి డబ్బు వసూలు చేయాలనే ఉద్దేశ్యంతో ఆరోపణలు చేస్తున్నారు అని సిమ్రాన్ సింగ్ వెల్లడించారు.

పరువు నష్టం కేసులో నిర్దోషిగా విడుదలై..
గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా స్వతంత్ర డైరెక్టర్లు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో ఢిల్లీ కోర్టు అతన్ని నిర్దోషిగా ప్రకటించిన కొన్ని నెలల తర్వాత సమీర్ మోదీ మళ్లీ అరెస్టు అయ్యారు. సమీర్ మోదీ గత సంవత్సరం వరకు గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియాలో డైరెక్టర్‌గా ఉన్నారు. పారిశ్రామికవేత్త తన వ్యాఖ్యల ద్వారా తమ ప్రతిష్టను కళంకం చేశారని ఆరోపిస్తూ నిర్మలా బాగ్రి, లలిత్ భాసిన్, అతుల్ కుమార్‌లు సమీర్ మోదీపై పరువు నష్టం దావా వేశారు.

## ఎడమవైపు నిద్రపోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు..

# తెలిస్తే మీరు కూడా ఇలానే నిద్రపోతారు..

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. ఈరోజు ఎడమవైపు తిరిగి నిద్రపోవడం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..

మన పూర్వీకులు పెట్టిన నియమాలు, సాంప్రదాయాలు నేటి తరానికి చాదస్తంగా కనిపించవచ్చు.. కానీ ఆ నియమాల్లో శాస్త్రీయ కోణం దాగి ఉందని ఇప్పటికే అనేక విషయాల్లో రుజువైన సంగతి తెలిసిందే. ఇక ఆహారం తినే విషయంలోనే కాదు..శరీరానికి విశ్రాంతినిస్తూ నిద్ర పోయే విషయంలో కూడా మన పెద్దలు కొన్ని నియమాలను పెట్టారు.

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. ఈరోజు ఎడమవైపు తిరిగి నిద్రపోవడం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..

భోజనం చేసిన అనంతరం జీర్ణం చెయ్యటానికి జఠరాగ్ని యాక్టివేట్ అవుతుంది. మెదట మెదడు లోని రక్తం , తర్వాత ఇతర అవయవాల్లోని రక్తమంతా తిన్న ఆహారాన్ని పచనం చేయడానికి పొట్ట భాగానికి చేరుతుంది. అపుడు మెదడు విశ్రాంతిని కోరుకుంటుంది. అందువలన



నిద్ర వస్తుంది. తగినంత నిద్ర విశ్రాంతి శరీరానికి మంచిది.

ఉదయం లేక మధ్యాహ్న భోజనం తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు ఖచ్చితంగా నిద్ర పోవలెను. ఏ కారణం చేతనైనా విశ్రాంతి తీసుకునే అవకాశం లేని వారు కనీసం 10 నిమిషాల పాటు వజ్రాసనం వేయాలి. ఇక రాత్రి భోజనం తర్వాత వెంటనే నిద్ర పోకూడదు. కనీసం రెండు గంటల గ్యాప్ ఇచ్చిన అనంతరం నిద్రపోవాలి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోతే డయాబెటీస్, హార్ట్ ఎటాక్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

పడుకునే విధానం: ఎడమ ప్రక్కకు తిరిగి , ఎడమ చెయ్యి తలకిందకు వచ్చే విధంగా పడుకొని విశ్రమించాలి . ఇలా నిద్రపోవడాన్ని వామ కుక్షి అవస్దలో విశ్రమించటం అంటారు. ఎవరైనా అలసటకు గురైనప్పుడు ఇలా ఎడమ వైపున తిరిగి పడుకుంటే అలసట తొలగి పోతుంది. మిగతా రోజంతా ఉత్సాహంగా పనులు చేసుకుంటారు.

ప్రయోజనాలు: గర్భిణీ స్త్రీలకు మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గర్భాశయంకు , కడుపులోని పిండానికి, మూత్ర పిండాలకు చక్కని రక్త ప్రసరణ జరుగును . వెన్ను నొప్పి , వీపు నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. భోజనం తర్వాత జరిగే జీర్ణక్రియలో సహాయ పడుతుంది . వీపు , మెడ నొప్పులున్నవారికీ ఉపశమనం ఇస్తుంది. శరీరంలో వున్న విష, వ్యర్ధ పదార్ధలని తొలగించే రసాయనాలకు తోడ్పడుతుంది . కాలేయం, మూత్ర పిండాలు సక్రమంగా పని చేస్తాయి . జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగుతుంది. గుండెకు శ్రమ తగ్గి సక్రమంగా పని చేస్తుంది. ఉదయం అలసట లేకుండా ఉత్సాహంగా వుంటారు.

## వర్షాకాలంలో కడుపు నొప్పి పదే పదే వస్తోందా.. అయితే అమ్మమ్మ చెప్పిన హోం రెమెడీస్ ట్రై చేయండి..



వర్షాకాలంలో ఇన్ఫెక్షన్ సోకడం వల్ల కడుపులో తరచుగా ఇబ్బంది ఏర్పడి లూజ్ మోషన్ సమస్య ఉంటుంది. లూజ్ మోషన్ పరిస్థితి తీవ్రంగా మారితే.. రోగి అతిసారం బారిన పడవచ్చు.వర్షాకాలం వచ్చింది. రోగాలను వెంట తెచ్చింది. జీర్ణ సమస్యలు, కడుపుకు సంబంధించిన సమస్యలు రావడం కామన్‌గా మారింది. ప్రజలు తరచుగా లూజ్ మోషన్‌కు గురవుతారు. ఈ సమయంలో, బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుంది. కలుషిత ఆహారం కారణంగా జీర్ణ సమస్యలు వస్తాయి. లూజ్ మోషన్ శరీరాన్ని పిండేస్తుంది. లూజ్ మోషన్ సమయంలో.. శరీరంలో నీరు, పోషణ లేకపోవడం. ఔషధం తీసుకోవచ్చు. అనేక అద్భుతమైన హోం రెమెడీస్ ఉన్నాయి. వీటిని స్వీకరించడం ద్వారా మీరు సులభంగా లూజ్ మోషన్ నుంచి ఉపశమనం పొందవచ్చు. లూజ్ మోషన్ కోసం ఎలాంటి హోం రెమెడీస్ ఉపశమనాన్ని ఇస్తాయో తెలుసుకుందాం.లూజ్ మోషన్ కోసం ఇంటి నివారణలు..లూజ్ మోషన్‌ను ఆపడానికి పెరుగు అత్యంత ప్రభావవంతమైన మార్గం అని నిరూపించవచ్చు. నిజానికి పెరుగు సహజమైన ప్రోబయోటిక్, దీనిలో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వదులుగా ఉండే బ్యాక్టీరియాను చంపుతుంది. అందుకే పెరుగును లూజ్ మోషన్‌లో తింటే ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవచ్చు.లూజ్ మోషన్ సమయంలో, శరీరంలో తరచుగా నీటి కొరత ఏర్పడుతుంది. శరీరం నిర్జలీకరణానికి గురవుతుంది. అటువంటి పరిస్థితిలో, ఉప్పు, చక్కెర ద్రావణాన్ని తయారు చేసి రోగికి నిరంతరం ఇవ్వాలి. దీని కారణంగా, నీటి కొరత కూడా తీరుతుంది. కడుపు ఇన్ఫెక్షన్ కూడా ముగుస్తుంది.లూజ్ మోషన్ విషయంలో రోగికి అరటిపండు తినిపించాలి. నిజానికి, అరటిపండులో పొటాషియం ఉంటుంది, ఇది శరీరంలోని ఎలక్ట్రోలైట్ల లోపాన్ని తొలగిస్తుంది. అందుకే రోగికి రోజూ ఒకటి లేదా రెండు పండిన అరటిపండ్లు తినిపిస్తే ఉపశమనం కలుగుతుంది.కొబ్బరి నీళ్లలో కూడా చాలా పొటాషియం లభిస్తుంది, ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్స్ లోపాన్ని తీరుస్తుంది. దీని వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా త్వరగా లూజ్ మోషన్‌ను అధిగమించడంలో ఉపశమనం లభిస్తుంది.నిమ్మరసం తాగడం వల్ల లూజ్ మోషన్‌లో కూడా ఉపశమనం లభిస్తుంది. నిమ్మరసంలోని ఆమ్ల మూలకాలు పేగుల్లో దాగి ఉన్న బ్యాక్టీరియాను చంపి, పేగులను శుభ్రపరుస్తుంది. అందువల్ల, లూజ్ మోషన్‌లో రోగికి తప్పనిసరిగా నిమ్మరసం కలిపిన నీటిని ఇవ్వాలి.

## డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యాలలో అత్యంత ప్రమాదకరమైనది ఏది..? మూడు వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు



వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపోవడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం, తరువాతి నెలల్లో డెంగ్యూ-మలేరియా..

వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపోవడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం, తరువాతి నెలల్లో డెంగ్యూ-మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల రోగులు పెద్ద సంఖ్యలో కనిపిస్తారు. ఇటీవలి నివేదిక ప్రకారం.. జూలై మొదటి 10 రోజులలో ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో డెంగ్యూ రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. డెంగ్యూ-మలేరియా లేదా చికున్‌గున్యా చాలా ప్రమాదకరమైనవి. అలాగే ప్రతి సంవత్సరం వాటి కారణంగా చాలా మంది మరణిస్తున్నారు. అందుకే వాటిని నివారించడంపై దృష్టి పెట్టాలి. ఈ మూడు వ్యాధులను అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే వాటిని సమర్థవంతంగా నివారించవచ్చు. ఈ మూడింటికి తేడా ఏమిటో తెలుసుకుందాం..

డెంగ్యూ: డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్. ఈ వైరస్ సోకిన దోమలు పగటిపూట ఎక్కువగా కుడతాయి. అందుకే ఫుల్ స్లీవ్ దుస్తులు ధరించాలని ప్రజలకు సూచిస్తున్నారు వైద్యులు. సాధారణ జ్వరం నుంచి అధికంగా వచ్చే అవకాశాలు. ఫ్లూ వంటి లక్షణాలతో పాటు కొన్ని సందర్భాలలో రక్తస్రావం, రక్తపోటు లెవల్స్ పడిపోవడం, మరణం కూడా సంభవించవచ్చు. డెంగ్యూ జ్వరం కారణంగా రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా తగ్గుతాయి. అతి పెద్ద విషయం ఏమిటంటే, వ్యాధి సోకిన వ్యక్తిని సంప్రదించడం వల్ల డెంగ్యూ జ్వరం రాదు. దీన్ని నివారించడానికి, దోమలను నివారించాలి.

మలేరియా: డెంగ్యూ లాంటి మలేరియా కూడా ప్రమాదకరం. ఈ వ్యాధి పరాన్నజీవి వల్ల వస్తుంది. పరాన్నజీవి సోకిన దోమలు కుట్టడం వల్ల మలేరియా సోకుతుంది. మలేరియాలో, అధిక జ్వరం మరియు వణుకు ఇవ్వడం ద్వారా చలిగా అనిపిస్తుంది. మలేరియా కూడా తీవ్రంగా ఉంటుంది. దీని కారణంగా, ఊపిరితిత్తులలో ద్రవం పేరుకుపోతుంది, దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కొన్నిసార్లు మలేరియా కిడ్నీ-కాలేయం కూడా దెబ్బతింటుంది. అయితే, ఈ వ్యాధిని మందులతో నయం చేయవచ్చు.

ఇవి కూడా చదవండి
కారంతో కూడిన ఆహారం తిన్న తర్వాత కడుపు మంటగా ఉందా..? ఇలా చేయండి!
ఆ వయస్సు వారిని వేధిస్తున్న రుతుక్రమ సమస్య.. ఆయుర్వేద చిట్కాలతో దూరం కావాల్సిందే..!
ఈ నాలుగు డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతాయి..? ఇవి రోజువారీ ఆహారంలో చేర్చుకోండి

చికున్‌గున్యా: చికున్‌గున్యా కూడా దోమల వల్ల వచ్చే వ్యాధి. ఇది చికున్‌గున్యా వైరస్ (%జఎ×ఖఎ%) ద్వారా వ్యాపిస్తుంది. దీని మొదటి లక్షణాలు జ్వరం, చర్మంపై దద్దుర్లు. జ్వరం అకస్మాత్తుగా వస్తుంది. చాలా వేగంగా ఉంటుంది. దీంతో పాటు కీళ్ల నొప్పులు, తలనొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలు కూడా రావచ్చు. చికున్‌గున్యాకు నిర్దిష్ట యాంటీవైరల్ ఔషధం లేదు. దోమల వల్ల వచ్చే ఇతర వ్యాధుల మాదిరిగానే దీనిని చికిత్స చేస్తారు. చికున్‌గున్యా బారిన పడిన రోగులు పుష్కలంగా నీరు, ద్రవాన్ని తాగడం మంచిది.

దోమల వల్ల వచ్చే వ్యాధులను నివారించే మార్గాలు
ఫుల్ స్లీవ్ దుస్తులు ధరించండి.
రాత్రి పడుకునేటప్పుడు కిటికీలు, తలుపులు మూసి ఉంచండి.
దోమతెర ఉపయోగించండి. దోమల కాయిల్స్‌ను నివారించండి.

# భుజబలం కాపాడుకుందాం..! నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవు..!!

**మనకు అండగా నిలిచే వ్యక్తిని 'కుడి భుజం' అంటాం. అంగబలానికి, అర్థబలానికి భుజబలం తోడైతే తిరుగేలేదని చెబుతాం. భుజం భుజం కలిపి.. అంటూ సమైక్యతను చాటుతాం. ఈ పద ప్రయోగాలు భుజానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయి. భుజం ఆరోగ్యంగా ఉన్నప్పుడే.. శరీరంలో చురుకైన కదలికలు ఉంటాయి. చిన్నాపెద్దా పనులు స్వతంత్రంగా చేసుకోగలం. కానీ చాలామంది భుజానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీనివల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. మనిషి తన పనులు తాను చేసుకోవాలన్నా.. ఉపాధి మార్గాలు వెతుక్కోవాలన్నా కాళ్లూ చేతులూ పనిచేయాలి. ఆ రెండు వ్యవస్థలూ సక్రమంగా ఉంటేనే మనుగడ. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం తదితర కారణాల వల్ల చిన్న వయసులోనే కీళ్లనొప్పుల బారిన పడుతున్నారు చాలామంది. ప్రత్యేకించి మోకాళ్ల నొప్పి, భుజం నొప్పితో బాధపడేవారి సంఖ్య మరింత పెరుగుతున్నది.**

మోకాళ్ల నొప్పి వయోధికులలో ఎక్కువగా కనిపిస్తుండగా, భుజానికి సంబంధించిన సమస్యలు మాత్రం అన్ని వయసుల వారినీ ఇబ్బంది పెడుతున్నాయి. అదనంగా.. పోషక విలువల లోపాలు, ప్రమాదాల్లో తీవ్ర గాయాలు కూడా భుజాలను శక్తిహీనం చేస్తున్నాయి.

### ప్రధాన సమస్యలు ఇవే..

చాలామంది భుజాల సమస్యలను ప్రారంభ దశలో పెద్దగా పట్టించుకోరు. కానీ ఓ దశకు వచ్చేసరికి.. ఓ మోస్తరు వస్తువులను కూడా పైకి లేపలేకపోతారు. చిన్నచిన్న పనులు కూడా చేసుకోలేకపోతారు. ప్రధానంగా నాలుగు రకాల రుగ్మతలు మనల్ని ఇబ్బందిపెడతాయి. అవి..

### ఫ్రోజెన్ షోల్డర్

ఈ సమస్య ప్రధానంగా మధుమేహ రోగుల్లో కనిపిస్తుంది. ఇతరులకూ రావచ్చు. కారణం ఏమైతేనేం, భుజం కీలు చుట్టూ ఉండే 'క్యాప్సుల్' పొర బిగుసుకుపోవడం వల్ల ఫ్రోజెన్ షోల్డర్ సమస్య తలెత్తుతుంది. ఈ ఇబ్బంది 40-60 ఏండ్ల వారిలో అధికం. ప్రమాదకరం కాకపోయినా, దీర్ఘకాలం బాధపెడుతుంది.

### లక్షణాలు

భుజం బిగుసుకుపోవడం.
కదలికలు తగ్గిపోవడం.
నిద్రలో తీవ్రమైన భుజం నొప్పి.
బట్టలు వేసుకుంటున్నప్పుడు ఇబ్బంది.
చేతులు కదిలించలేని పరిస్థితి.
స్నానంలో వీపు రుద్దుకోలేకపోవడం.


నిర్ధారణ పద్ధతి
ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. రోగి లక్షణాలను బట్టి ఎంఆర్‌ఐ ద్వారా నిర్ధారించే వీలుంది.

### చికిత్సా విధానం

ప్రారంభ దశలో గుర్తిస్తే చిన్నపాటి వ్యాయామాల ద్వారా నియంత్రణలోకి తీసుకురావచ్చు. ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ చేసుకోవచ్చు. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు హైడ్రోడైలటేషన్ పద్ధతిలో ఇంజెక్షన్ సాయంతో ఉపశమనం కలిగించవచ్చు. ఏ పద్ధతులూ పనిచేయనప్పుడు షోల్డర్ ఆర్థోస్కోపీ విధానమే పరిష్కారం.

### షోల్డర్ డిస్‌లొకేషన్

షోల్డర్ డిస్‌లొకేషన్.. దీన్నే వాడుక భాషలో భుజం కీలు జారడం, భుజం జారడం అంటారు. ఈ సమస్య ఉన్న రోగులలో భుజంలోని బంతిని పోలిన ఓ భాగం.. దాని చుట్టూ ఉండే గూడులోంచి పక్కకు జరుగుతుంది. దీంతో భుజాన్ని కదిపినప్పుడు విపరీతమైన నొప్పి కలుగుతుంది. ఈ సమస్య ఎక్కువగా 15-40 ఏండ్ల వారిలో కనిపిస్తుంది. చేతిని పైకెత్తినప్పుడు, ఆటలు ఆడుతున్నప్పుడు, నిద్రలో బరువంతా ఒకేవైపు వేసినప్పుడు కీలు జారే ఆస్కారం ఉంది. దీనివల్ల అసౌకర్యంగానూ, నొప్పిగానూ ఉంటుంది.



నిర్ధారణ పద్ధతి
ఎంఆర్‌ఐ ద్వారా గుర్తించవచ్చు.

### లక్షణాలు

భుజంలో తీవ్రమైన నొప్పి.
చెయ్యి పైకెత్తలేక పోవడం.
చేతిని కదపలేకపోవడం.
బరువులు లేపలేకపోవడం.
వ్యాయామం చేయలేకపోవడం.
ఆటలు ఆడలేకపోవడం.

### చికిత్సా విధానం

సాధారణంగా 'ల్యాబ్రమ్' అనే పొర దెబ్బతినడం వల్ల భుజంలోని కీలు గూడు జారిపోతుంది. ఈ సమస్యకు షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతి ద్వారా చికిత్స చేస్తారు. ఇక్కడ, సాధారణ సర్జరీలా పొడవైన కోత పెట్టకుండా చిన్నపాటి రంధ్రం చేసి కీలును సరిచేస్తారు. ఇది డే కేర్ సర్జరీ. దవాఖానాకు ఉదయం వెళ్లి సాయంత్రానికి డిశ్చార్జ్ అయిపోవచ్చు. ఈ చికిత్సలో కోత ఉండదు కాబట్టి, నొప్పి కూడా తక్కువే. రోగి త్వరగా కోలుకుంటారు. మూడు నాలుగు రోజుల్లోనే సొంతంగా పనులు చేసుకోవచ్చు. క్రీడాకారులు నెలల వ్యవధిలోనే మైదానంలో అడుగుపెట్టవచ్చు. నిక్షేపంగా వ్యాయామాలూ చేసుకోవచ్చు.

### షోల్డర్ ఆర్థరైటిస్

షోల్డర్ ఆర్థరైటిస్ లేదా భుజం కీళ్ల అరుగుదల కూడా తీవ్ర సమస్యే. మోకీళు అరిగినట్టే, భుజం కీళ్లు కూడా అరుగు తాయనే విషయం చాలామందికి తెలియదు. అరవై నిండినవారిలో ఈ ఇబ్బంది అధికంగా కనిపిస్తుంది. షోల్డర్ ఆర్థరైటిస్‌కు వృద్ధాప్యమే తొలి శత్రువు.

### లక్షణాలు

క్రమంగా భుజం నొప్పి పెరగడం.
కదలికలు తగ్గిపోవడం.
భుజం కదులుతున్నప్పుడు ఒక రకమైన శబ్దం.
రోజువారీ పనులకు ఇబ్బంది.
నిద్రలో భరించలేని నొప్పి.

### నిర్ధారణ పద్ధతి

షోల్డర్ అర్థరైటిస్‌ను సాధారణ ఎక్స్‌రేతో నిర్ధారించవచ్చు. ఆ నివేదిక ఆధారంగా భుజంలోని కీళ్ల అరుగుదలను తెలుసుకోవచ్చు.

### చికిత్సా విధానం

ప్రారంభదశలో కొన్నిరకాల వ్యాయామాల (ఫిజియోథెరపీ)తో పాటు మందుల ద్వారా ఉపశమనం కలిగించవచ్చు. సమస్య తీవ్రమైపోయి.. భుజం కీళ్లు ఎక్కువ అరుగుదలకు గురైనప్పుడు షోల్డర్ రీప్లేస్‌మెంట్ సర్జరీ తప్పదు. ఆ శస్త్ర చికిత్సతో రోగి సాధారణ స్థితికి వచ్చేస్తారు.

### రొటేటర్ కఫ్ టేర్స్ (భుజం కండరాల చీలిక)

షోల్డర్ రొటేటర్ కఫ్ టేర్స్ లేదా భుజం కండరాల చీలికలు అనేవి ప్రమాదాల్లో దెబ్బతగిలినప్పుడు ఏర్పడతాయి. వయసురీత్యా వచ్చే కండరాల బలహీనత వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఈ సమస్య ఉన్నప్పుడు చేయి పైకెత్తినప్పుడు నొప్పిగా అనిపిస్తుంది. బరువులు మోయాలంటే విల విల్లాడి పోతారు.

### నిర్ధారణ పద్ధతి

ఈ సమస్యను ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. ఎంఆర్‌ఐ స్కాన్ ద్వారానే కచ్చితంగా నిర్ధారించవచ్చు.

### చికిత్సా విధానం

భుజం కండరాల్లో చీలిక చిన్నగా ఉన్నప్పుడు.. కొన్ని వ్యాయామాలు, ఇంజెక్షన్ల ద్వారా నయం చేయవచ్చు. సమస్య తీవ్రత పెరిగినప్పుడు.. షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతిలో కండరాల చీలికను కలపడానికి కుట్టు వేయవచ్చు. లోకల్ అనస్థీషియా ద్వారా లోపాన్ని సరిచేయవచ్చు. ఈ చికిత్సా పద్ధతిలో రోగిని అదే రోజు సాయంత్రానికి డిశ్చార్జ్ చేస్తారు. కాబట్టి, భుజాలకు సంబంధించి ఏ సమస్య ఉన్నా.. ధైర్యంగా చికిత్స చేయించుకోవచ్చు. ఎంత త్వరగా వైద్యులను సంప్రదిస్తే అంత మంచిది. సరైన పోషకాహారం, రోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అన్నన్ని బరువులు మోసే భుజాన్ని రక్షించుకోవడం మన బాధ్యత.

### ఇవీ జాగ్రత్తలు

రోజువారీ వ్యాయామాల్లో భుజాల కదలికలకు సంబంధించిన కసరత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మరీ ముఖ్యంగా మధుమేహ రోగులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఇది.

క్రీడాకారులు, వ్యాయామం చేసేవారు ప్రారంభంలో భుజాలకు సంబంధించిన వామప్ ఎక్సర్‌సైజులు చేయాలి.

వారాలతరబడి భుజం నొప్పి వెంటాడు తున్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఆర్థోపెడిక్ సర్జన్‌ను సంప్రదించడం ఉత్తమం.

ప్రత్యేకించి క్రీడాకారులు.. మైదానంలో ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సా పద్ధతుల్లో భుజం నొప్పులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. చికిత్స కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయనే భయం వద్దు.

శస్త్ర చికిత్స భయంతో నాటు మందులు, అశాస్త్రీయ విధానాలు అనుసరిస్తే.. మొదటికే మోసం వస్తుంది.

సత్యమేవ జయతే

శుక్రవారం19 సెప్టెంబర్ 2025

# నిర్వచనీయమైన అనుభూతిని పంచే

# పాపికొండల విహారయాత్ర మళ్లీ మొదలు: పూర్తి వివరాలివే!





అందమైన పాపికొండల మధ్య బోటు ప్రయాణం ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగిలిస్తుంది. చుట్టూ ఎత్తయిన పర్వతాలు, మధ్యలో పరవళు తొక్కే గోదారిపై బోటులో షికారు చేయడం..జీవితాంతం గుర్తుండిపోయేలా చిరస్మరణీయమైన తీపి గుర్తులను అందిస్తుంది. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవులతో నిండిన పాపికొండల మధ్య బోటు ప్రయాణం చేయడానికి ఉవ్విళ్లూరుతుంటారు ప్రకృతి ప్రేమికులు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల మధ్య సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ పాపికొండల బోటు ప్రయాణాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. రాజమహేంద్రవరం నుంచి రాజమహేంద్రవరం నుంచి పాపికొండల విహార యాత్ర మొదలవుతుంది. దేవిపట్నం మండలంలోని పోశమ్మగండి గుడి వరకు రోడ్డు మార్గంలో సాగుతుంది. అక్కడినుండి లాంచిల్లో పూడిపల్లి, సిరివాక, కొల్లూరు మీదుగా పేరంటాలపల్లి ఈశ్వరాలయం వరకు సాగుతుంది. ఈ యాత్రలో గోదావరి చాలా తక్కువ వెడల్పుతో ప్రవహిస్తుంటుంది. దేవీపట్నం మండలంలోని కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదానికి గురి కావడం, సుమారు 50 మందికి పైగా ప్రయాణకులు జలసమాధి కావడంతో దీన్ని నిలిపివేసింది ప్రభుత్వం. ఆ తరువాత కరోనా వైరస్ పరిస్థితులు తలెత్తడంతో దీని పునరుద్ధరణలో జాప్యం చోటు చేసుకుంది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!!

11 బోట్లు అందుబాటులో.. మొత్తంగా పాపికొండల విహార యాత్ర కోసం ఏపీ ప్రభుత్వం 11 బోట్లకు అనుమతి ఇచ్చింది. వాటిలో రెండు పర్యాటక సంస్థ ఆధీనంలో నడిచేవి. మిగిలిన తొమ్మిది లాంచీలను ప్రైవేటు ఆపరేటర్లు నడిపిస్తున్నారు. 2019లో సంభవించిన బోటు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం అనేక కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. పర్యాటకులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. లైఫ్ జాకెట్ ధరించాలి. కరోనా వైరస్ ప్రొటోకాల్స్‌ను పాటించాలి. ఇదివరకటి నిబంధనలతో పోల్చితే.. ఈ సారి అనేక మార్పులు చేశారు అధికారులు. గత అనుభవాల నేపథ్యంలో- ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అమరావతిపై హైకోర్టులో మరో ట్విస్ట్? జగన్ సర్కార్ ముందు కీలక ప్రశ్న..! టికెట్ ధర.. పాపికొండల విహార యాత్రకు అధికారులు 1,250 రూపాయలను టికెట్ ధరగా నిర్ధారించారు. ఒక్కో పర్యాటకుడి రానుపోను ఛార్జీలు, నివాసం, భోజన వసతిని ఇందులోనే వసూలు చేస్తారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం ఏపీ పర్యాటక సంస్థకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.


ఈ వెబ్‌సైట్ అడ్రస్.. ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లను పర్యాటక కేంద్రాల కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. తిరుమలలో అత్యాధునిక టెక్నాలజీతో పటిష్టమైన ఆక్టోపస్ పోలీసు దళం ! పైలెట్ బోటు ఏర్పాటు.. ఎప్పుడూ లేనివిధంగా ఈ సారి కొత్తగా పైలెట్ బోటును ఏర్పాటు చేశారు అధికారులు. పైలెట్ బోటు ముందుగా వెళ్తుంది. పర్యాటకుల లాంచీలు దాన్ని అనుసరించాల్సి ఉంటుంది. పర్యాటకుల రక్షణ కోసం అయిదు చోట్ల కంట్రోల్‌రూమ్‌లను అందుబాటుకి తీసుకొచ్చింది. రెవెన్యూ, పోలీసు, పర్యాటక, జలవనరుల శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లల్లో అందుబాటులో ఉంటారు. వాటి పర్యవేక్షణ బాధ్యతను స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు.


పైలెట్ బోటులో.. పర్యాటకుల బోట్లకు చుక్కానిలా ఉండే పైలెట్ బోటులో గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంటుంది. ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే.. పర్యాటకులను తక్షణమే కాపాడటానికి అవసరమైన తాళ్లు, అదనపు లైఫ్ జాకెట్లు, ఆక్సిజన్ వంటివి అందుబాటులో ఉంటాయి. తొలుత ఈ రెస్క్యూ టీమ్‌తో కూడిన పైలెట్ బోటు బయలుదేరాలి. దాన్ని పర్యాటకుల బోట్లు అనుసరించాల్సి ఉంటుంది. చివరన ఎస్కార్ట్ బోటులో శాటిలైట్ ఫోన్ కూడా అందుబాటులో ఉంటుంది. పైలెట్, ఎస్కార్ట్ బోటు లేనిదే పర్యాటకుల లాంచీలను తీసుకెళ్లడం నిషేధం.

# నదిలో హైలెస్సో హైలెస్సా.. సోమశిల నుంచి

# శ్రీశైలం వరకు బోటు షికారు.. సూపర్ అంటే సూపర్..

**సోమశిలనుంచి శ్రీశైలం పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నదిఅందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.సోమశిల పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నది అందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు .నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.**





నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ



పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.

పర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.దపర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.

సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది. 7/ 9 సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.

సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.


లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.

లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.

ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.

ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.

# పర్యాటకులూ! బ్యాక్ ప్యాక్ సర్దుకోండి.. సియాచిన్ గ్లేసియర్ పిలుస్తోంది!






సియాచిన్ గ్లేసియర్. పర్యాటకులు, పర్వాతారోహల స్వర్గధామం. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినా సరే.. సియాచిన్ గ్లేసియర్ అంచులను ముద్దాడాలని కలలు కంటుంటారు. ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ భూమిగా దీన్ని పరిగణిస్తుంటారు. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం ఇది. వ్యూహాత్మకంగా భారత సైన్యానికి అత్యంత కీలకమైనది కూడా. కార్గిల్ యుద్ధ సమయంలో సియాచన్ గ్లేసియర్ పాత్ర చాలా ఉంది. ఆకాశాన్నంటే హిమాలయ పర్వత పంక్తుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో కొద్దిరోజుల కిందటే సుమారు 130 టన్నుల చెత్తను ఏరివేశారు జవాన్లు. ఎంత అందమైనదో..అంతే ప్రమాదకరమైనది.. ఎంత అందమైనదో.. అంతే ప్రమాదకరమైనది కూడా. ఎందుకంటే- తరచూ ఇక్కడ మంచు తుఫాన్లు సంభవిస్తుంటాయి. గంటకోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఏదో మట్టి పెళ్లల తరహాలో మంచు చరియలు విరిగి పడుతుంటాయి. దీన్నే అవలాంచ్ అంటుంటారు. అలాంటి సియాచిన్ గ్లేసియర్.. పర్వతారోహకులు, సాహస యాత్రికులు, పర్యాటకులకు రారమ్మని పిలుస్తోంది. సియాచిన్ గ్లేసియర్ లో పర్యాటకులకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత.. అభివృద్ధిపై దృష్టి సారించింది కేంద్ర ప్రభుత్వం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పెద్దగా సౌకర్యాలు లేని జమ్మూ కాశ్మీర్ కు పర్యాటక రంగం ఒక్కటే ప్రధాన ఆదాయ వనరు. అందుకే- ఆ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే.. సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి ఇచ్చిందని అంటున్నారు.ఆ ఘనత కేసీఆర్‌దే: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు లడక్ కు పర్యాటకుల తాకిడి.. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరవడం వల్ల లడక్ భారీగా లబ్ధి పొందుతుంది. ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే లడక్ గుండా రాకపోకలను సాగించాల్సి ఉంటుంది. ఫలితంగా- అక్కడ రోడ్లు, హొటళ్లు, పర్యాటక రంగానితో ముడిపడి ఉన్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి ఎత్తయిన కుమార్ పోస్ట్ వరకూ వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం పర్యాటకులకు అనుమతి ఇచ్చింది. ఎప్పటి నుంచో సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించాలని భావిస్తోన్న పర్యాటకులకు ఈ నిర్ణయం ఓ వరంలా మారింది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!! ఎంపిక చేసిన జర్నలిస్టులు, కొందరు కూలీలకు మాత్రమే ఇప్పటిదాకా ఛాన్స్ ఇప్పటిదాకా సియాచిన్ గ్లేసియర్ ను స్థానికులు కూడా సందర్శించలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. లడక్ గానీ, చుట్టు పక్కల గ్రామాల వారు గానీ సియాచిన్ ప్రాంతాన్ని సందర్శించలేదు. కారణం- ఆర్మీ. రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంది సైన్యం. సాధారణ ప్రజలకు కూడా ఇక్కడికి రాకపోకలు కల్పించే అవకాశం ఇవ్వలేదు. సైన్యానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి ఎంపిక చేసిన కొందరు కూలీలు, ఆర్మీ సన్నాహకాలను కవర్ చేయడానికి కొందరు జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇక ఎవ్వరైనా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.

# నీటుగా.. స్వర్గానికి దీటుగా!

**చిందరవందరగా ఉన్న గది, డెస్క్, ఆఫీస్.. మనసునూ చిందరవందర చేస్తాయి అంటున్నారు భారతదేశపు మొట్టమొదటి కాన్‌మరీ సర్టిఫైడ్ మాస్టర్ కన్సల్టెంట్ గాయత్రి గాంధీ. ఇంటిని, ఇంటితోపాటు జీవితాన్ని తీర్చిదిద్దుకునే పాశ్చాత్య కళ పేరే.. కాన్‌మరీ. 'ఇష్టమైన పనిని వృత్తిగా ఎంచుకుంటే కష్టపడాల్సిన పనే ఉండదు' అని చెబుతారామె. గాయత్రి జీవన విధానమూ ఇదే. గాయత్రి సకలకళా వల్లభురాలు. జైపూర్‌లో పుట్టిపెరిగారు. మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ చేశారు. థియేటర్ ఆర్ట్స్‌లో నైపుణ్యం ఉంది. ఫిల్మ్ ఎడిటింగ్ మెలకువలు తెలుసు. డిస్కవరీ చానల్‌లో కీలక హోదాలో పనిచేశారు. ఇవేవీ ఆమెకు పెద్దగా సంతృప్తిని ఇవ్వలేదు.**



ఇంటిని, ఆఫీసును, డెస్కును.. ప్రతి వస్తువును, ప్రతి అరను పొందికగా సర్దుకోవడం ఎలాగో చాలామందికి తెలియదు. కొని పడేయడమే వాళ్లకు ఎరుక. దీంతో అప్పటికే కొన్నవి, ఇప్పుడు కొన్నవి, ఎవరో ఇచ్చినవి, ఎవరికోసమో తెచ్చినవి, పాతబడినవి, చిరుగులు పడినవి, శిథిలమైనవి, చెదపురుగుల పాలైనవి, దుమ్ములో మునిగి తేలుతున్నవి, ధూళిలో స్నానం చేస్తున్నవి.. ఇలా రకరకాల పుస్తకాలు, బట్టలు, సామాన్లు గదినంతా ఆక్రమిస్తాయి.

మనం పడుకునేచోటు, కూర్చునేచోటు, పని చేసుకునేచోటు.. ఎంత శుభ్రంగా ఉంటే మనసుకు అంత హాయి. కాబట్టే, 'చక్కగా సర్దిన ఇల్లు స్వర్గంతో సమానం' అంటారు గాయత్రి. ఉదాహరణకు.. లక్షలు పోసి నెక్లెస్ కొంటారు. ఏదో ఫంక్షన్‌లో అలంకరించుకోవాలని అనుకుంటారు. సమయానికి దొరకదు. ఒకవైపు ముహూర్తం మించిపోతూ ఉంటుంది. మరోవైపు ఎవరైనా దొంగిలించారా అనే భయం. దీంతో బీపీ పెరుగుతుంది. జీవిత భాగస్వామి మీద అరిచేస్తారు. ఆ తొందర్లో విలువైన గాజు పాత్ర చేజారి ముక్కలు అవుతుంది. మొత్తానికి నెక్లెస్ దొరికినా..

ఆరోగ్యం దెబ్బతింటుంది, బంధాలకు బీటలుపడతాయి. చక్కగా సర్దుకోవడం తెలిసి ఉంటే.. ఎక్కడ ఉండాల్సిన నెక్లెస్ అక్కడే ఉండేది కదా! ఇటీవల ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో గాయత్రి గాంధీ 'లెట్స్ స్పార్క్ జాయ్' పేరుతో ఓ సెషన్ నిర్వహించారు. అపరిశుభ్రత ఉన్నచోట నెగెటివ్ శక్తి (భారతీయత ప్రకారం.. అలక్ష్మి) తిష్టవేస్తుంది. శుభ్రంగా, చక్కగా సర్దిన ఇల్లు సాక్షాత్తు లక్ష్మీ నివాసమే. గాయత్రి అభి ప్రాయమూ ఇదే. 'అవసరం లేనివి వదిలించుకుని, అవసరమైనవి దాచుకోండి'.. అనేది కాన్‌మరీ మూల సూత్రం. ఈ జపనీస్ కాన్‌మరీ కళపై గాయత్రి అంతర్జాతీయ నిపుణుల దగ్గర శిక్షణ పొందారు. కార్పొరేట్ కంపెనీలకు, కుబేర కుటుంబాలకు సలహాదారుగానూ ఉన్నారు.

# ఆ నొప్పి ఎందుకు?



నమస్తే డాక్టర్. నా వయసు 41 సంవత్సరాలు. ఇద్దరు పిల్లలు. ఇటీవల నెలసరి ముందు రోజుల్లో రొమ్ములు విపరీతంగా నొప్పి చేస్తున్నాయి. నడిచినా, ఏదైనా తగిలినా తట్టుకోలేకపోతున్నా. రాత్రిపూట కూడా బ్రా వేసుకుని పడుకోవాల్సి వస్తున్నది. నా సమస్య ఏమిటి? ఎందుకిలా జరుగుతున్నది?

నెలసరికి ముందు వక్షోజాల్లో నొప్పి, రొమ్ములు బరువు చేయడంలాంటి సమస్య చాలా మందిలో కనిపిస్తుంది. దీన్ని 'ప్రీ మెన్‌స్ట్రువల్ మాస్టా ల్జియా'గా పిలుస్తారు. ఒక వయసు వచ్చాక అండం విడుదల సమయంలో వెలువడే ప్రొజెస్టిరాన్ హార్మోన్ ఈ నొప్పికి కారణం. ముప్పైలు దాటిన స్త్రీలలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. శరీర తత్వాన్ని బట్టి కొందరిలో నెలసరికి ముందు, మరికొందరిలో తర్వాత, ఇంకొందరిలో రెండు నెలసరుల మధ్య ఈ నొప్పి ఉంటుంది. అయితే ఇది క్యాన్సర్ వ్యాధికి గుర్తేం కాదు. పెద్దగా భయపడనక్కర్లేదు. నొప్పి మరీ ఎక్కువైతే గైనకాలజిస్టును సంప్రదించండి. నలభైలలో ఉన్నారు కాబట్టి, సోనోమామోగ్రామ్ పరీక్ష చేయించుకుంటే ఇంకా మంచిది.

**డాక్టర్ పి. బాలాంబ**
**సీనియర్ గైనకాలజిస్ట్**

# గ్లామర్‌కు.. కృత్రిమ గ్రామర్!

కొందరిది జిడ్డు చర్మం. కొన్ని మొహాలకు బ్లాక్‌స్పాట్స్.అన్నీ బావుంటే సిన్ ఎలర్జీ.వందలాది సమస్యలు. వేలాది సౌందర్య ఉత్పత్తులు. ఆకర్షణీయమైన ప్యాకింగ్,ఊదరగొట్టే మార్కెటింగ్, సెలెబ్రిటీ ఎండార్స్‌మెంట్. దీంతో ఎంపిక ఓ సమస్యగా మారుతున్నది. కొన్నిసార్లు ప్రాణాంతకమూ అవుతున్నది. కృత్రిమ మేధ వంటి ఆధునికటెక్నాలజీతో ఈ సమస్యకు పరిష్కారం కనిపెట్టారు 'అన్‌స్వీటెన్డ్ బ్యూటీ' కో–ఫౌండర్ వైష్ణవీ రెడ్డి. అందం కంటే ఆరోగ్యకరమైన చర్మమే చాలా ముఖ్యమని భావిస్తారు వైష్ణవీ రెడ్డి. తను హైదరాబాద్‌లో పుట్టి పెరిగారు. యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో విద్యాభ్యాసం తర్వాత.. డేటా, బిజినెస్ ఎనలిటిక్స్‌కు సంబంధించిన సంస్థల్లో ఉద్యోగం చేశారు. మంచి జీతం. మంచి హోదా. మూడేళ్ల తర్వాత హైదరాబాద్‌లోని ఐఎస్‌బీలో అవకాశం వచ్చింది.. అప్పటికే స్టార్టప్ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్, ఉద్యోగాలు చేసిన అనుభవం ఉంది తనకు. కాబట్టే, అకడితో ఆగిపోలేదు. అంత్రప్రెన్యూర్‌షిప్‌కే ప్రాధాన్యం ఇచ్చారు. అప్పుడే, సౌందర్య సాధనాల గురించి అచ్చంగా తనలానే ఆలోచించే ఆర్తీ రేణు తారసపడ్డారు. ఐఎస్‌బీ ఆవరణలో మొదలైన స్నేహం.. బ్యూటీకేర్ టెక్ ప్లాట్‌ఫాం రూపకల్పన దిశగా ఆ ఇద్దరితో అడుగులు వేయించింది.

**వినూత్న వేదిక :** బ్యూటీకేర్ వ్యాపారం ఊహించని స్థాయికి చేరింది. దేశీయంగా 28 వేల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. వచ్చే రెండేళ్లలో మారెట్ రెండింతలు పెరిగి 40 బిలియన్ డాలర్లకు చేరడం ఖాయం. దీనికితోడు అంతర్జాతీయ బ్రాండ్లు చొచ్చుకొస్తున్నాయి. ఆ అపరిమిత అవకాశాలే.. ఆ ఇద్దరినీ ఏఐ ఆధారిత బ్యూటీకేర్ టెక్ సంస్థ 'అన్‌స్వీటెన్డ్ బ్యూటీ' నెలకొల్పేలా చేసింది. 2020లో మొదలైన స్టార్టప్ జర్నీ.. ప్రస్తుతం దేశీయంగా 50వేల మందికి సౌందర్య సాధనాల పట్ల సమాచారాన్ని అందిస్తున్నది. మరో ఆరు నెలలలో లక్ష మందికి చేరువకానుంది. అందరిలా క్రీమ్‌లు, లోషన్‌లు తయారు చేయడమో, డెర్మటాలజీ సేవలు అందించడమో కాకుండా.. సౌందర్య సాధనాలను టెక్నాలజీ ఆధారంగా ఎంపిక చేసుకునే వినూత్న వేదికను ఆవిష్కరించారు. ఏ రకం చర్మానికి ఎలాంటి క్రీమ్స్ వినియోగించాలి? మన్నికైన ఉత్పత్తులను ఎంచుకోవడం ఎలా? వాటి పనితీరుకు కొలమానం ఏమిటి? దుష్ప్రభావాలు ఏమైనా ఉన్నాయా? .. తదితర సందేహాలకు సమాధానాలు అందించే వేదికను సిద్ధం చేశారు. డేటా ఎనలిటిక్స్‌తోనే ఇదంతా సాధ్యం అవుతున్నది.

**ఎలా పనిచేస్తుందంటే...** కృత్రిమ మేధ ఆధారిత టెక్నాలజీతో పనిచేసే.. ద్వారా చర్మ లక్షణాలు, ఆరోగ్య వివరాలు, పేరు, వయసు, దీర్ఘకాలిక రుగ్మతలు తదితర వివరాలను ముందుగా నమోదు చేసుకోవాలి. అకడే, తాము వాడాలనుకుంటున్న ఉత్పత్తులను పేరొనాలి. ఆ వివరాలను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా విశ్లేషించి.. అందుబాటులో ఉన్న అత్యుత్తమమైన ఉత్పత్తులు, వాటి ధరలతోపాటు సమగ్ర



సమాచారాన్ని బ్యూటీకేర్ టెక్ ప్లాట్‌ఫామ్ 'అన్‌స్వీటెన్డ్..' మన ముందు ఉంచుతుంది. దీనివల్ల వాణిజ్య ప్రకటనల వలలో పడిపోయే ప్రమాదం ఉండదు. పారితోషికాల కోసం వీడియోలు, ఫొటోలు షేర్ చేసే ఇన్‌ఫ్లుయెన్సర్ల బెడద తప్పుతుంది. ఎంపిక శాస్త్రీయంగా, సులభంగా ఉంటుంది. డబ్బు వృథాను అరికట్టవచ్చు. దుష్ఫలితాలను దూరంగా ఉంచవచ్చు. చర్మ సౌందర్యానికి సంబంధించి నిపుణుల సలహాలు కూడా పొందవచ్చు. గర్భిణుల విషయంలో మరింత జాగ్రత్తగా సూచనలు ఇస్తారు. స్థానిక వాతావరణ పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుం టారు. అదనంగా కస్టమర్స్ రేటింగ్ ఉంటుంది. విదేశీ పెట్టుబడులు'అన్‌స్వీటెన్డ్ బ్యూటీ' ప్రారంభించిన రెండేళ్లలోనే విదేశీ పెట్టుబడులను సైతం ఆకర్షించింది. ఓ సింగపూర్ సంస్థ 5 లక్షల డాలర్లు పెట్టుబడి పెట్టింది. ఇప్పటివరకు సిన్‌కేర్ సేవలను మాత్రమే అందిస్తున్నా.. హెయిర్, బాడీ కేర్, వెల్‌నెస్, సప్లిమెంట్స్‌కు పెరుగుతున్న ఆదరణ కారణంగా ఆ వైపుగానూ అడుగులు పడుతున్నాయి. మెట్రో నగరాలతోపాటు ఓ మోస్తరు పట్టణాలకూ చేరువ కావాలన్నది తక్షణ ప్రణాళిక. రెండేళ్లలో మరింత దూకుడుగా అడుగులు వేస్తామని వైష్ణవి వివరించారు. ఈ వేదిక నైతికతతో కూడిన వ్యాపారానికి ప్రాధాన్యం ఇస్తుంది. జంతువులపై పరీక్షించిన ఉత్పత్తులకు ఇక్కడ చోటు ఉండదు. హానికర రసాయనాల మోతాదు ఎక్కువైనా సిఫారసు చేయదు.

**స్టార్టప్స్‌కుహైదరాబాద్ బెస్ట్...** 'బెంగళూరు తరహా ఇండస్ట్రీ ఎకో సిస్టం ఒక్క హైదరాబాద్‌లోనే ఉంది. ఎన్నో భారతీయ కంపెనీలు, అంతర్జాతీయ దిగ్గజాలు ఈ నగరం వేదికగా కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. టీ హబ్, వీ హబ్ వంటి వేదికలు స్టార్టప్ కల్చర్ పెరిగేందుకు కృషి చేస్తున్నాయి. అదేవిధంగా బ్యూటీ కేర్ రంగంలోనూ హైదరాబాద్ వృద్ధి చెందుతున్నది. అందుకే హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను విస్తరిస్తున్నాం.

ప్రతి సవాలూ మనకు ఒక అవకాశమే అని నమ్ముతాన్నేను. అందుకే, అంత్రప్రెన్యూర్‌షిప్ జర్నీలోని ప్రతి మజిలీ నాకు ఆనందాన్ని ఇస్తున్నది' అంటారు వైష్ణవీ రెడ్డి.

# వావ్.. లాభాల చాకిరేవ్



చాకిరేవులో బట్టలు ఉతికితే మురికి వదులుతుందేమో కానీ, పెద్దగా కాసులు రాలవు. తమ దగ్గర ఫ్రాంచైజీ తీసుకుంటే జీవితం కొత్త బట్టల్లా మెరిసిపోవడం ఖాయమని భరోసా ఇస్తున్నారు గుంజన్ తనేజా. 'ఫ్రాంచైజీలంటే బట్టల కొట్లు, కాఫీ షాపులు, ఎలక్ట్రానిక్ దుకాణాలు మాత్రమే అనుకునేరు. బట్టలు ఉతికేందుకూ ఫ్రాంచైజీ ఉంది. మీరే తీసుకోండి. లాండ్రీ బిజినెస్‌లో అడుగుపెట్టండి' అంటున్నారు తనేజా. ఈ అమ్మాయి స్థాపించిన 'యూక్లీన్ లాండ్రీ సర్వీస్'కు ఇప్పటికే బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. ఆతిథ్యరంగంలో అపార అనుభవం ఉన్న అర్ణబ్ సిన్హాతో కలిసి ఈ ప్రయోగం చేశారు తనేజా. యూక్లీన్ మొదలుపెట్టే నాటికి ఈ తరహా ఫ్రాంచైజీ మోడల్ లాండ్రీ బిజినెస్ దేశంలోనే లేదు. కాబట్టే బాలీవుడ్ స్టార్స్ సోహా అలీ ఖాన్, కునాల్ ఖేము యూక్లీన్‌లో పెట్టుబడులు పెట్టారు. టెక్నాలజీ సాయంతో బట్టలు ఉతకడం, సోషల్ మీడియాలో ప్రచారం, పర్యావరణహితమైన పద్ధతులు.. వినియోగదారులను భలేగా ఆకట్టుకున్నాయి. ఇప్పటికే యూక్లీన్ ఫ్రాంచైజీలు నేపాల్, బంగ్లాదేశ్‌లలో ఓ ఉతుకు ఉతుకుతున్నాయి! మరిన్ని దేశాల్లో వ్యాపారాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు తనేజా.

# అందంగా కనిపించాలా? ఈ తప్పులు అస్సలే చేయవద్దు, అవేంటంటే..

చర్మ సంరక్షణ పద్ధతులు ఒక్కొక్కరివి ఒక్కోలా ఉంటాయి. అందరి లక్ష్యం అందంగా కనిపించడమే. ముఖ చర్మం అందంగా, కాంతివంతంగా, మెరిసేలా కనిపించాలని, పొడిబారకుండా, మచ్చల్లేని ముఖం కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అందుకోసం పాటించే పద్ధతుల్లో తేడాలు ఉండొచ్చు. స్కిన్‌కేర్ రొటీన్‌కు సంబంధించి అపోహలు చాలానే ఉన్నాయి. వాటిని చాలా మంది నిజమనే నమ్ముతుంటారు. ఆ అపోహలు ఏంటి, అసలు నిజాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

సెక్స్ సమయంలో వచ్చే సమస్యలివే, వాటిని ఎలా నివారించాలంటే?

యాంటీ ఏజింగ్ ప్రొడక్ట్స్: యాంటీ ఏజింగ్ ప్రొడక్ట్స్ మార్కెట్‌లో చాలానే ఉన్నాయి. వాటి ఉద్దేశం వయస్సు మీద పడుతున్న కొద్దీ చర్మం మారుతూ వస్తుంది. అలా అవ్వకుండా నిత్య యవ్వనంలా ఉంచుతుందని యాడ్స్, ప్రమోషన్స్ చేస్తూ ఆ ఉత్పత్తులను అమ్ముతుంటారు. అయితే ఈ క్రీముల వల్ల పెద్దగా ఫలితం ఉండదని అంటారు నిపుణులు. చర్మ వయస్సును ఏ ప్రొడక్ట్స్ కూడా తగ్గించలేవని చెబుతున్నారు. అయితే చర్మ సమస్యలు తగ్గించడానికి మార్కెట్ లో ఉన్న పలు ప్రొడక్ట్స్ పని చేస్తాయని చెబుతున్నారు. మొటిమలు, చర్మం పొడిబారడం, నల్ల మచ్చలు, కళ్ల కింద డార్క్ సర్కిల్స్ లాంటి వాటి కోసం మార్కెట్ లో చాలానే ఉత్పత్తులు ఉన్నాయి. అవన్నీ బాగానే పని చేస్తాయి. అయితే వయస్సు పెరిగే కొద్దీ చర్మంపై వచ్చే ముడతలు, ఫైన్ లైన్స్, స్మైల్ లైన్స్ ను పూర్తిగా తొలగించడం ఏ ఉత్పత్తుల వల్ల అవ్వదని స్పష్టం చేస్తున్నారు.

లగ్జరీ బ్రాండ్ లు ఉపయోగించే మార్కెటింగ్ జిమ్మిక్ ఇది. మంచి ఫలితాలు రావాలంటే ఖరీదైన ఉత్పత్తులే వాడాలని చెబుతూ వారి ప్రొడక్ట్స్ అమ్ముకుంటారు. ఇక్కడ దాని ఖరీదు, బ్రాండ్ ముఖ్యం కానే కాదు. ఏదైనా చర్మ సంబంధిత ప్రొడక్ట్ లో చూడాల్సింది.. అందులో వాడిన పదార్థాలు, ఎంత మొత్తంలా వాడారు, అవి మన సమస్యను పరిష్కరిస్తాయా అనేది మాత్రమే చూడాలి. అందమైన, మెరిసిపోయే చర్మం కావాలంటే ఖరీదైన ఉత్పత్తులు కొనాల్సిందే అనేది అపోహ మాత్రమే. అన్ని చిట్కాలు అందరికీ పనిచేయవు: సౌందర్య చిట్కాలు చాలా మందే ఇస్తుంటారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే ఇలాంటి బ్యూటీ టిప్స్ ఇచ్చే ఇన్‌ఫ్లుయెన్సర్లు చాలా మందే ఉంటారు. ఈ చిట్కాలు కొంత వరకు పని చేసినా.. ప్రతి ఒక్కరికీ పని చేస్తాయన్న గ్యారెంటీ ఏమీ లేదు. ఏడాదిలో పొడవైన రోజు జూన్ 21.. ఈ రోజు ఎందుకంత ప్రత్యేకమో తెలుసా? ఒక్కొక్కరి చర్మ తత్వం ఒక్కోలా ఉంటుంది. ప్రతి ఒక్కరి చర్మ రకం భిన్నంగా ఉంటుంది. అందుకే ఒకరి చిట్కాలు మరొకరికి పని చేయకపోవచ్చు. అలాంటప్పుడు సమస్య ఏమిటో తెలుసుకుని ప్రయోగాలు చేసి ఎవరి చర్మానికి సరిపోయే చిట్కాలు వారే తయారు చేసుకోవడం ఉత్తమం.



**మొటిమలను నలిపేయడం:** చాలా మందికి మొటిమలు అంటే చిరాకు. ముఖంపై మొటిమలు వస్తే చాలా ఇబ్బంది పడిపోతుంటారు. కొందరేమో వాటిని నలిపేసి చీము బయటకు తీస్తుంటారు. కానీ ఇలా చేయడం ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. మొటిమలు చిదిమేయడం వల్ల ఇన్ఫెక్షన్లకు, మరిన్ని మొటిమలకు దారితీయవచ్చు. ఇలా చేయకుండా వైద్యులు సూచించే క్రీములు, జెల్స్ వాడటం మంచి పద్ధతిల. అలాగే తరచూ మంచి నీటితో ముఖాన్ని కడుగుతూ ఉండటం వల్ల మొటిమలను నియంత్రించవచ్చు. సన్‌స్క్రీన్ పెద్దగా అవసరం లేదు!: చర్మ సంరక్షణ ఉత్పత్తులు కోసం చాలా రకాల క్రీములు, జెల్ లు వాడుతుంటారు. కానీ సన్‌స్క్రీన్ కొనడానికి మాత్రం మనసు రాదు. అయితే ఎండ నుండి, సూర్యకిరణాల నుండి చర్మాన్ని సన్‌స్క్రీన్ రక్షిస్తుంది. సూర్య కిరణాల వల్ల చర్మం అందం కోల్పోతుంది. ఎండ వేడిమికి చర్మం పొడిబారుతుంది. దీని వల్ల ఇతర సమస్యలు కూడా రావొచ్చు. అలాగే ఎక్కువ సేపు ఎండకు బహిర్గతం కావడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉంది. అందుకే ఇంట్లో నుండి బయటకు వెళ్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవడం మర్చిపోవద్దు.

## ఈ 5 నగరాలను ఓసారి లుక్కేయండి..

# వీలైతే వెళ్లి చూడండి..!













ఎప్పుడూ చూసే పర్యాటక ప్రదేశాలు కాకుండా ఈసారి ప్రపంచంలోని కొన్ని అద్భుతమైన నగరాల గురించి తెలుసుకుందాం. అవెలా ఉంటాయి. వాటి ప్రత్యేకలతేంటి చూద్దాం.

ప్రపంచంలో ఎన్నో అందమైన నగరాలు ఉన్నాయి. నిత్యం వివిధ దేశాల నుండి పర్యాటకులను రారమ్మని ఆహ్వానిస్తుంటాయి. దీంతో చాలా మంది ట్రావెలర్లు ఆయా ప్రదేశాలకు వెళ్లి అక్కడి అనుభూతులను మనసారా ఆస్వాదిస్తారు. అలాంటి నగరాల్లో కొన్ని చాలా ప్రత్యేకమైనవి కూడా ఉంటాయి. అందులో ఈ 5 నగరాలు సైతం ప్రపంచ టూరిస్టుల మనసు గెలుచుకున్నాయి. కొద్ది రోజులు అక్కడ ఉండి స్థానిక సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకొని వారు ప్రత్యేక అనుభూతికి గురయ్యారు. మీరు కూడా అలాంటి ప్రత్యేకమైన నగరాలేవో.. అక్కడున్న విశేషాలేంటో తెలుసుకోవాలనుకుంటే ఈ సమాచారం మీకోం. (%ఖ్రాష్ట్రశీ జతీవఎఱ: ఖఅంజూశ్రీఖంష్ట్ర)

%సరాజేవో, బోస్నియా..

సరాజేవో, బోస్నియా.. బోస్నియాలోని సరాజేవో ప్రపంచంలోని అందమైన నగరాల్లో ఒకటి. నగరం చుట్టూ ప్రకృతి దృశ్యాలు కనువిందు చేస్తాయి. అలాగే ఈ నగరంలో గత కాలానికి చెందిన చేదు జ్ఞాపకాలు కూడా కనిపిస్తుంటాయి. అయితే, ఇప్పుడు ఈ సరాజేవో భిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా మారింది. దీంతో ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారు. అక్కడ చర్చిలు, మసీదులు, ప్రార్థనా మందిరాలు దాదాపు ఒకదాని పక్కన మరొకటి కనిపించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అందుకే ఈ నగరాన్ని "యూరోపియన్ జెరూసలేం" అని పిలుస్తారు.

ఏథెన్స్, గ్రీస్..

ప్రపంచంలోని అతి పురాతన నగరాల్లో ఒకటి గ్రీస్‌లోని ఏథెన్స్. ఇదో అద్భుతమైన, చారిత్రకమైన నగరం. ఇప్పటికీ అక్కడ అనేక చారిత్రక అవశేషాలు కనిపిస్తుండటం విశేషం. అలాగే అక్కడి పార్కులు, బీచ్‌లు, అద్భుతమైన నిర్మాణాలు, సుందరమైన ప్రదేశాలు పర్యాటకులను మైమరపిస్తుంటాయి. రెండు దశాబ్దాలుగా అక్కడి మౌలిక సదుపాయాలు కూడా మెరుగుపడటంతో టూరిజం రంగంలోనూ మంచి గుర్తింపు సాధించింది. దీంతో ఈ చారిత్రక నగరాన్ని ఒక్కసారైనా చూసితీరాల్సిందే.

బాన్స్కో, బల్గేరియా..

బల్గేరియాలోని బాన్స్కో అనే నగరం అత్యంత అందమైనదని చెప్పొచ్చు. ఇది పిరిన్ నేషనల్ పార్క్‌లో భాగమైన పిరిన్ హిమాలయ పర్వతాల దిగువన ఉండే అద్భుతమైన పర్యాటక ప్రదేశం. ఇక్కడ ఉండే టోడోర్కా శిఖరం అనేక కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడికి వచ్చే పర్యాటకులు మంచు అందాల్లో తడిసిముద్దవుతారు. స్కీయింగ్, స్నోబోర్డ్ వంటి సాహస క్రీడలు ఆస్వాదించేవారికి ఇదో స్వర్గధామం అని చెప్పొచ్చు. అలాగే పిరిన్ నేషనల్ పార్క్‌లోని క్రాగీ ఆల్పైన్ చెట్ల అందాలు, సమీపంలో అండే హిమనీ సరస్సులు, ఎత్తైన పర్వత శిఖరాలు ఎవరికైనా తప్పక నచ్చుతాయి.

టోక్యో, జపాన్..

జపాన్‌లోని టోక్యో ప్రపంచంలోనే అద్భుతమైన ఎలక్ట్రానిక్ సిటీ అని చెప్పొచ్చు. అక్కడ రాత్రివేళ ఏ మూలకెళ్లినా కళ్లు జిగేల్ మనే విద్యుద్దీపాల అందాలే కనువిందు చేస్తాయి. ముఖ్యంగా టోక్యోలో చూడాల్సిన వాటిల్లో స్కై ట్రీ, షిబుయా క్రాసింగ్, సకురా ట్రీ లైన్డ్ స్ట్రీట్స్ తప్పక ఉంటాయి. అలాగే అక్కడి అందమైన పార్కులు, ఆలయాలు, సంస్కృతి సంప్రదాయాలు కూడా తప్పక ఆస్వాదించాల్సినవే. అలాగే ముందుగా చెప్పినట్లు ఈ నగరంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్‌కైనా దొరుకుతాయి.

మెర్‌జౌగా, మొరాక్కో..

మొరాక్కోలోని మెర్‌జౌగా అనేది అద్భుతమైన ఎడారి ప్రాంతం. ఇక్కడికి చాలా మంది పర్యాటకులు వచ్చి సేద తీరుతుంటారు. ఇది సహారా ఎడారికి ప్రధాన ద్వారం అని కూడా చెప్పొచ్చు. అలాగే ఇక్కడ తప్పక సందర్శించాల్సిన వాటిల్లో ఎర్గ్ చెబ్బీ ప్రధానమైన ఎడారి ప్రాంతం. అక్కడ పర్యాటకులు వివిధ రకాల కార్యకాలపాలను ఆస్వాదిస్తారు. సాండ్ డ్యూన్స్‌లో ట్రెక్కింగ్, క్యాంపింగ్, హైకింగ్, సఫారీ రైడ్లు ఆస్వాదిస్తుంటారు. దీంతో ఇది కేవలం అందమైన ప్రదేశంగానే కాకుండా మంచి సాహసయాత్రగానూ మిగిలిపోతుంది.

## హాలీ డే ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా?

# వీసా లేకుండానే ఈ దేశాలు చుట్టేయండి

హాలీ డేస్ అనగానే చాలామంది టూర్స్ ప్లాన్ చేస్తుంటారు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి సరదాగా హాలీ డే ట్రిప్ వేస్తుంటారు. ఒక్కో ఏడాది ఒక్కో ప్రాంతానికి వెళ్తూ ఎంజాయ్ చేస్తుంటారు.

కొంతమందికి అయితే భారత్‌తో పాటు విదేశాల్లోని ప్రాంతాలను కూడా తిరిగి రావాలని కొంతమందికి కోరిక ఉంటుంది. కానీ విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు, వీసా కావాలి.. దీనికి చాలా తతంగం ఉంటుందనే ఆలోచనతో చాలామంది వెనక్కి తగ్గుతుంటారు. చూసిన ప్లేస్‌లు అయినా సరే మళ్లీ మళ్లీ వెళ్లొస్తుంటారు. కానీ వీసాతో పని లేకుండా స్వేచ్ఛగా తిరిగి రావడానికి కొన్ని దేశాలు భారతీయులను ఆహ్వానిస్తున్నాయని తెలుసా! మన వాళ్లకు ఆయా దేశాలే ఈ వీసాలు, వీసా ఆన్ అరైవల్ ఏర్పాటు చేస్తున్నాయి. మరి ఆ దేశాలేంటో ఒకసారి చూద్దామా..

**మాల్దీవులు**

హాలీ డేస్‌లో రిలాక్సేషన్‌కు మాల్దీవులు చక్కటి ప్లేస్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా హనీమూన్‌కు వెళ్లే కొత్త జంటలకు ఇది చాలా ఫేమస్. టూరిస్టులు చూసేందుకు, ఎంజాయ్ చేసేందుకు ఇక్కడ చాలా ప్రదేశాలు ఉంటాయి. ఎన్నో అడ్వెంచరస్ గేమ్స్ కూడా ఆడేందుకు అవకాశం ఉంటుంది. అందుకే కాస్త ఖర్చయినా సరే చాలామంది మాల్దీవులను ప్రిఫర్ చేస్తుంటారు. అయితే మాల్దీవులకు వెళ్లాలంటే వీసా ఉండాలని చాలామంది అనుకుంటుంటారు. కానీ అక్కర్లేదు. భారతీయుల కోసం అక్కడి ప్రభుత్వం వీసా ఆన్ అరైవల్ సమకూరుస్తోంది. ఈ విధానం ప్రకారం ఎలాంటి ఛార్జీలు లేకుండానే వీసాలను పొందవచ్చు. 30 రోజుల నుంచి 90 రోజుల కాలపరిమితితో ఈ వీసా పొందవచ్చు.

**బ్యాంకాక్ ( థాయిలాండ్ )**

వెకేషన్ అనగానే చాలామంది నోట వినిపించే పేరు థాయిలాండ్. కుర్రకారు నుంచి పెద్దవాళ్ల దాకా ఒక్కసారైనా బ్యాంకాక్ వెళ్లి ఎంజాయ్ చేసి రావాలని అనుకుంటుంటారు. థాయిలాండ్‌లో ఒక్క బ్యాంకాక్ మాత్రమే కాదు.. క్రిబి, ఫుకెట్, ఫిఫి దీవులు కూడా పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తుంటాయి. ఇక్కడికి హాలీ డే ట్రిప్ వెళ్లాలని అనుకుంటే ఎలాంటి వీసా అక్కర్లేదు. థాయిలాండ్ వెళ్లిన తర్వాత కేవలం 35 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా తీసుకోవచ్చు. ఈ వీసాతో 15 రోజుల పాటు థాయిలాండ్‌లోని అన్ని దీవులు తిరిగేసి రావొచ్చు.

**ఇండోనేసియా**

అందమైన బీచ్‌లకు, నోరూరించే వంటకాలకు ఇండోనేసియా ఫేమస్ అని చెప్పొచ్చు. ఇక్కడి సముద్ర తీరంలో సేద తీరేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడికి వెళ్లాలంటే కూడా ముందుగా వీసా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇండోనేసియా వెళ్లిన తర్వాత దాదాపు 30 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా పొందవచ్చు. దీని కాలపరిమితి రెండు నెలలు ఉంటుంది.

**కాంబోడియా**

ప్రకృతి ప్రేమికులకు కాంబోడియా వీనుల విందును కలిగిస్తుంది. ఇక్కడ అడవులు, చెట్లతో పాటు పురాతన బౌద్ధ ఆలయాలు, కోటలు, బురుజులు విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడికి వెళ్లాలని అనుకుంటే ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించి ఈ- వీసా పొందవచ్చు. లేదా కాంబోడియా వెళ్లిన తర్వాత 30 రోజుల గడువుతో వీసా తీసుకోవచ్చు.

**శ్రీలంక**

భారత్‌కు దక్షిణ దిక్కున ఉన్న శ్రీలంక ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి విభిన్న వృక్ష జాతులు, దట్టమైన అడవులు, బీచ్‌లు ఈ ప్రాంతానికి పేరు తీసుకొస్తున్నాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్ పద్ధతిలో శ్రీలంకకు అనుమతిస్తారు. ఆన్‌లైన్‌లో దాదాపు 30 డాలర్లు చెల్లించడం ద్వారా ఈ వీసాను పొంది.. నెల రోజుల పాటు శ్రీలంకలో తిరిగి రావొచ్చు.

**నేపాల్**

హిమాలయాలలో ఉన్న నేపాల్ ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి లేక్ టేబుల్ ల్యాండ్ పర్యాటకుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుంది. ఈ దేశానికి వెళ్లాలంటే పాస్‌పోర్టు కూడా అవసరం లేదు. ఏదైనా గుర్తింపు పత్రం చూపిస్తే సరిపోతుంది. భారతీయులకు ఎలాంటి షరతులు విధించరు.

**భూటాన్**

ఈ దేశం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుంది. కలుషితం కాని ప్రకృతి సౌందర్యాన్ని ఇక్కడ చూడవచ్చు. ఇక్కడి కట్టు, బొట్టు అన్నీ ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. ఇక్కడకు వెళ్లాలంటే వీసా అక్కర్లేదు. గడువు కూడా లేదు.

**మారిషస్**



వాటర్‌ఫాల్స్, దట్టమైన అడవులు, బ్ల్యూ బే మెరీనా పార్క్, పీటర్ బోత్ కొండలు, నేచర్ పార్క్ చూడదగిన ప్రదేశాలు. ఈ దేశంలో వీసా లేకుండా 90 రోజులు ఉండవచ్చు.

**వియత్నాం**

చారిత్రక ప్రదేశాలు, ఆలయాలు అంటే ఆసక్తి ఉన్నవాళ్లు వెళ్లేందుకు వియత్నాం చక్కటి ప్రదేశం. భారత్ నుంచి వచ్చే టూరిస్టుల కోసం ఇక్కడే తక్కువ ధరలో వీసాలను అందిస్తున్నారు. 30 రోజుల నుంచి 90 రోజుల వరకు బస చేసేందుకు వీలుగా ఇక్కడ వీసాలు పొందవచ్చు. దీనికోసం దాదాపు రూ.7800 చెల్లించాల్సి ఉంటుంది.

ఇవే కాదు ఇంకా చాలా దేశాలు వీసాలు లేకుండా భారతీయులను తమ దేశానికి ఆహ్వానిస్తున్నాయి. ఆయా దేశాలకు వెళ్లిన తర్వాత వీసాలు పొందే ఛాన్స్ ఇస్తున్నాయి. ఆ జాబితా కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

## ఎడిటోరియల్

# వక్ఫ్‌పై ఆగని న్యాయ, ప్రజా పోరాటాలు

దేశవ్యాప్తంగా వక్ఫ్ ఆస్తులపై వివాదం కొనసాగుతూనే ఉంది. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కోర్టులో తీవ్ర వాదోపవాదాల అనంతరం ధర్మాసనం ఇచ్చిన పాక్షిక 'స్టే'తో ముస్లింలలో కొంత ఉపశమనం, మరి కొంత నిరుత్సాహం కలిగించింది. తుది తీర్పు వెల్లడించే వరకు, ముస్లింలకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగించాలని ముస్లిం సంఘాలు, మత పెద్దలు నిర్ణయించారు. మరోవైపు మజ్లీస్ పార్టీని మరింతగా బలోపేతం చేస్తూ దేశవ్యాప్తంగా విస్తరించాలనుకుంటున్న ఆ పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీకి కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన వక్ఫ్ చట్టం ఓ అస్త్రంగా మారిందని చెప్పవచ్చు. దేశవ్యాప్తంగా ముస్లింలను జాగురుత పరుస్తూ, తమ వైపు తిప్పుకోవడానికి ఇదొక సదవకాశంగా, బలమైన ఆయుధంగా పరిణమించింది. వక్ఫ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయ చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలను ఎదుర్కోకుండా ముందుగానే జాగ్రత్త పడ్డారు.ఒకవైపు ముస్లిం పర్సనల్ లా బోర్డు ముందుండి న్యాయ పోరాటం చేస్తుండగా, అసద్ లోక్‌సభలో చట్టానికి వ్యతిరేకంగా గొంతెత్తడం, మరోవైపు మజ్లీస్ పార్టీ తో పోరాటాలు చేయిస్తూ ప్రజాక్షేత్రంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టే చర్యలకు దిగారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ 18న నాంపల్లి దారుస్సలాంలోని మజ్లీస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆవరణలో భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచీ జనాలు తరలి వచ్చారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు బ్యానర్‌పై ఈ బహిరంగ సభ నిర్వహించినా, ప్రాంగణం మాత్రం మజ్లీస్ పార్టీదే. జమాయితే ఉలేమా-ఇ-హింద్ వంటి సంస్థలు మద్దతు ప్రకటించగా, ఆమ్‌ఆద్మీ పార్టీ, సిపిఐ, డిఎంకె, జెడియు కూడా మద్దతు ప్రకటించాయి. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలనూ ఆహ్వానించగా, ఆ పార్టీ చోటా నాయకులను పంపించాయి.

ఇంకా నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌లోనూ మజ్లీస్ సభలు నిర్వహించింది. నెక్లెస్ రోడ్డులో క్యాండిల్ ర్యాలీ నిర్వహించింది. జిల్లా కేంద్రాల్లోనూ ఆందోళనలు కొనసాగించింది. నగరంలోని మాసాబ్ ట్యాంక్ వద్ద గల హాకీ స్టేడియంలో మహిళా సదస్సు నిర్వహించింది. ఇలా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్‌లోనూ అసద్ సభలు, సమావేశాలు నిర్వహించి వక్ఫ్ సవరణ చట్టంతో ముస్లిం సమాజానికి ఎదురవుతున్న నష్టం గురించి వివరించారు. మజ్లీస్ పార్టీ అనేగానే ఆ పార్టీ పాతనగరానికే పరిమితమనే భావన దేశవ్యాప్తంగా ఉంది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి అసద్ ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఇంకా ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లను కైవసం చేసుకుని తిరుగులేని పార్టీగా మనుగడ సాగిస్తున్నారు.

# నరమేధమే ఇజ్రాయెల్‌కు ఆమోదమా!



గాజాలో ఇజ్రాయెల్ దారుణ మారణహోమానికి అగ్రనాయకులే ఆజ్యం పోస్తున్నారని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి కమిషన్ మంగళవారం వెలువరించిన 72 పేజీల నివేదికలో అనేక వాస్తవాలు బయటపడ్డాయి. పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా చేయడమేకాక సామూహిక హత్యాకాండకు పాల్పడుతోందని నివేదిక స్పష్టం చేసింది. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత 1948లో ఐక్యరాజ్యసమితి జర్మనీలో హిట్లర్ ఊచకోతలను ప్రామాణికంగా తీసుకొని 'సామూహిక హత్యాకాండ' అంటే ఏమిటో నిర్వచించింది. దీనినే జీనోసైడ్ కన్వెన్షన్ (జాతి నిర్మూలన నివారణ సదస్సు)అని పిలుస్తారు. ఈ కన్వెన్షన్‌లో సూచించిన నిబంధనలు ప్రకారం సామూహిక మారణ కాండను తీవ్ర నేరంగా పరిగణిస్తారు. నాజీ జర్మనీలో హిట్లర్ 60 లక్షల మంది యూదులను గ్యాస్ ఛాంబర్‌లో పెట్టి ఊచకోత కోసిన మారణకాండ చరిత్రలో మరువరాని తీవ్ర విషాద ఘట్టం.అదే విధంగా ఇప్పుడు ఇజ్రాయెల్ 2023 అక్టోబర్ నుంచి ఇప్పటివరకు 1948 జీనోసైడ్ కన్వెన్షన్‌లోని అయిదు మారణకాండ చర్యల్లో నాలుగింటికి పాల్పడిందని ఐరాస కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ నివేదిక హమాస్ తయారు చేసిన అబద్ధాల పుట్టగా ఇజ్రాయెల్ కొట్టిపారేయడం మామూలే. కొన్ని వేల బతుకుల చితిమంటలతో ఓవైపు ఇజ్రాయెల్, మరోవైపు పరోక్షంగా అమెరికా చలి కాచుకుంటున్నాయి. ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు ట్రంప్ కనుసన్నల్లో మసలే అత్యంత సన్నిహితుడే. ట్రంప్ గట్టిగా తలంచుకుంటే ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపించగలరు. కానీ అలా ప్రయత్నించకుండా కొనసాగింప చేయడమే ట్రంప్ వ్యూహం. కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదన ప్రకారం ఇటీవల దోహా లో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు చర్చలు సాగించారు. ఈ చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడిందంటే ట్రంప్ ప్రతిపాదన బేఖాతరు చేసినట్టే. ఖతార్ తనకు ముఖ్యమైన మిత్రదేశమని దానిపై దుందుడుకుగా వ్యవహరించవద్దని ట్రంప్ హెచ్చరించడం కేవలం కంటితుడుపే. ఖతార్‌పై ఇజ్రాయెల్ గతవారం మెరుపుదాడులు చేసి హమాస్ ముఖ్య నేతలను హతమార్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల సంగతి ఖతార్‌కు తెలియకుండా అశ్వత్థామ హతః కుంజరః అన్నట్టు అమెరికా వ్యవహరించడం ఎవరికి తెలియనిది కాదు. తాము ముందుగానే సమాచారం ఖతార్‌కు అందించామని ట్రంప్ సన్నాయి నొక్కులు నొక్కడంలో చెప్పలేదనే సంగతి బయటపడింది. ఇజ్రాయెల్ దాడిపై ఆగ్రహంతో ఉన్న ఖతార్ పాలక వర్గాలను ఓదార్చడానికి ఇజ్రాయెల్ నుంచే అమెరికా రక్షణ మంత్రి మార్కొరూబియో వెళుండడం, అంతకు ముందు ఇజ్రాయెల్ నెతన్యాహుతో తానతందాన అంటూ హమాస్‌ను పూర్తిగా నిర్మూలించాల్సిందేనంటూ వంతపాడడం దేనికి సంకేతం ? హమాస్ చెరలో బందీలుగా ఉన్న మిగతా 48 మందిని విడిపించుకోడానికి హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడమే తమ లక్షమని ఇజ్రాయెల్ బాహాటంగా ప్రకటిస్తోంది.ఇజ్రాయెల్ యుద్ధాన్ని ముగించి వైదొలిగితే కాని తాము బందీలను విడిచిపెట్టేది లేదని హమాస్ కరాఖండీగా చెబుతోంది. కొండలు కొండలు ఢీకొని గొర్రె పిల్లలు చనిపోయినట్టు ఇరువర్గాల భీషణ ప్రతిజ్ఞలకు అభమూ శుభమూ తెలియని కొన్ని వేల మంది సామాన్య పౌరులు రాలిపోతున్నారు. వీరిలో ఎక్కువ శాతం మహిళలు, చిన్నారులే. పాలస్తీనా ఆరోగ్యశాఖ వివరాల ప్రకారం 2023 అక్టోబర్ 7 నుంచి 65 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో హమాస్‌కు చెందిన వారు ఎంతమంది ఉన్నారో తెలీదు. అక్టోబర్ 7 దాడులకు ముందునుంచే ఇజ్రాయెల్ పాలస్తీనాలోకి సరకులు అనుమతించకుండా అడ్డుకుంటోందని, హమాస్ దాడి తర్వాత జీవనాధార అవసరాలను కూడా నిలిపివేయడంతో గాజావాసుల జీవనం దుర్భరంగా మారిందని నివేదిక వెల్లడించింది.

హమాస్ నేతృత్వంలోని ఉగ్రవాదులు 2023 అక్టోబర్ 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై దాడులు చేయడంతో గాజాలో యుద్ధం మొదలైంది. దాదాపు 1200 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 251 మంది హమాస్ బందీలయ్యారు. ఖతార్ తదితర వర్గాల మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ సమయంలో చాలా మంది బందీలు విడుదలయ్యారు. ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల్లో 64,871 మంది పాలస్తీనియన్లు బలైపోయారు. మృతుల్లో సగానికి సగం మంది మహిళలు, చిన్నారులే అని వైద్యవర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు మంగళవారం ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడైన తరుణంలోనే మరోవైపు గాజాలో ఇజ్రాయెల్ బలగాలు నేరుగా భూతల దాడులకు దిగడంతో వేలాది మంది ప్రాణభయంతో పాలస్తీనాను విడిచిపెట్టి పారిపోతున్నారు. గాజాలో తాజాగా జరిగిన దాడుల్లో 34 మంది మృతి చెందారు.

గాజా సిటీలో దాదాపు మూడు వేల మంది హమాస్ ఉగ్రవాదులు ఉన్నారన్న అంచనాతో ప్రతి అంగుళం గాలిస్తున్నారు. ఇజ్రాయెల్ ఆపరేషన్‌కు ముందు గాజాలో దాదాపు 10 లక్షల మంది పాలస్తీనా వాసులు ఉండేవారు. ఇప్పటివరకు 3.5 లక్షల మంది నగరం విడిచి వెళ్లిపోయారని ఇజ్రాయెల్ సైన్యం చెబుతోంది. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం గత నెలలో 2.20 లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు ఉత్తర గాజా నుంచి తరలి వెళ్లినట్టు తేలింది. ఇదిలా ఉండగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80 వ వార్షికోత్సవ వేడుకల రెండో విడత ఉన్నత స్థాయి సమావేశాలు ఈనెల 23 నుంచి న్యూయార్క్‌లో ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా యూరప్ దేశాలు పాలస్తీనాను ఒక సర్వ స్వతంత్ర, సార్వభౌమాధికార దేశంగా గుర్తించనుండటం పాలస్తీనా ప్రజల అస్తిత్వానికి రక్షణ కల్పించడమే.

# నిరుద్యోగులతో ఎందుకీ చెలగాటం?




ఎన్నో దశాబ్దాలుగా ఈ ప్రాంత నిరుద్యోగుల ఆశలు అడియాశలు అయ్యాయి. చేసిన బలిదానాలకు అర్థం లేకుండాపోయింది. ప్రారంభించిన ఉద్యమాలు, ఆత్మార్పణలు అన్నీ వృథా ప్రయాసే అనే నిరాశలో, నిరుత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు ఒక రకమైన మానసిక సంఘర్షణ చేస్తున్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో దశాబ్దాలుగా ఉద్యోగాల కోసం ఈ ప్రాంత నిరుద్యోగులు తమకు జరుగుతున్న అన్యాయాలను ఎలుగెత్తి చాటారు. విసుగు చెంది ఇక స్వరాష్ట్రంలోనే తమ ఆకాంక్షలు నెరవేరుతాయని 1969 లో తొలి తెలంగాణ ఉద్యమం నడిపి విద్యార్థులు అమరులయ్యారు. ఆ తర్వాత కూడా ఈ ప్రాంత విద్యార్థి, నిరుద్యోగులకు నష్టం జరగడాన్ని తట్టుకోలేక మలిదశ తెలంగాణ ఉద్యమం లో 1200 మంది ఆత్మార్పణ చేసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను దేశానికి అర్థం అయ్యేలా చేశారు.ఇది చరిత్ర.. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 అయ్యాక కూడా నిరుద్యోగులు, విద్యార్థుల ఆకాంక్షలు ఆవిరై ఒకతరం భవిష్యత్ నాశనం అయింది. వేసిన ఉద్యోగ ప్రకటనలు అయితే కోర్టు మెట్లు ఎక్కడంతోనే మొదటి దఫా ప్రభుత్వం పనితనం అయింది. రెండో దఫా ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు లీకేజీలతో గడిచింది. దీనితో విసుగు చెందిన నిరుద్యోగ, విద్యార్థి యువకులు మొన్న జరిగిన ఎన్నికలలో నూతన ప్రభుత్వం కోసం గత ప్రభుత్వాన్ని తిరస్కరించారు. ప్రస్తుత ప్రభుత్వం గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా మొదటగా టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేశారు. ఇంకా టిఎస్‌పిఎస్‌సిలో ఖాళీగా వున్న ఉద్యోగాలను మొదటగా భర్తీ చేసిన తర్వాతే ఉద్యోగ ప్రకటనలు జారీ చేయాలని అనుకున్నారు. వేసే ఉద్యోగ ప్రకటనలు కోర్టుమెట్లు ఎక్కకుండా జాగ్రత్త తీసుకోవాలి అని, ఉద్యోగ క్యాలెండర్ మేనిఫెస్టోలో చేర్చారు. నోటిఫికేషన్ వచ్చాక మాత్రం ఒక సంవత్సరంలో పూర్తి అయ్యేలా జవాబుదారీతనంతో, పారదర్శకతతో చేస్తేచాలని కోటి ఆశలతో వున్నారు. వివిధ ఉద్యోగ ప్రకటనలకు అర్హత వున్న అందరూ ఎగ్జామ్ రాసేలా సమయాన్ని ఇచ్చేలా ప్రణాళికతో నిర్వహించాలని తలచారు. కానీ జరిగింది, జరుగుతున్నది చూస్తుంటే నిరుద్యోగులకు అన్యాయం ఇప్పటికీ జరుగుతున్నదని తెలుస్తున్నది. ఎందుకంటే గ్రూప్ 2 ఎగ్జామ్‌ను పోస్ట్‌లు పెంచకుండా వాయిదా వేశారు. గ్రూప్ 3 పోస్ట్‌లను కూడా పెంచలేదు. గ్రూప్1 పరీక్షపై అనేక నీలినీడలు వున్నాయి. దాదాపు 20 రకాల కేసులు హైకోర్టులో పెండింగ్‌లో వున్నాయి.

కానీ కోర్టులో అఫిడవిట్ వేయడం టిజిపిఎస్‌సికి రావట్లేదు. అసలు సమస్య జిఒ నెంబర్ 55ను తీసివేసి జిఒ నంబర్ 29 ను తీసుకొచ్చి రిజర్వేషన్ సూత్రానికి విరుద్ధంగా ప్రిలిమ్స్‌లో పాస్ అయిన అభ్యర్థులను మెయిన్స్‌కి ఎంపిక చేశారు. ప్రిలిమ్స్ పరీక్షలో క్వశ్చన్‌లకు జవాబులు తప్పుగా ఇచ్చారని అభ్యర్థులు కమిషన్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా కూడా పట్టించుకోకుండా పబ్లిక్ సర్వీస్ కమిషన్ మూర[illegible]ంగా వ్యవహరించింది. ఇలా చేసే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎపిపిఎస్‌సి 2011లో ఇచ్చిన గ్రూప్ 1 రెండుసార్లు మెయిన్స్ ఎగ్జామ్స్ నిర్వహించాల్సి వచ్చింది. ఇప్పుడు కూడా మెయిన్స్ ఎగ్జామ్స్‌పై పలు కేసులు వేయడం వలన వాటిని విచారణ చేసిన హైకోర్టు నిన్న తీర్పును వెలువరిస్తూ మెయిన్స్ మూల్యాంకనం మళ్ళీ చేయాలని, అది సాధ్యం కాకపోతే మళ్ళీ మెయిన్స్‌ను నిర్వహించాలని తీర్పు ఇచ్చింది.

గత ప్రభుత్వంలో రెండు సార్లు ప్రిలిమ్స్‌ను రద్దు చేశారు. ఇప్పుడు ప్రిలిమ్స్ నిర్వహించినా అనేక అపోహలు, అనుమానాలు, అపార్థాలు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు తీరని మానసిక వేదన, ఆవేదనతో ఇబ్బందిపడ్డారు. కేసులో అన్నీ కోర్టు పరిధిలో పరిష్కరించాకే మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించాలని తమ బాధను, మూగ వేదనను ఎవరి చెప్పాలో తెలియక మానసిక క్షోభను అనుభవిస్తూ మెయిన్ ఎగ్జామ్స్ రాశారు. కానీ తుదకు ఈ రోజు సెలెక్ట్ అయిన అభ్యర్థులు, సెలెక్ట్ కాని అభ్యర్థులు ఇద్దరు సంతోషం పోగొట్టుకున్నారు. ప్రభుత్వం ఒక రకంగా యుద్ధప్రాతిపదికన గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లను పరీక్షలు నిర్వహించి, రిజల్ట్ ప్రకటించి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చింది. కానీ గ్రూప్1 విషయం లో కూడా ఎగ్జామ్ నిర్వహించాలని అనుకుందే కానీ నిరుద్యోగుల అపోహలను గుర్తించలేకపోయింది.ప్రభుత్వ తప్పు ఇక్కడ లేకున్నా టిజిపిఎస్‌సి ఏం చేస్తున్నట్టు? ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎందరు చైర్మన్‌లు మారినా ఈ అవకతవకలకు ముగింపు పలుకలేరా? వీరికి సరిగా ఎగ్జామ్స్ నిర్వహించడం రాకపోతే చాలా మంది నిరుద్యోగులు వున్నారు. వారి ద్వారా టిజిపిఎస్‌సి బోర్డు ఏర్పాటు చేస్తే వారే తోటి నిరుద్యోగులకు పారదర్శకంగా, జవాబుదారీగా, విజయవంతంగా నిర్వహించి చూపిస్తారు. గత ప్రభుత్వం లాగే ప్రతిదీ కోర్టు మెట్లు ఎక్కితే జాబ్ క్యాలెండర్ వేసి ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారు? వీటన్నింటికీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించాలి. అనుమానాలు, అపోహలను తొలగించాల్సిన బాధ్యత రాజ్యాంగ సంస్థ అయిన పబ్లిక్ సర్వీస్‌కమిషన్‌పై వుంది. ప్రభుత్వం కూడా తగిన చొరవ తీసుకోవాలి. గత ప్రభుత్వ తప్పులను ఈ ప్రభుత్వం కూడా చేస్తే ఇక నిరుద్యోగుల ఆకాంక్షలు ఎవరు తీర్చాలి? ఇంకా ఎన్ని దశాబ్దాలు ఈ అన్యాయం చూస్తూ వుండాలి? తరతరాలుగా జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయాల్సిన అవసరం వుంది.ఇప్పటికే ఒక తరానికి అన్యాయం జరిగింది. ఇంకో తరానికి అదే జరుగుతున్నది. నిరుద్యోగుల జీవితాలు గత 12 సంవత్సరాల్లో తలకిందులు అయ్యాయి. నిరుద్యోగులు గ్రామగ్రామాన తిరిగి ప్రజలలో చైతన్యం కలిగించి ఈ ప్రభుత్వ ఏర్పాటులో తగు కృషి చేసిన ఈ రాష్ట్ర నిరుద్యోగులకు కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వంలో కూడా తగిన న్యాయం ఇప్పటికీ జరగట్లేదు. ఇప్పటికి అయిన ప్రభుత్వం, మేధావులు మౌనం వీడి జరుగుతున్న పొరపాట్లను సరిచేయాల్సిన తక్షణావసరం వుంది. జాబ్ క్యాలెండర్ యుపిఎస్‌సి తరహాలో ప్రకటించి ప్రతి ఎగ్జామ్‌కి తగిన సమయం ఇవ్వాలి. అవసరం అయితే నిరుద్యోగులతో మీటింగ్ ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇవి అన్నీ జరిగేలా, నిరుద్యోగుల జీవితాలలో మార్పు వచ్చేలా చేస్తారని యావత్తు తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువకులు తెలియజేస్తున్నారు.

# నలుగురు రాకుమారులు



**కాశీమజిలీ కథలను 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షితులు 12 భాగాలుగా రచించారు. ఈ కథల్లో జానపదాలు, చారిత్రక కల్పనలు, పౌరాణిక అనుసరణలు కూడా ఉన్నాయి. ఇవన్నీ ఆబాలగోపాలాన్ని అలరించాయి. సినిమాలుగానూ వచ్చాయి.మీరు చదువుతున్న కథ.. కాశీమజిలీల్లోని 3వ భాగంలోనిది. సింధుబా నగరాన్ని వీరప్రతాపుడు పాలిస్తున్నాడు. ఆయనకు నలుగురు భార్యలు. పెళ్లిమీద పెళ్లి చేసుకున్నా సంతానం మాత్రం కలగలేదు. వీరప్రతాపుడు తన భార్యలను సమానంగా ప్రేమిస్తూ, సంతానం కలిగే శుభసమయం కోసం ఎదురు చూస్తున్నాడు. అలాంటి సమయంలో ఆ రాజ్యానికి మంత్రసిద్ధుడైన ఒక యోగి వచ్చాడు. రాజుచేత పాయసంతో హోమం చేయించాడు. మిగిలిన పాయసాన్ని రాణులతో కలిసి భుజించమని రాజుకు చెప్పాడు. దక్షిణ నాయకుడు కావడం వల్ల వీరప్రతాపుడు ఆ పాయసాన్ని నలుగురు భార్యలకూ సమానంగా పంచిపెట్టాడు.**

ఆ పాయస ప్రభావంతో నలుగురు భార్యలూ ఒకేసారి గర్భవతులయ్యారు. పదోమాసంలో ఒక్కరోజునే నలుగురు కుమారులను కన్నారు. వీరప్రతాపుడు నలుగురు కుమారులకూ 'విజయ భాను రామ చంద్రు'లని పేర్లు పెట్టాడు. నలుగురూ శుక్లపక్ష చంద్రుడిలా దినదినాభివృద్ధి చెందుతూ పెరిగారు. తగిన వయసులో విద్యా భ్యాసాలు కూడా పూర్తి చేసుకున్నారు. అంతలోనే వారికి యవ్వనప్రాయం వచ్చింది.

వీరప్రతాపుడు తన కుమారులకు తగిన కన్యలకోసం దేశదేశాలకు దూతలను పంపించి యువరాణుల చిత్ర పటాలు తెప్పించాడు. వాటిలో నుంచి ఉత్తమ లక్షణాలు కలిగిన నాలుగు చిత్రపటాలు తీసుకుని ముందుగా పెద్దరాణి వద్దకు వెళ్లాడు. ఆ నలుగురి చరిత్రలనూ రాణికి వివరించి చెప్పి..

"వీరిలో నుంచి నీ కుమారునికి తగిన అమ్మాయిని ఎంచుకో!" అని చెప్పాడు. అప్పుడామె పద్మగంధిని తన కోడలిగా ఎంపిక చేసుకుంది. ఆ చిత్రపటాన్ని పెద్దరాణికి ఇచ్చేసి, మిగిలిన వాటితో రెండోరాణి వద్దకు వెళ్లాడు మహారాజు.

"మూడే తెచ్చారు. నాలుగో పటం ఏది?" అని ప్రశ్నించింది రెండోరాణి.

"ఆ అమ్మాయిని పెద్దవాడికి నిశ్చయించాం" అని సమాధానమిచ్చాడు ప్రతాపుడు.

"..అంటే అన్నివిధాలుగా బాగున్న సంబంధాన్ని పెద్దావిడ కొడుక్కి కట్టబెట్టి, మిగిలినవి మా ముఖాన పడేస్తారన్నమాట. అవసరం లేదు. మీకు మాపై అనురాగం ఉంటే ఆ సంబంధాన్నే నా కొడుక్కి కుదర్చండి. లేదంటే ఈ మూడుపటాలూ పెద్దావిడకే ఇచ్చేయండి" అన్నదామె.

రెండోరాణి మంకుపట్టు వల్ల చేసేదేమీ లేక వీరప్రతాపుడు పెద్దరాణికి ఇచ్చిన పద్మగంధి చిత్రాన్ని ఏదోవిధంగా వెనక్కి తెప్పించాడు. కానీ, ఈలోగా జరిగిందంతా మిగిలిన ఇద్దరు రాణులకూ తెలిసిపోయింది. దాంతో వాళ్లు కూడా 'పద్మగంధి'నే తమ కోడలిగా చేయాలని పట్టుపట్టారు. వాళ్లమధ్య తగువు తీర్చలేక వీరప్రతాపుడు తల పట్టుకున్నాడు. చివరికి ఆ నాలుగు చిత్రపటాలనూ పక్కకు పారేశాడు. తన నలుగురు కుమారులనూ పిలిచి..

"నాయనలారా! మీకు వివాహం చేయాలని నేను ఉత్తమ వంశాలకు చెందిన రాజపుత్రికలను ఎంపిక చేశాను. కానీ, మీ తల్లుల మధ్య వివాదాన్ని పరిష్కరించ లేకపోయాను. ఆ సంగతి వదిలేద్దాం. మీ అందరికీ కావలసినంత ధనం ఇస్తాను. మీరు కొంతకాలం దేశాటనం చేయండి. కోరిన కన్యలను వివాహం చేసుకుని, ప్రయోజకులై తిరిగి రండి" అని చెప్పాడు. తండ్రి ఆజ్ఞతో రాకుమారులందరూ శుభముహూర్తంలో దేశాటనకు బయల్దేరారు. సరిగ్గా ఏడాది తరువాత అదేరోజున కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు.

నలుగురిలో మొదటివాడైన విజయుడు ఉత్తమాశ్వాన్ని అధిరోహించి తూర్పుదిక్కుగా పదిరోజులపాటు అలుపెరగకుండా ప్రయాణించాడు.

**పదకొండోనాడు చీకటి పడే**

వేళకు ఒక పట్టణానికి చేరుకున్నాడు. ఊళ్లోకి వెళ్లే ముందుగా ఒక చావిడి కనిపించింది. ఆ రాత్రికి అక్కడే తలదాచుకోవచ్చని, గుర్రాన్ని కట్టేసి.. ఒకచోట నేల శుభ్రపరుచుకుని కూర్చున్నాడు. అంతలో దూరంగా కొంత వెలుగు కనిపించింది. అక్కడెవరో మనుషులు ఉండవచ్చని వెళ్లి చూడబోతే.. అదో శ్మశానం.

'అయ్యో! తెలియక వల్లకాటిలో ఇంతసేపూ కూర్చున్నాను. ప్రేతకర్మల కోసం ఈ చావిడిని కట్టి ఉంటారు. సరే.. ఇప్పుడు మళ్లీ ఎక్కడికో పోవడం ఎందుకు?! తెల్లవారిన తరువాతే చూసుకుందాం' అనుకుని ఆ రాత్రి నిద్రపోకుండా జాగారం చేస్తున్నాడు విజయుడు.

నడిరాత్రిలో ఒకమూల 'దభేల్'మని చప్పుడైంది. అటు వైపు పరుగెత్తి చూసేసరికి అక్కడ కోటగోడ కనిపించింది. దానిపక్కనే ఒక పెట్టె పడి ఉంది. శ్మశానంలో మండుతున్న ఒక కొరివిని తీసుకొచ్చి ఆ పెట్టె తెరిచాడు విజయుడు. అందులో ఒక యువతి మూర్ఛపడి ఉంది. నాడి బలహీనంగా కొట్టుకుంటున్నది. విజయుడు వెంటనే తనకు తెలిసిన వైద్యం అందించాడు. ప్రాణగండం తప్పింది. కానీ, పెట్టెలోనుంచి బయటికి తీసిన తరువాత నిలబడలేక మళ్లీ సోలిపోయింది. మెల్లిగా ఆమెను చావిడివరకు తీసుకుని పోయి తెల్లవారే వరకు ఆగాడు విజయుడు. అటుపైన గుర్రంపై పడుకోబెట్టి మెల్లగా నడిపించుకుంటూ ఊళ్లోకి వెళ్లాడు. ఒక బ్రాహ్మణుని ఇంటికి వెళ్లి..

"అయ్యా! మేము బాటసారులం. ఈమె నా భార్య. అనుకోకుండా జబ్బు పడింది. మీరు అనుమతిస్తే రెండురోజులు మీ ఇంట్లో ఉండి, వైద్యం చేయిస్తా" అని కోరాడు.

ఆ బ్రాహ్మణుడు అందుకు సమ్మతించి, ఒక గది చూపించాడు. ఆ యువతిని అందులో ఉంచి పగలంతా ఆమెకు అనేక ఉపచారాలు చేశాడు విజయుడు. ఆ సాయంత్రానికి ఆమెకు స్పృహ వచ్చింది.

"అయ్యా! మీరెవరు? ఈ ఇల్లెవరిది? నేనిక్కడికి ఎలా వచ్చాను?!" అని ప్రశ్నించిందామె.

**అప్పుడు విజయుడు..**

"తరుణీ! నేను సింధుబా రాజ్యాన్ని ఏలే వీరప్రతాపుని కుమారుణ్ని. పెళ్లాడేందుకు తగిన కన్యకోసం అన్వేషిస్తూ ఈ దేశానికి వచ్చాను. తెలియక శ్మశానంలో తలదాచుకున్నాను. నిన్న రాత్రి ఎవరో నిన్ను పెట్టెలో ఉంచి కోటగోడపై నుంచి పారవేశారు. నేనే నిన్ను ఇక్కడికి తీసుకొచ్చాను" అని తన గురించి వివరంగా చెప్పాడు. ఆమె మౌనాన్ని చూసి..

"ఇంతకూ నువ్వెవరు? ఎవరు నిన్నలా పెట్టెలో బంధించారు?!" అని ప్రశ్నించాడు.

"ఆర్యా! నాపేరు హేమ. నేను ఈ పట్టణపు రాజు బలవర్ధనుల వారి కుమార్తెను. నా చిన్నతనంలోనే మా అమ్మ చనిపోయింది. మా తండ్రిగారు ఇటీవలే వినీతి అనే ఆమెను రెండోపెళ్లి చేసుకున్నారు. కాపురానికి వచ్చినప్పటి నుంచి ఆమెకు నామీద పట్టరాని ఈర్ష్య ఉండేది. రెండు రోజుల కిందట మా తండ్రిగారు వేటకు వెళ్లారు. నిన్నరాత్రి మా సవతి తల్లి నన్ను తన మందిరానికి పిలిచింది. నేను వద్దంటున్నా ఏదో ఫలహారం చేతికిచ్చి తినమని బలవంత పెట్టింది. నాకు అనుమానం కలిగి తినకుండా మూట గట్టుకున్నాను. ఆమె నన్నంతటితో విడిచిపెట్టకుండా గంధము పూయించి, పువ్వులు ముడిచి.. ఏదో పరిమళ ద్రవ్యం తీసుకు వచ్చి వాసన చూపించింది. నాకు వెనువెంటనే స్పృహ తప్పింది" అని తన కథను వివరించిందామె.

"అయితే నీకు స్పృహ తప్పించి కడతేర్చాలని ప్రయత్నించిందన్నమాట. కొన ఊపిరితో నా కంటపడ్డావు కనుక కోలుకోగలిగావు" అని ఆ కథను పూర్తిచేశాడు విజయుడు.

ఆమె తన రెండుచేతులూ జోడించి.. "ప్రాణదాతా! నేను మళ్లీ ఇంటికి తిరిగివెళ్లను. నన్ను మీరు చేపట్టగలిగితే పాదదాసినై సేవిస్తాను" అన్నది.

ఆమె గుణం, రూపం విజయుని మనసును తొలి చూపులోనే ఆకర్షించాయి. తన మనసులోని మాటనే ఆమె అభ్యర్థన రూపంగా చెప్పినందువల్ల వెనువెంటనే పాణి గ్రహణం చేశాడు. గాంధర్వపద్ధతిలో అప్పటికప్పుడే వారిద్దరూ భార్యాభర్తలయ్యారు.

ఆ మరునాడు అంగడికి వెళ్లిన విజయుడు కొద్దిసేపటికే ఆదుర్దాగా వెనుతిరిగి వచ్చాడు.

"హేమా! నిన్ననే మీ తండ్రి వేటనుంచి తిరిగి వచ్చారట. నువ్వు ఎవరితోనో లేచిపోయావని మీ సవతితల్లి పుకారు పుట్టించిందట. నిన్ను నీ ప్రియునితోపాటు బంధించి తెస్తే గొప్ప బహుమానం ఇస్తానని మీ తండ్రి భటులను నియోగించారట. ఇప్పుడు మనం నిజం చెప్పినా నమ్మరు. వీలైనంత వేగంగా ఈ పట్టణం విడిచిపెట్టి వెళ్లిపోవాలి మనం" అన్నాడు.

ఆమెకు పురుషునిలా మారువేషం వేయించి, అప్పటికప్పుడు ప్రయాణం కట్టించాడు. కొన్ని దినాల పాటు ఎక్కడా ఆగకుండా అతివేగంగా ప్రయాణించి, వాళ్లిద్దరూ మరో పట్టణానికి చేరుకున్నారు. అక్కడో సత్రంలో బసచేసి ఉండగా హేమ ఇలా ప్రశ్నించింది.

"నాథా! ఇంకా మనం ఎన్నిరోజులు ఈ కష్టాలు పడాలి? మనకు సుఖాలు దక్కేదెన్నడు?".

విజయుడు చిరునవ్వుతో ఆమె చేతిని పట్టుకుని..

"హేమా! రేపటితో మన కష్టాలు తీరాయని భావించు. ఈ దేశపు రాజు సరసుడని విన్నాను. రేపే వెళ్లి ఆయన దర్శనం చేస్తాను. రేపు సాయంత్రానికల్లా నీ ఒళ్లంతా బంగారుమయం చేస్తాను. నిన్ను ఏడంతస్తుల మేడలో, పట్టుపరుపుల మీద కూర్చోబెడతాను" అని ఓదార్చాడు.

సరిగ్గా విజయుడు పై మాటలు చెబుతున్న సమయంలోనే, సత్రపు గది కిటికీకి ఆవలివైపు రహదారిపై ఒకాయన నిలబడి ఉన్నాడు. అతడు మరెవరో కాదు.. మారువేషంలో ఉన్న ఆ దేశపు రాజు భీమవర్మ. విజయుని మాటలు ఆయన చెవిలోనే పడ్డాయి.

"ఇతగాడెవరో అసాధ్యుడిలా ఉన్నాడు. నన్ను చూసిన మరుక్షణంలోనే బంగారం కురిపిస్తానంటున్నాడు. చూద్దాం.. ఈ మాటలన్నీ డాంబికాలో, యథార్థాలో" అనుకుంటూ కోటకు తిరిగి వెళ్లాడు. తెల్లవారుతూనే..

"సత్రంలో విడిదిచేసిన విదేశీ దంపతులలో మగవాడిని మర్యాదపూర్వకంగా సభకు ఆహ్వానించి తీసుకురండి" అని భటులను ఆజ్ఞాపించాడు.

రాజాజ్ఞ ప్రకారం తనవద్దకు వచ్చిన భటులను చూసి, విజయుడు ఆశ్చర్యపోయాడు. వెతకబోయిన తీగ కాలికి తగలడం ఇదే కాబోలనుకుని, రాజసభకు తగినట్లుగా హుందా అయిన వేషధారణతో వెళ్లాడు. అప్పటికే సింహాసనంపై కూర్చుని ఉన్న భీమవర్మకు వినయంగా నమస్కరించాడు. ఆయన ఏమీ మాట్లాడకుండా తనకు సమీపంలోని ఒక ఆసనాన్ని చూపించి కూర్చోమని సైగ చేశాడు.

ఆ తరువాత విజయుని వంక చూడకుండానే సభ నిర్వహించాడు. మధ్యాహ్న వేళకు సభ చాలించి భీమవర్మ సింహాసనం నుంచి పైకి లేచాడు. ఆయన వెంట రాజమందిరం వరకు కొందరు అనుసరించారు. అలా అనుసరించిన వారంతా ఐదు ద్వారాలు దాటి వెళ్లేసరికి ఆగిపోయారు. మంత్రి ఒక్కడే ఆరో ద్వారం వరకు వెళ్లాడు. విజయుడు మాత్రం ఏడోద్వారం వరకు వెళ్లాడు. అప్పుడు కూడా భీమవర్మ తనతో ఏమీ మాట్లాడకపోవడం వల్ల విజయుడు తానే కల్పించుకున్నాడు.

"మహారాజా! ఇక సెలవిప్పిస్తే వెళ్లి వస్తాను" అన్నాడు.

"అలాగే వెళ్లిరండి!" అన్నాడు భీమవర్మ.

వెనుకటి ద్వారాలనుంచి ఇదంతా చూస్తున్న వారంతా ఆశ్చర్యపోయారు. 'ఈయనెవరో రాజుగారికి బాగా సన్నిహితుడై ఉండాలి' అనుకున్నారు.

విజయుడు అక్కడినుంచి బయటికి వస్తూనే.. "ఎవరక్కడ?" అన్నాడు గంభీరంగా..పక్కనే ఉన్న మంత్రి ముందుకు వచ్చి.. "నేను!" అని మెల్లిగా సమాధానమిచ్చాడు.కుడిచేతి పిడికిలి మూసి నడుముపై ఉంచుకుని వీరత్వం ఉట్టిపడుతుండగా.. పైనుంచి కిందికి ఒకసారి చూసి..

"నువ్వేనా మంత్రివి?! మాకిప్పుడు పారలు, గునపాలు వగైరా సాధనాలతోపాటు కూలివాళ్లు కావాలి. భూమి కొలతలకు వాడే గొలుసులు కూడా కావాలి. మూడువందల మంది భటులు కూడా నావెంట రావాలి" అన్నాడు విజయుడు."చిత్తం ప్రభూ! ఒక్క అరఘడియలో ఏర్పాటు చేస్తాను" అని అక్కడినుంచి వెళ్లాడు మంత్రి.

ఆయన మాటిచ్చిన విధంగానే విజయుడు కోరినవన్నీ ఏర్పాటయ్యాయి. గుర్రాన్నెక్కి భటులు అనుసరిస్తుండగా అన్నివీధులూ తిరుగుతూ.. ఒక పెద్ద భవంతి ముందు ఆగాడు విజయుడు.

# బంగారం రాలుతదని

ఒక ఊళ్లె ఇద్దరు ముసలమ్మలు ఉండేటోళ్లు. ఆళ్ల ఇండ్లు గూడ పక్కపక్కన్నే ఉంటుండె. అండ్ల పెద్దామెది దానగుణం, దయగల్ల పానం. ఉన్నకాడికి అందరికి సాయం జేత్తుండె. ఇగ రెండో ఆమె బాగ కువారమున్న మనిషి. ఎదురుంగోల్లు ఎవ్వలు తెల్లగున్న ఓర్వక పోతుండె. ఎట్లనో ఇద్దరికీ బువ్వకైతె తిప్పలు లేకుండ ఎల్లుబాటు అయితుండె. ఒకపారి కాలం కలిసి రాలె. తిండి గింజలకు శాన తిప్పలయ్యింది. ఈ ఇద్దరికి శెరో మేకపిల్ల ఉండె. ఈల్లకే లేకపాయె! ఇంగ వాటికేం బెడుతరు? మేకపిల్ల గోస జూసిన పెద్ద ముసలమ్మ.. అడివికి వోయి దాని బతుకు అది బతుకుతదని అనుకుని, దాన్ని ఇంట్లకెల్లి ఎల్లగొట్టింది. అవ్వను ఇడ్శిపెట్ట బుద్ధిగాకున్నా.. మేకపిల్ల ఏడ్సుకుంట అడివిలకు వోయింది. అవ్వను యాజ్జేసుకుంట 'మే! మే!' అనుకుంట ఒర్రింది. అది 'మే! మే!' అని ఒర్రినకొద్దీ.. పెద్ద ముసలమ్మ ఇంట్ల బంగారం, వజ్రాలు, ముత్యాలు రాలవట్టినయి. ఆమె మస్తు ఖుషీ అయ్యింది. ఎన్ని ముత్యాలు, వజ్రాలు అచ్చినయో కొలుసుకద్దమని తవ్వ కోసం చిన్న ముసలమ్మ కాడికి వోయింది. 'తిండి గింజలన్ని అయిపాయె. మరి గీమె ఏం కొలుసుకుందమని తవ్వ అడుగుతంది? గదేందో తెల్సుకోవాలె!' అనుకొని, తవ్వ అడుక్కు శింతపండు అంటివెట్టి ఇచ్చింది చిన్న ముసలమ్మ.. ఎంతైన ఇకమతులది గదా! పెద్ద ముసలమ్మ ముత్యాలు, వజ్రాలు అన్ని కొలుసుకున్నది. అయితే తవ్వ అడుక్కు ఒక ముత్యం అంటుకొని ఉండె.. దాన్ని పెద్ద ముసలవ్వ సూడలే. అట్లనే వాపస్ ఇచ్చింది. అడుక్కు అంటుకున్న ముత్యాన్ని సూడంగనే.. చిన్న ముసలమ్మ ఆగమగమైంది. అట్లిట్ల బుదురకిచ్చి ఇకమతితోని మేక ఏడ్సుడు గురించి కూనం దీసింది. అన్ని సంగతులు అర్సుకొని చిన్న ముసలమ్మ ఆమె మేక ఏడ్వకున్నా.. ఇయ్యిరమయ్యిర జోపి, వయ్యిరవయ్యిర ఏడ్శేతట్టు జేశి అడివికి తోలింది. ఈ మేక వొయ్యి 'మే! మే!' అని ఒర్రంగనే.. బంగారం, ముత్యాలు, పగుడాలు రాలుతయని నోరు దెర్సుకొని సూడవట్టింది చిన్న ముసలమ్మ. కని.. మీదికెల్లి అన్ని మేక గౌతికెలు రాలి వడ్డయి. ఇల్లంత కంపుకంపు అయ్యింది. ముసలమ్మ నెత్తి నోరు గొట్టుకుంది.



# జాయప సేనాపతి

జరిగిన కథ : ద్వీపరాజ్య రాకుమారుడు జాయప.. అనుమకొండ చేరి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. ఒకనాడు మహాసేనాని మల్యాల చౌండ నగరికి వెళ్లాడు. మాటల మధ్యలో తన తల్లి కొంచెం నలతగా ఉన్నారనీ, తనను తలచుకుంటూ దుఃఖితులవుతున్నారనీ తెలుసుకున్నాడు. బాధతో నగరి నుంచి బయటికి వచ్చేశాడు. తల్లి రూపాన్ని తలచుకొంటూ.. మౌనంగా రోదిస్తూ, ఎక్కడెక్కడో తిరిగాడు. అదే సమయంలో మహా స్థపతిజక్కనాచార్యులను అనుమకొండకు ఆహ్వానించాడు కాకతీయ చక్రవర్తి.చక్రవర్తి ఆహ్వానంపై స్థపతి జక్కనాచార్యులు అనుమకొండకు వచ్చారు. రాజ్యంలోని స్థపతులు, సూత్రధారులు, వర్ధంకులు.. మొదలైన సమస్త శిల్పపరివారం వెంటరాగా.. మహారాజు అధిరోహించే మహామత్తగజంపై ఆయన్ని కూర్చుండబెట్టి, ఊరేగింపుగా రాచనగరికి తోడ్కొని వెళ్తున్నాడు కాకతీయ ఆస్థాన స్థపతి కానోజు.బాజా భజంత్రీలు ముందు పోతుండగా స్థపతులు లాంటి పెద్దలు గజానికి అటూ ఇటూ నడుస్తున్నారు. మిగిలిన పరివారం వెనక సాగుతున్నది. పురవాసులు దారి తప్పుకొంటూ ఆ మహా స్థపతికి కైవారాలు చేస్తుండగా, దారి పక్కన ఓ బండపై దుఃఖిస్తూ కూర్చున్న జాయప.. కళ్లు తుడుచుకుని తలెత్తి కుతూహలంగా చూశాడు.

ఎదురుగా మహా మత్తగజం. అతనికి చిన్ననాటి నుంచి అత్యంత సాన్నిహిత్యం ఏనుగులతోనే. స్నేహితుడితో తన మనసులో బాధ చెప్పుకొన్నట్లు.. చిన్నగా కూజితం చేశాడు. అప్పుడు జరిగిందొక అద్భుత సన్నివేశం..

బాజా భజంత్రీల వాళ్లు ముందుకు కదిలారు గానీ.. మత్తగజం హఠాత్తుగా ఆగిపోయింది. తల తిప్పి.. ఏడుస్తున్న జాయపను చూసింది. గట్టిగా ఘీంకరించింది. అప్పుడే అందరూ చూశారు. మహామత్తగజం మళ్లీ ఘీంకరించింది. అది చెప్పినమాట ఏదో అర్థమైనట్లు కళ్లు తుడుచుకుని ఆ మత్తగజం దగ్గరికి వెళ్లాడు జాయప. గురువు నాగంభట్టు చెప్పిన సుభాషితం గుర్తొచ్చింది.

పద్మాకరం దినకరో వికచం కరోతి  
చంద్రో వికాసయతి కైరవచక్రవాలం  
నాభ్యర్థితో జలధరోపి జలం దదాతి  
సంతః స్వయం పరహితే విహితాభియోగాః

(సూర్యుడు ఎవ్వరూ ప్రార్థించకుండానే కొలనులో తామరను వికసింపజేస్తాడు. చంద్రుడు ఎవ్వరూ అడగకపోయినా కలువలను వికసింప చేస్తాడు. మేఘుడు యాచించకపోయినా నీటిని ఇస్తున్నాడు. సత్పురుషులెప్పుడూ పరులకు సాయపడటానికే ఇష్టపడతారు.)

తనను ఊరడించడానికి ఆగిన ఆ మహామత్తగజానికి నమస్కరించాడు జాయప. మహాగజం అతణ్ని తన తొండంతో పైకి ఎత్తుకుని, ముఖం వద్దకు తీసుకుంది. మావటివానితో సహా అందరూ విభ్రమంగా చూస్తున్నారు. జాయప ఎలాంటి తొణుకు లేకుండా ఆకాశమంత ఎత్తున్న ఆ గజరాజాన్ని నిమురుతూ ఏవేవో చెప్పాడు.

కింద ఉన్న ఓరుగల్లు ఆస్థాన స్థపతి కానోజు కొంత విస్తుపోయినా, అవతల మహారాజు వారి దర్శన సమయం మించిపోతున్నదన్న ఆలోచనతో.."మావటీ! ఎవరు ఆ పిల్లవాడు? ఏం జరుగుతున్నది? సమయం మించిపోతున్నది! దిగమని చెప్పు వాడికి".. అంటూ తొందరపెట్టాడు."చిత్తం.. బాబూ! దిగు దిగు".. అన్నాడు ఆ మావటి ఆశ్చర్యం నుంచి బయటపడి.మళ్లీ ఆ మహాగజానికి ఏదో వివరించాడు జాయప. మత్తగజం అతణ్ని కిందికి దింపింది. "అయ్యా.. మహామత్తగజాన్ని అధిరోహించిన మహానుభావులు ఎవరో తెలుసుకోవచ్చా?" అడిగాడు జాయప.

"ఆయన హొయసల సామ్రాజ్య మహాస్థపతి శ్రీ జక్కనాచార్యవర్యులు. మేము కాకతీయరాజ్య ఆస్థాన స్థపతులం" చెప్పాడు కానోజు.

కళ్లు తుడుచుకుని గజం ముందు సాష్టాంగపడ్డాడు జాయప. చేతులు పైకెత్తి అంబారీలోని ఆయనకు కనిపించేలా కైవారం చేశాడు. మళ్లీ మహాగజానికి నమస్కరించి, మళ్లీ ఏదేదో చెప్పి పక్కకు తొలగాడు. గట్టిగా ఘీంకరించిన మహామత్తగజం.. అక్కణ్నుంచి భారంగా కదిలింది. ఇది చూసిన పురజనులు జాయపను అబ్బురంగా చూస్తుండగా.. మరోవైపు సాగిపోయాడు జాయప.రాత్రి రెండో జాము అవుతున్నది. అలా ఆగకుండా తిరుగుతూనే ఉన్నాడు జాయప. ఊరు నిద్ర కోసం ఆవులిస్తున్నది. వీధులు పలచబడుతున్నాయి. దారుల వెంట కాగడాలు కూడా నీరసంగా వెలుగుతున్నాయి. దగ్గరగా కుక్కల అరుపులు.. దూరంగా నక్కల ఊళలు.. ఓ వీధి మలుపువద్ద ఎవరినో చూసి ఆగిపోయాడు జాయప. ఎదురుగా సుబుద్ధి. ఆందోళనగా చూస్తున్నాడు. తిరిగి తిరిగి వెతికి వెతికి అలసినట్లున్నాడు.

"యువరాజా! ఏమిటిది? చెప్పకుండా ఎక్కడికెళ్లారు. ఏమిటీ డొంకల వెంట తిరగడం? ఏమైంది మీకు?".

సుబుద్ధిని చూడగానే దుఃఖం కట్టలు తెంచుకున్నట్లు గట్టిగా ఏడ్చాడు జాయప. ఎన్నాళ్లుగానో హృదయంలో గడ్డకట్టుకున్న దుఃఖం జలపాతంలా ఉరికింది. ధూళి ధూసరితమై, స్వేదంతో తడిసిన దుస్తులతో.. దైన్యం మూర్తీ భవించిన కౌమారంలా ఉన్నాడు జాయప. కదిలిపోయాడు సుబుద్ధి.


"అయ్యో.. జాయపా! నా తండ్రి.. ఏమైంది మీకు?" ఆందోళనగా అడిగాడు.

"అమ్మ! అమ్మ కావాలి.. మామయ గారూ!"..


వెక్కి వెక్కి ఏడుస్తూ జాయప చెప్పిన మాట వినగానే.. ఆయన ఆందోళన అంతా తగ్గిపోయింది. తల్లిపై ఇంత కాలంగా గుండెల్లో గూడుకట్టుకున్న బెంగ ఇప్పుడు బయటపడింది. అందుకే ఇలా పిచ్చెక్కినట్లు తిరిగాడు. కళ్లు తుడిచి కదిపి తన గుర్రంపై కూర్చోబెట్టి చెప్పాడు..

"రేపు ఓ వర్తకబిడారు దక్షిణాదికి బయల్దేరుతున్నది. మీరు ఆ బిడారుతో ద్వీపరాజ్యం వెళ్లే ఏర్పాటు చేస్తాను. కాస్త ఉపశమించండి. తమ్ముడు భైరయతో మాట్లాడదాం.. సరేనా!? సరేనా!?" అంటూ ఊరడించాడు.

'సరే!' అన్నట్లు జాయప తల ఊపాక.. ఇద్దరూ అధిరోహించిన అశ్వం వారి ఇంటి వైపుగా కదిలింది. ఆవలగా చీకట్లో.. ఇద్దరు వ్యక్తులు ఎక్కి ఉన్న మరో రెండు అశ్వాలు చౌండ నగరి వైపు పరుగు తీశాయి.



# పాలస్తీనా ప్రత్యేక దేశంగా ఎందుకు మారలేదు? 4 ప్రధాన కారణాలు ఇవే...




**ఇజ్రాయెల్:** అది 1948వ సంవత్సరం. అప్పటి నుంచే అరబ్ – ఇజ్రాయెలీ యుద్ధం మొదలైంది. నాటి నుంచి నేటి వరకు పాలస్తీనాలో యుద్ధం ఆగలేదు.యాభై ఏళ్ల కిందట 1973లో అరబ్ – ఇజ్రాయెల్ మధ్య మూడో యుద్ధం జరిగింది. ఆ తర్వాత అరబ్ దేశాలతో ఇజ్రాయెల్‌కి ప్రత్యక్షంగా యుద్ధం జరగలేదు. అయితే, పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ మాత్రం కొనసాగుతూ వస్తోంది.ఈ ఘర్షణలకు ముగింపు పలికి రెండు దేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు రెండు దేశాల సూత్రం 'టూ నేషన్ ఫార్ములా' చాలాసార్లు తెరపైకి వచ్చినప్పటికీ అది ఆచరణకి నోచుకోలేదు.పాలస్తీనా, ఇజ్రాయెల్‌ను రెండు దేశాలుగా ఏర్పాటు చేయడమే ఈ ఫార్ములా ముఖ్య ఉద్దేశం. 1947లో ఐక్యరాజ్యసమితి ఈ ఫార్ములాను ప్రతిపాదించింది. ఇజ్రాయెల్ యూదుల దేశంగా, పాలస్తీనా అరబ్బుల దేశంగా అప్పట్లో ప్రతిపాదించారు.ఈ ప్రతిపాదనలు చేసిన కాలం నాటికి మొత్తం భూభాగంలో యూదుల సంఖ్య 10 శాతం మాత్రమే. అయితే, టూ నేషన్స్ ఫార్ములా ప్రకారం, భూభాగాన్ని ఇద్దరికీ సమానంగా పంచాలనేది ప్రతిపాదన. అందుకు అరబ్ దేశాలు ససేమిరా అంగీకరించలేదు.ఈ ఒప్పందం తిరస్కరణకు గురికావడం అరబ్ – ఇజ్రాయెల్ మధ్య తొలి యుద్ధానికి దారితీసింది. ఒకానొక దశలో ఈ రెండు దేశాల ఫార్ములాకి పాలస్తీనా, ఇజ్రాయెల్ అంగీకరించాయి.ఏంటీ రెండు దేశాల ఫార్ములా?1947లో ఐక్యరాజ్య సమితి ప్రతిపాదించిన ఈ రెండు దేశాల ఫార్ములాలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆచరణ దిశగా అడుగులు వేసేందుకు ఇజ్రాయెల్, పాలస్తీనా 1993లో తొలిసారి శాంతి ఒప్పందం కోసం భేటీ అయ్యాయి. నార్వే రాజధాని ఓస్లోలో ఈ భేటీ జరిగింది.ఈ శాంతి ఒప్పందాన్ని ఓస్లో ఒప్పందంగా పిలుస్తారు.శాంతి ఒప్పందం మేరకు, పాలస్తీనా అథారిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. వెస్ట్ బ్యాంక్, గాజా స్ట్రిప్‌ను ఈ అథారిటీ పరిధిలోకి తెచ్చారు. ఐదేళ్లలోపు ఈ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేలా చర్చలు జరిగాయి.మరోవైపు, పాలస్తీనా కూడా ప్రత్యేక ఇజ్రాయెల్‌ను గుర్తించింది.వెస్ట్ బ్యాంక్, గాజా స్ట్రిప్‌లో పరిపాలన సాగించేందుకు పాలస్తీనియన్ నేషనల్ అథారిటీని త్వరగా ఏర్పాటు చేయాలని కూడా ఈ ఒప్పందంలో పేర్కొన్నారు.అయితే, ఆ తర్వాత శాంతిభద్రతలు క్రమంగా క్షీణించాయి. రకరకాల సమస్యలు మొదలయ్యాయి.

**శాంతి ప్రక్రియ ఎందుకు ఆగింది?**

రెండు వేర్వేరు దేశాల ఫార్ములాకి ఓస్లో ఒప్పందంలో అంగీకారం కుదిరింది. అయితే, అది ఎప్పటిలోపు జరగాలనే కాలపరిమితిపై మాత్రం స్పష్టత రాలేదు. ఇజ్రాయెల్ నుంచి పాలస్తీనా ప్రత్యేక దేశ ఏర్పాటు డిమాండ్‌కు దారితీసిన నాలుగు ప్రధాన సమస్యలకు నేటికీ పరిష్కారం దొరకలేదు.

**ఆ నాలుగు ప్రధాన సమస్యలు ఇవే..**

1. రెండు దేశాల మధ్య సరిహద్దు ఎక్కడని నిర్ణయించాలి?
2. జెరూసలెం ఎవరి ఆధీనంలో ఉంటుంది?
3. పాలస్తీనియన్ ప్రాంతంలో స్థిరపడిన ఇజ్రాయెలీ పౌరులను అక్కడి నుంచి తరలిస్తారా?
4. ఇజ్రాయెల్‌లో నిరాశ్రయులైన పాలస్తీనియన్ల పరిస్థితేంటి? వారు ఎలా తిరిగి వస్తారు?

ఐదేళ్లలో పాలస్తీనా అథారిటీ ఏర్పడిన తర్వాత ఈ సమస్యలన్నింటినీ చర్చిస్తామని ఒప్పందంలో ఉంది. అయితే, అది జరగనే లేదు. మీర్ బీబీసీతో మాట్లాడుతూ "పాలస్తీనా, ఇజ్రాయెల్‌కు చెందిన రెండేసి గ్రూపులు శాంతి ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నాయి. అవి ఏకాభిప్రాయాన్ని తిరస్కరించాయి. మొత్తం ప్రాంతం తమ దేశానికే చెందుతుందని ఆ గ్రూపులు వాదిస్తున్నాయి" అన్నారు.పాలస్తీనా వైపు హమాస్, ఇస్లామిక్ జిహాద్ సంస్థలు శాంతి ఒప్పందాన్ని వ్యతిరేకిస్తుండగా, ఇజ్రాయెల్ వైపు ఫండమెంటలిస్ట్ జూయిష్ రెలిజియస్, నేషనలిస్ట్ గ్రూపులు వ్యతిరేకిస్తున్నాయి.ఫలితంగా ఓస్లో ఒప్పందాలు ఆచరణలో ముందుకు సాగలేదు. 1993 ఒప్పందానికి నిరసనగా హమాస్, ఇస్లామిక్ జిహాద్ సంస్థలు యూదులపై దాడులు చేయడం మొదలుపెట్టాయి. మరోవైపు ఈ శాంతి ఒప్పందాన్ని సమర్థించిన ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి ఇత్జాక్ రాబిన్‌ను జూయిష్ ఫండమెంటలిస్ట్ సంస్థ హతమార్చింది.ఆ తర్వాత, 1996లో జాతీయవాద భావాలున్న రైట్ వింగ్ పార్టీ ఇజ్రాయెల్‌లో అధికారంలోకి వచ్చింది. శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఈ ప్రభుత్వం అనుకోలేదు.ఆ తర్వాత ఇరువర్గాలు పలుమార్లు సమావేశమైనప్పటికీ సమస్యకు పరిష్కారం మాత్రం దొరకలేదు. అదే సమయంలో పాలస్తీనియన్ ప్రాంతాల్లో యూదుల కాలనీలను విస్తృతం చేయడంపై ఫోకస్ పెట్టింది ఇజ్రాయెల్. దానికితోడు అక్కడి రైట్ వింగ్ ప్రభుత్వం జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా ప్రకటించింది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భౌగోళికంగా పాలస్తీనా దేశం ఏర్పాటు కల సాధ్యమవుతుందా? అనే సందేహం చాలా మందిలో ఉంది.

**స్వతంత్ర పాలస్తీనా ఎలా సాధ్యం?**

ఏ దేశం ఏర్పాటుకైనా ముందుగా కావాల్సింది భూభాగం. పాలస్తీనాకి కూడా అదే అవసరం. అయితే, పాలస్తీనా ప్రాంతంగా చెబుతున్న వెస్ట్ బ్యాంక్‌లో ఇప్పటికే వేల సంఖ్యలో యూదు కాలనీలు ఉన్నాయి.
దానికి తోడు అరబ్బులు ఎక్కువగా ఉన్న ప్రాంతమైన జెరూసలెంను ఇజ్రాయెల్ తమ రాజధానిగా ప్రకటించింది.
అమెరికా సహా చాలా దేశాలు దానిని గుర్తించాయి కూడా. అందువల్ల భౌగోళికంగా ప్రత్యేక పాలస్తీనా దేశం ఏర్పాటు చేయడం కష్టమని చాలా మంది భావిస్తున్నారు.
అమెరికాలో ఉంటూ మిడిల్ ఈస్ట్ సమస్యలపై పరిశోధన చేసిన షహీన్ బెరెన్జీ అలాంటి వారిలో ఒకరు. పాలస్తీనాను ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడం ఒక పెద్ద సవాల్ అని షహీన్ అభిప్రాయపడ్డారు.
"పాలస్తీనా ప్రత్యేక దేశం ఏర్పాటు విషయం 1990ల నాటితో పోలిస్తే ఇప్పుడు మరింత కష్టతరంగా మారింది. వెస్ట్ బ్యాంక్‌తో పాటు జెరూసలెం చుట్టూ యూదుల కాలనీలు విపరీతంగా పెరిగిపోయాయి. 1993 ఒప్పందం నాటికి ఆయా ప్రాంతాల్లో యూదుల సంఖ్య 1,20,000 కాగా, ఇప్పుడు ఆ సంఖ్య ఏడు లక్షలు దాటేసింది. ఇప్పటికి కూడా యూదు కాలనీలు ఏర్పాటవుతూనే ఉన్నాయి. చట్టాలను కూడా ఉల్లంఘించి ఈ ఇజ్రాయెల్ కాలనీలు ఏర్పాటవుతున్నాయి" అని షహీన్ బీబీసీతో మాట్లాడుతూ చెప్పారు.
"దానికితోడు రెండు దేశాల ఫార్ములాకి ఇజ్రాయెల్ అనుకూలంగా లేదు. మరోవైపు పాలస్తీనా హమాస్, ఫతా గ్రూపులుగా విడిపోయింది. దీంతో పాలస్తీనా ప్రజల తరఫున శాంతి ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుడే కరువయ్యారు" అని ఆయన అన్నారు.
ఇజ్రాయెల్ అందుకు సుముఖంగా లేదని ప్రొఫెసర్ లిత్వక్ కూడా అభిప్రాయపడ్డారు.
"ఈ విషయంలో ఇజ్రాయెల్ ప్రభుత్వ వైఖరిని నేను విమర్శిస్తాను. ఎందుకంటే, వాళ్లు సమస్య పరిష్కారం కోసం చూడకుండా సమస్య ఎలా ఉందో అలానే వదిలేశారు. వెస్ట్ బ్యాంక్ మాదిరిగా. ఇక్కడ పాలస్తీనా అథారిటీ ఉండాలని, దానిపై వాళ్ల నియంత్రణ ఉండాలని కోరుకుంటున్నారు. అంటే, స్వతంత్రంగా వ్యవహరించేందుకు వీల్లేని ఒక బలహీనమైన అథారిటీ ఉండాలని వారి కోరిక" అని లిత్వక్ అన్నారు.
అన్నింటిపై తమ నియంత్రణ కొనసాగాలని ఇజ్రాయెల్ కోరుకోవడం సరికాదని, దాని నుంచి ఇజ్రాయెల్ బయటికి వచ్చినప్పుడే పరిష్కారం సాధ్యమవుతుందని లిత్వక్ భావిస్తున్నారు. పాలస్తీనా ఏర్పాటులో యూదు కాలనీలే పెద్ద అడ్డంకి అని ఆయన అంటున్నారు."గాజాలోని తమ కాలనీలన్నింటినీ ఇజ్రాయెల్ తొలగించాలి. దానిపై నియంత్రణ కూడా వదిలేయాలి. వెస్ట్ బ్యాంక్‌లోనూ దే జరగాలి. కొద్దిగా కష్టమైనప్పటికీ అదే జరగాలి" అన్నారు.
అలాగే, జెరూసలెం విషయంలోనూ ఇరుపక్షాలు తమ వైఖరిని సడలిస్తే ఏకాభిప్రాయం సాధించే అవకాశం ఉంది.కానీ, ప్రస్తుత యుద్ధ వాతావరణ నేపథ్యంలో ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య శతాబ్దాలుగా నెలకొన్న ప్రతిష్ఠంభనను ఎవరు తొలగిస్తారన్నదే పెద్ద ప్రశ్న.
చమురును అరబ్ దేశాలు 50 ఏళ్ల క్రితమే ఆయుధంగా ఎలా మలచుకున్నాయి? ఆ తర్వాత ప్రపంచం
"ఇలాంటి పరిస్థితుల్లో అమెరికా చొరవ చూపాల్సిన అవసరం ఉంది. ఈ వివాదం పరిష్కరించేందుకు అమెరికా ముందుకొచ్చి అంతర్జాతీయ సమాజం మద్దతు కూడగడితే సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంది" అని అమెరికన్ పరిశోధకులు షహీన్ బెరెన్జీ అన్నారు."మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో ఏదైనా చేయాలని అమెరికా అనుకున్న ప్రతిసారీ అలాగే జరిగిందనేది చారిత్రక వాస్తవం. ఈజిప్ట్ – ఇజ్రాయెల్ శాంతి ఒప్పందం, జోర్డాన్‌తో ఒప్పందం, ఇటీవల జరిగిన అబ్రహాం ఒప్పందాలే అందుకు నిదర్శనం. వీటన్నింటిలో అమెరికా పాత్ర ఉంది" అని షహీన్ అభిప్రాయపడ్డారు.అసలు మిడిల్ ఈస్ట్‌లో శాంతి నెలకొల్పేందుకు అమెరికా ఆసక్తి చూపుతుందా? అనేదే ఇక్కడి ప్రశ్న.దీనిపై షహీన్ స్పందిస్తూ " 9/11 దాడుల తర్వాత ఓస్లో ఒప్పందం అమలుపై కాకుండా టెర్రరిజంపై అమెరికా ఎక్కువ ఫోకస్ పెట్టింది. ఆ తర్వాత ఇరాన్, రష్యా, చైనాతో వివాదాలు. కానీ ఇప్పుడు, మిడిల్ ఈస్ట్ విషయంలో అమెరికా మళ్లీ చొరవ చూపాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఈ ఘర్షణల కారణంగా అందరూ బాధపడాల్సి వస్తుంది. ఇలాగే వదిలేస్తే మరికొద్ది కాలం తర్వాత ఇది మరింత పెద్ద సమస్యగా మారే అవకాశం ఉంది" అన్నారు.
ఇదంతా గమనిస్తే, పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్య శాంతి నెలకొల్పడంలో అమెరికానే ఆశాకిరణంగా కనిపిస్తోంది. శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో అమెరికా చొరవ తీసుకుంటే కొత్త ఆశలు చిగురించినట్లే.అయితే, ఇజ్రాయెల్‌పై దాడి తర్వాత పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం వాతావరణం నెలకొన్న నేపథ్యంలో శాంతి గురించి ఎవరూ మాట్లాడడం లేదు. అటు అమెరికా, ఇటు ఇజ్రాయెల్, హమాస్ ఎవరూ దాని గురించి పట్టించుకోవడం లేదు.

# చైనీయుల కోసం పంగోలిన్, చిరుతపులుల శరీర భాగాలతో ఔషధాలు.. తయారీ సంస్థలో ప్రపంచ బ్యాంకింగ్ దిగ్గజాల పెట్టుబడులు



**అమెరికా:** అంతరించిపోతున్న జీవుల జాబితాలో ఉన్న పంగోలిన్, చిరుతపులు శరీర భాగాల నుంచి ఔషధాలు తయారు చేస్తున్న సంప్రదాయ చైనా ఔషధ తయారీ సంస్థల్లో అంతర్జాతీయ బ్యాంకింగ్ దిగ్గజాలు పెట్టుబడులు పెట్టినట్లు ఓ నివేదికలో వెల్లడైంది.'ది ఎన్విరాన్మెంటల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ' (ఈఐఏ) విడుదల చేసిన నివేదికలో మొత్తం 62 బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు ఇలా చిరుతపులి(లెపర్డ్), పంగోలిన్ల నుంచి తొమ్మిది రకాల మందులు తయారుచేస్తున్న ఫార్మాసిటికల్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టాయని తెలిపింది. దీనిపై స్పందించాల్సిందిగా బీబీసీ ఆయా సంస్థలను కూడా కోరింది.పెట్టుబడులు పెట్టిన సంస్థల్లో యూకే ఫైనాన్షియల్ సర్వీసెస్ దిగ్గజాలు హెచ్ఎస్‌బీసీ, ప్రుడెన్షియల్ అండ్ లీగల్%ఁ%జనరల్, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలైన గోల్డ్‌మాన్ సాచ్స్, యూబీఎస్, డచ్ బ్యాంక్ బ్లాక్ రాక్‌ల వంటి సంస్థలు కూడా ఉన్నాయి.
వాటి ఎముకలు నరాలను పటిష్టం చేస్తాయని చైనీయుల నమ్మకం చిరుతపులి, పంగోలిన్లు రెండూ సీఐటీఈఎస్ (కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎండేంజర్డ్ స్పీసిస్ ఆఫ్ వైల్డ్ ఫౌనా అండ్ ఫ్లోరా) జాబితాలో కూడా ఉన్నాయి.సీఐటీఈఎస్‌ను అనుసరించి, జాబితాలో పేర్కొన్న జీవులు, వాటి శరీర భాగాలపై అంతర్జాతీయ వాణిజ్యం నిషిద్ధం.అయితే, చైనాకు చెందిన టోంగ్ రెన్ టాంగ్ గ్రూప్, టియాంజిన్ ఫార్మా గ్రూప్, జిలిన్ అవోడోంగ్ ఫార్మా గ్రూప్ సంస్థలు ఈ సంప్రదాయ చైనా ఔషధాలను తయారు చేస్తున్నాయి.ఈ మూడు సంస్థల్లో కనీసం ఒక సంస్థలో ఆయా ఫైనాన్స్ సంస్థలకు పెట్టుబడులు ఉన్నాయని నివేదికలో ఉంది.సంప్రదాయ చైనా ఔషధాల తయారీలో పులి ఎముకకు బదులుగా చిరుతపులి ఎముకలను వినియోగిస్తున్నారు. పులి ఎముక.. మానవుల శరీరంలోని ఎముకలు, నరాలను పటిష్టం చేయడంలో ఉపయోగపడుతుందని, నొప్పులను దూరం చేస్తుందని, పంగోలిన్ పొలుసులు శరీరంలో రక్తప్రసరణ మెరుగవడానికి, రుమాటిక్ నొప్పులను తగ్గించడంలో ఉపయోగపడతాయని చైనీయుల నమ్మకం. అయితే, దీనికి శాస్త్రీయపరమైన ధృవీకరణ ఏదీ లేదు.

**పెట్టుబడులు ఉపసహరించుకోవాలి..**

ఈఐఏ నివేదికను ప్రచురించిన సందర్భంలో లీగల్ %ఁ% పాలసీ స్పెషలిస్ట్ అవినాష్ భాస్కర్ మాట్లాడుతూ– "చైనా ప్రభుత్వం వెంటనే సీఐటీఈఎస్‌కు కట్టుబడి చిరుత, పంగోలిన్, పులి, రైనోలను వాణిజ్య వనరులుగా పరిగణించకుండా చర్యలు తీసుకోవాలి. దేశీయ మార్కెట్‌లోనూ వీటిపై అన్ని రకాల వ్యాపారాలన నిషేధించాలి" అని కోరారు. "అంతర్జాతీయంగా అంతరించిపోతున్న జీవులను సంరక్షించే ఉద్దేశంతో ఏర్పాటైన సీఐటీఈఎస్ నిబంధనలు పాటించాలి. సంప్రదాయ ఔషధాల తయారీ కోసం అంతరించిపోతున్న జీవులను వాణిజ్య వనరుగా చూడటం ఆపాలి. అలా చేయకపోతే జీవులు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. ఇదే కొనసాగితే, వినియోగదారులు ఈ తరహా ఔషధాలు ఫలితాలను ఇస్తున్నాయని నమ్మి, మార్కెట్‌లో ఈ జీవులు లేదా వాటి శరీర భాగాలకో సం ప్రయత్నాలు చేస్తారు. ఇది ప్రమాదకరం" అన్నారు."ప్రముఖ బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలు ఇలా పర్యావరణానికి కీడు చేసే విధంగా, ఇలాంటి సంస్థల్లో పెట్టుబడులు పెట్టడం శోచనీయం.ఫైనాన్స్ సంస్థలన్నీ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటే, ఆ పెట్టుబడులను వెంటనే ఉపసంహరించుకోవాలి" అని అవినాష్ కోరారు.

**ఫైనాన్స్ సంస్థల స్పందన ఏమిటి?**

హెఎస్‌బీసీ సంస్థ దీనిపై ఓ ప్రకటనలో స్పందించింది. "మేం నేరుగా పెట్టుబడులు పెట్టలేదు. ఆ సంస్థలకు మాకు ప్రత్యక్షంగా ఎలాంటి సంబంధమూ లేదు" అని తెలిపింది. అయితే నివేదికలో హెచ్ఎస్‌బీసీ గ్లోబల్ అసెట్ మేనేజ్మెంట్ కెనడా సంస్థ స్పందనను జోడించింది. అందులో "సంప్రదాయ చైనా ఔషధ కంపెనీల్లోని పెట్టుబడులను పాసివ్ ఫండ్స్‌గా పేర్కొంది. సంబంధిత సూచీలా ఆధారంగా ఆటోమెటిక్‌గా షేర్స్‌లో పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది" అని తెలిపింది.మరో బ్యాంకింగ్ దిగ్గజం డచ్ బ్యాంక్ ఈ నివేదికపై స్పందించాల్సింది తాము కాదని, తమ అసెట్ మేనేజ్మెంట్ సంస్థ డీడబ్ల్యూఎస్ అని తెలిపింది. ఈ సంస్థ డచ్ బ్యాంక్‌కు సంబంధించిన అసెట్ మేనేజ్మెంట్ కార్యకలాపాలను చూస్తుంది.డీడబ్ల్యూఎస్ దీనిపై విడుదల చేసిన ప్రకటనలో, ఈ పెట్టుబడుల వెనుక చాలా అంశాలు ఉంటాయని తెలిపింది."పర్యావరణ, సామాజిక, పాలన పరమైన విధానాలను అనుసరించి, ప్రాక్సీ ఓటింగ్ ద్వారా యాక్టివ్, పాసివ్ ఫండ్స్‌పై నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా డీడబ్ల్యూఎస్ యాక్టివ్ ఫండ్స్ ద్వారా చైనా సంప్రదాయ ఔషధ సంస్థల్లో పెట్టుబడి పెట్టలేదు" అని చెప్పింది."క్లైంట్ డిమాండ్‌లను అనుసరించి, వివిధ సూచీల ఆధారంగా ఆయా నిధుల నిర్వహణ చేపడుతున్నాం" అని లీగల్ జనరల్ ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ సంస్థ తెలిపింది."ఐపీబీఈఎస్ (ఇంటర్ గవర్నమెంటల్ సైన్స్–పాలసీ ప్లాట్‌ఫాం ఆన్ బయో డైవర్సిటీ అండ్ ఎకో సిస్టమ్ సర్వీస్) పేర్కొన్నవాటిలో ముఖ్యంగా 'సహజ వనరుల వినియోగం, దోపిడీ' అన్న అంశంలో క్రూర జంతువుల వినియోగంపై కూడా ఆంక్షలు ఉన్నట్లు మాకు తెలుసు. అయితే వీటిని ప్రత్యేకంగా గుర్తించేలా, కొత్త పనివిధానాల రూపకల్పనకు కృషి చేస్తున్నాం" అని ఆ సంస్థ తెలిపింది.బ్లాక్ రాక్ సంస్థ స్పందించడానికి నిరాకరించింది. కామెంట్ కోసం యూబీఎస్, టోంగ్ రెన్ టాంగ్ గ్రూప్, టియాంజిన్ ఫార్మా గ్రూప్, జిలిన్ ఫార్మా గ్రూప్‌లను కూడా బీబీసీ సంప్రదించింది.

పయోగిస్తున్నది. ఐరన్ స్టింగ్ అనేది అధునాతన మోర్టార్ బాంబ్. అత్యం త కచ్చితత్వంతో ఇది లక్ష్యాలను ఛేదించగలదు. దీనిలో గైడెడ్ వ్యవస్థ ఉన్నది. 12 కిలోమీటర్ల పరిధి వరకు దీన్ని ప్రయోగించవచ్చు. అత్యధిక జనాభా ఉన్న ప్రాంతాల్లోనూ కచ్చితత్వంతో లక్షిత దాడులు నిర్వహించేందుకు ఇది ఉపయోగపడుతుంది.
గాజాపై దండయాత్రకు సిద్ధమేగాజాపై దండయాత్రకు సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. సరైన సమయం కోసం వేచిచూస్తున్నట్టు పేర్కొన్నది. మంగళవారం గాజాపై 400 వైమానిక దాడులు చేశామని ప్రకటించింది. ఈ దాడుల్లో వందలాది మంది పాలస్తీనియన్లు మరణించారని గాజా వైద్య శాఖాధికారులు వెల్లడించారు.

## చైనా మూడు నెలల్లో రక్షణ, విదేశాంగ మంత్రులను ఎందుకు తప్పించింది?

చైనా : చైనా దాదాపు మూడు నెలల వ్యవధిలో కీలకమైన రక్షణ, విదేశీ వ్యవహారాల శాఖల మంత్రులను పదవుల నుంచి తప్పించింది.వీరిద్దరూ మొదట ప్రజాజీవితం నుంచి కనిపించకుండాపోయారు. ఆ తర్వాత వీరిపై వేటు పడింది.వీరిద్దరూ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు సన్నిహితులేనని చెబుతారు. వీరిద్దరూ దాదాపు ఏడు నెలలే ఆయా పదవుల్లో ఉన్నారు.జనరల్ లీ షాంగ్‌ఫూ ప్రజా జీవితం నుంచి కనిపించకుండా పోయిన రెండు నెలల తర్వాత, ఆయన్ను రక్షణ మంత్రి పదవి నుంచి తప్పిస్తున్నట్లు చైనా తాజాగా ప్రకటించింది.విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి పదవి నుంచి క్విన్ గాంగ్‌ను కూడా చైనా జులైలో ఇలానే తొలగించింది. షాంగ్‌ఫూ, క్విన్ గాంగ్‌లను స్టేట్ కౌన్సిల్‌లలోని పోస్టుల నుంచి కూడా తప్పించింది.ఈ ఇద్దర్ని తమ పదవుల నుంచి తొలగించేందుకు నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపినట్లు చైనా ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ సీసీటీవీ తెలిపింది.ఈ ఇద్దర్ని ఎందుకు తొలగించారన్న విషయంపై ఎలాంటి వివరణను ఇవ్వలేదని న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ చెప్పింది.ఇటీవల చైనా పలువురు ఉన్నతస్థాయి సైన్యాధికారులపై వేటు వేస్తూ వెళ్తోంది. షాంగ్‌ఫూ స్థానంలో మరే నేతను చైనా ఇంకా రక్షణ మంత్రిగా నియమించలేదు.విదేశీ రక్షణ అధికారులకు చైనా ఈ వారంలో ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఈ పదవి ఖాళీ అయింది.ఏడు నెలలకే పదవీచ్యుతులైన నాయకులువిదేశీ వ్యవహారాల శాఖ పదవి నుంచి తీసేసిన క్విన్ గాంగ్‌ను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు సన్నిహితుడిగా పరిగణించేవారు.క్విన్ స్థానాన్ని కమ్యూనిస్ట్ పార్టీ విదేశీ వ్యవహారాల చీఫ్ వాంగ్ యి భర్తీ చేశారు.చాలా రోజులుగా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిన క్విన్ గాంగ్ చివరిసారిగా జూన్ 25న ఒక పబ్లిక్ ఈవెంట్‌లో కనిపించారు.విదేశాంగ మంత్రి పదవి నుంచి క్విన్ గాంగ్‌ను తప్పించడానికిగల కారణాలను చైనా అప్పట్లో తెలుపలేదు.లైలో క్విన్‌ను తప్పించినప్పుడు, ఆయన అప్పటికి ఆ బాధ్యతలు చేపట్టి ఏడు నెలలే అయ్యింది.రక్షణ శాఖ మంత్రి లీ షాంగ్‌ఫూ కూడా పబ్లిక్ ఈవెంట్లలో కనిపించకుండా పోయిన రెండు నెలల తర్వాత, పదవిని పోగొట్టుకున్నారు.పశ్చిమ దేశాలను ఢీకొనేందుకు రష్యా, చైనా అడుగులు.. పుతిన్, జిన్‌పింగ్ వ్యూహం ఏమిటి?అవినీతికి సంబంధించి కేసులలో లీ షాంగ్‌ఫూ విచారణను ఎదుర్కొంటున్నారని గత నెలలో రాయిటర్స్ తెలిపింది.

# దేశాన్ని పట్టిపీడిస్తున్న ఆడపిల్లల కొరత.. అమ్మాయిల అక్రమ రవాణా.. అందరూ కలిసి పంచుకుంటున్న దారుణం..



అమెరికా: పెళ్లికి పెళ్లికూతురు లేని కారణంగానే డబ్బులిచ్చి అమ్మాయిలను కొంటున్నారని మీరు అనుకుంటే తప్పే. అమ్మాయిలను కొనుగోలు చేసే వ్యక్తులు తమ వ్యసనాన్ని తీర్చుకోవడానికి ఆమెను ఉపయోగించుకుంటారు. ఆండ్రీ అనే ఒక వ్యక్తి ఒక అమ్మాయిని కొన్నాడు..తన తోటి వారంతా కలిసి ఆమెపై అత్యాచారం చేస్తున్నారు. అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయం ఏంటంటే.. ఆ బాలిక చనిపోయే వరకు అత్యాచారానికి గురైంది.చైనాలో ఎన్నో ఏళ్లుగా బాలికల అక్రమ రవాణా కొనసాగుతోంది. చైనాలో ఆడపిల్లలు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. పురుషులతో పోలిస్తే చైనాలో మహిళల సంఖ్య చాలా తక్కువ. దీనికి ప్రధాన కారణం చైనా నిబంధనలే. మన దేశంలాగే మన పొరుగుదేశం జనాభా పెరిగింది. జనాభా నియంత్రణ కోసం ప్రభుత్వం ఒకే బిడ్డ విధానాన్ని అమలులోకి తెచ్చింది. చాలా ఏళ్లుగా ప్రజలు ఒకే బిడ్డ విధానాన్ని అనుసరిస్తున్నారు. రెండవది, చైనీస్ ప్రజలు అమ్మాయిల కంటే అబ్బాయిలను ఎక్కువ ఇష్టపడతారు. అక్కడ ఆడ భ్రూణహత్యలు ఎక్కువగా జరిగాయి. దీంతో చైనాలో అమ్మాయిల సంఖ్య భారీగా తగ్గిపోయింది. దాంతో అక్కడ యువకులకు పెళ్లి చేసేందుకు పెళ్లికూతురు దొరకడం లేదు. దాంతో పొరుగు దేశాల నుంచి అమ్మాయిలను కొనుగోలు చేసే వ్యాపారం ప్రారంభించారు. ఈ క్రమంలోనే చైనాలో మహిళల అక్రమ రవాణా విచ్చలవిడిగా సాగుతోంది.
ఈ వ్యాపారం కింద రూ.25 వేలకు పైగా చెల్లించి అమ్మాయిని కొనుగోలు చేస్తారు. పెళ్లికి పెళ్లికూతురు లేని కారణంగానే డబ్బులిచ్చి అమ్మాయిలను కొంటున్నారని మీరు అనుకుంటే తప్పే. అమ్మాయిలను కొనుగోలు చేసే చైనీయులు తమ వ్యసనాన్ని తీర్చుకోవడానికి ఆమెను ఉపయోగించుకుంటారు. ఆండ్రీ అనే ఒక వ్యక్తి ఒక అమ్మాయిని కొన్నాడు..తన తోటి వారంతా కలిసి ఆమెపై అత్యాచారం చేస్తున్నారు. అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయం ఏంటంటే.. ఆ బాలిక చనిపోయే వరకు అత్యాచారానికి గురైంది.
చైనా అబ్బాయిలు విదేశాల నుంచి పేద కుటుంబాల అమ్మాయిలను కొనుగోలు చేస్తారు. ఉత్తర కొరియాకు చెందిన యెన్మీ పార్క్ అనే మహిళ ఈ చేదు నిజాన్ని వెల్లడించింది. యెన్మీని ఎవరూ బలవంతంగా చైనాకు తీసుకెళ్లలేదు. మెరుగైన, ప్రశాంతమైన జీవితాన్ని వెతుక్కుంటూ ఉత్తర కొరియా నుంచి చైనాకు పారిపోయానని యెన్మీ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఉత్తర కొరియాలో నియంత కిమ్ జోంగ్ ఉన్ పాలనలో ఉక్కిరిబిక్కిరైన యెన్మీ చైనాకు వెళ్లారు. కానీ చైనాలో జీవితం మరింత నరకం అని యెన్మీ చెప్పారు. ఉత్తర కొరియాలో కంటే చైనాలో జీవితం మెరుగ్గా ఉండాలని యెన్మీ కోరుకున్నారు. కానీ అక్కడ ఆమె మానవ అక్రమ రవాణాకు బలైపోయింది. యెన్మీ జీవితమే కాదు తన తల్లి జీవితం కూడా నాశనం అయిందని యెన్మీ చెప్పింది.యెన్మీ తల్లి, యెన్మిని బ్రోకర్లు కొనుగోలు చేశారు. యెన్మీ 8500 రూపాయలకు విక్రయించబడింది. 25,000 రూపాయలకు అమ్ముడుపోయింది. ఆ తర్వాత చాల మంది మమ్మల్ని వాడుకున్నారని వాపోయింది. చైనాలో ఒకే బిడ్డ విధానం కారణంగా 4 లక్షల మంది పురుషులకు మహిళలు లేరు. ఈ కారణంగానే ఆడపిల్లలను కొంటున్నారని యెన్మీ తెలిపింది. ఆమె విడుదల చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.